ఈనాడు కడప

శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు



సుబ్బనరసమ్మ మా దగ్గరి బంధువు. ఆమె భూమి సరిహద్దులు తెలుసుకోవడం కోసం రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. భూమిని కొలతలు వేసి, సరిహద్దులు నిర్ణయించిన సర్వేయరు ఆ రికార్డులను ఇవ్వమంటే మొండికేశారు. రూ.పది వేలు లంచం ఇస్తేనే కాగితాలు ఇస్తామని చెప్పారు. దీంతో నేను ఏసీబీ అధికారులను ఆశ్రయించా. వారి సూచనల మేరకు నడుచుకోవడంతో అవినీతి అధికారి దొరికారు. రెవెన్యూ శాఖలో ఇలాంటివి కోకొల్లలుగా జరుగుతున్నాయి. రైతుల బాధలను ఇప్పటికైనా అర్థం చేసుకుని ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాం.

-డి.రమేష్, బాధితురాలి బంధువు, జంగిటివారిపల్లె

సర్వే-జనా వసూళ్లేనా!!

రూ. 10 వేలు లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కిన సర్వేయర్

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే : రైల్వేకోడూరు పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం ఏసీబీ దాడులతో గురువారం సాయంత్రం ఉలిక్కిపడింది. ఇక్కడ పనిచేస్తున్న సర్వేయర్ శ్రీరాములు సర్వే రికార్డులను ఇవ్వడానికి లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ కడప డీఎస్పీ నాగరాజు, ఇన్‌స్పెక్టర్లు రామచంద్ర, సుధాకర్ తమ సిబ్బందితో దాడిచేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డీఎస్పీ చెప్పిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని జంగిటివారిపల్లె - మొలకలపోడు గ్రామాలమధ్య యు.సుబ్బనరసమ్మ అనే మహిళా రైతుకు సర్వేసంఖ్య 119/3లో 3.5 ఎకరాల మామిడితోట ఉంది. ఆ పొలం సరిహద్దులు ఆమెకు తెలియలేదు. సరిహద్దులు తెలుసుకోవడానికి ఆమె 2015 నుంచి ప్రయత్నిస్తున్నారు. అనేకసార్లు మీ సేవ కేంద్రంలో చలానా కట్టారు. ఇటీవల సర్వేయర్ భూమికి కొలతలు నిర్వహించి సరిహద్దులు నిర్ణయించారు. ఆ పత్రాలను ఇవ్వాలని ఆమె అడుగ్గా

- మిగతా 7లో



సర్వేయరు శ్రీరాములు

లంచం అడిగితే ఫిర్యాదు ఇలా..

వాట్సప్ : 8333995858

టోల్ ఫ్రీ : 1064 ఏపీ కాల్ సెంటర్ : 1100

కడప ఏసీబీ డీఎస్పీ నాగరాజు : 9440446191

కార్యాలయం : 08562 244637

ఇన్‌స్పెక్టర్ రామచంద్ర : 9490611024

ఇన్‌స్పెక్టర్ సుధాకర్ : 9440446100



ఈనాడు - గీతం డీమ్డ్ యూనివర్సిటీ కడపలో నిర్వహించిన యువత-భవిత అవగాహన సదస్సును జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తున్న ఆర్టీసీ ఆర్ఎం చెంగల్ రెడ్డి, వేదికపై గీతం డైరెక్టర్ విజయభాస్కర్‌రాజు, ప్రవేశాల డీడీ వెంకట్‌నాథ్, ఆచార్యా జయరామిరెడ్డి, ఈనాడు కడప యూనిట్ బాధ్యులు చంద్రశేఖర్

సౌకర్యాలు + విజ్ఞానం = ఇంజినీరింగ్ 3లో

2000 గుడిసెలకు అగ్గి బతుకులు బుగ్గి



గురువారం రాత్రి బద్వేలులో కాలిపోతున్న గుడిసెలు

బాధితుల వలస

అగ్నికి ఆహుతైంది ఈ గుడిసెలే (పాతచిత్రం)

గురువారం సాయంత్రం బద్వేలు శివారు పేదల కాలనీలో అగ్నిప్రమాదం.. పరిణామాలు

6.30 : గుడిసెపై విద్యుత్తు తీగ రాపిడికి నిప్పు పడి మంటలు చెలరేగాయి.

6.40 : బద్వేలు అగ్నిమాపక యంత్రం ఘటనా స్థలికి చేరింది. మంటలు ఆర్పటానికి యత్నించింది.

7.40 : ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల అగ్నిమాపక యంత్రాలు బయలుదేరాయి... 8.30 వరకు మంటలు అదుపులోకి రాలేదు.

9.30 : 2వేల గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. మరో రెండువేల గుడిసెలను సంరక్షించారు.

జరిగిన నష్టం : గుడిసెకు రూ.20 వేలు చొప్పున మొత్తం రూ. 4 కోట్లు

వివరాలు 7లో

ఉపకారం అరకొర.. ఎదురుచూపుల పరంపర

- సుండుపల్లి కస్తూర్బాలో ప్రహరీ అసంపూర్తిగా ఉంది. రక్షణ కరవైంది. కాస్మొటిక్ ఛార్జీలు ఈ ఏడాది జూన్ నుంచి అసలు రాలేదు. ఒక్కో విద్యార్థినికి నెలకు రూ.100 చొప్పున అందాల్సి ఉంది. గతేడాదీ కేవలం ఆరునెలలు మాత్రమే ఇచ్చారు కంప్యూటర్‌కు వృత్తివిద్యా శిక్షకులు లేరు.

- ఖాజీపేట కేజీబీవీలో 190 మంది బాలికలు ఆశ్రయం పొందుతున్నారు. ఇక్కడ ఆరు నెలలుగా కాస్మొటిక్ ఛార్జీలు అందలేదు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. ఇప్పటికీ ఆ దిశగా అడుగులు లేవు. కిట్లు ఇవ్వాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా అదీ ఆచరణలోకి రాలేదు. ఆటస్థలం లేదు. కంప్యూటర్లు కొన్ని మాత్రమే పనిచేస్తున్నాయి.

- కస్తూర్బా విద్యార్థులకు అందని కాస్మొటిక్ ఛార్జీలు
- ఏడాది ముగుస్తున్నా రూ.38 లక్షల బకాయిలు
- కాలయాపనలో ప్రభుత్వం.. తల్లిదండ్రులపైనే భారం
- మౌలిక వసతులకూ ఇబ్బందులు.. బోధకుల కొరతతోనూ వెతలు

- వీరబల్లి కేజీబీవీలో మొత్తం 184 మంది బాలికలు ఉన్నారు. ఏడాది ముగుస్తున్నా ఇప్పటికీ కాస్మొటిక్ ఛార్జీలు రాలేదు. దీంతో విద్యార్థినుల వ్యథ వర్ణనాతీతం. సబ్బులు, షాంపుల నుంచి అవసరమైన సామగ్రి కోసం తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టాల్సి వస్తోంది. రక్షణగోడ లేదు. మరుగుదొడ్ల నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో బాలికలు ఆరుబయట మలవిసర్జనకు మొగ్గుచూపాల్సి వస్తోంది. కంప్యూటర్ బోధకులు లేరు. వర్షం వస్తే గదులు నెర్రెలు బారి ఉండటంతో ఉరుస్తోంది.





ఈనాడు, కడప

మాసిన దుస్తులే దిక్కయ్యాయి.. చెదిరిన జుత్తులే కనిపిస్తున్నాయి. జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ)ల్లో వసతుల లేమి ఇబ్బందికరంగా మారుతోంది. ప్రధానంగా కాస్మొటిక్ ఛార్జీల చెల్లింపుల్లో ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బాలికా విద్యకు భరోసా కల్పించడం, నిరుపేద మారుమూల గ్రామీణ ప్రాంత బాలికలకు నాణ్యమైన బోధన అందించాలనే ఉద్దేశంతో జిల్లాలో 29 కేజీబీవీలు ఏర్పాటయ్యాయి. ప్రస్తుతం అందులో 5550 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రతి విద్యాలయంలో 180-200 మంది వరకు విద్యార్థుల సంఖ్య ఉంటోంది. వీరికి విద్యాలయాల్లో బోధనతో పాటు.. వసతి కల్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ విద్యాలయాల్లోకి పిల్లలకు కాస్మొటిక్ ఛార్జీలు అందకపోవడం, వసతుల పరంగా నిర్మాణాలు చేపట్టకపోవడం సమస్యగా మారింది.

సాయమేదీ : ప్రభుత్వం కేజీబీవీల విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలను చెల్లిస్తోంది. నెలకు ఒక్కో విద్యార్థినికి రూ.100 చొప్పున ఇవ్వాలి. ఆ సొమ్ముతో బాలికలు తమకు అవసరమైన సబ్బులు, నూనె, నాప్‌కిన్స్.. తదితరాలు తీసుకోవచ్చు. ప్రస్తుతం ఏడాది ముగుస్తున్నా ఈ సొమ్ము అందడం లేదు. ఏడు నెలల కాలానికి ఒక్కో నెలకు రూ.5.55 లక్షలు మంజూరు

- మిగతా 7లో

జిల్లా వైద్య విద్యార్థి పాండిచ్చేరిలో ఆత్మహత్య

విషాదంలో ఆవులవాండ్లపల్లె



మృతి చెందిన మనీష్‌కుమార్‌రెడ్డి (పాత చిత్రం)

సంబేపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలోని సంబేపల్లె మండలం దేవపట్ల పంచాయతీ ఆవులవాండ్లపల్లెకు చెందిన రెడ్డిమల్లు మనీష్‌కుమార్‌రెడ్డి(22) అనే విద్యార్థి పాండిచ్చేరిలోని ఎంజీఎం వైద్య కళాశాలలో గురువారం ఆత్మహత్యకు పాల్పడినట్లు కళాశాల నుంచి తల్లిదండ్రులకు సమాచారం అందినట్లు విద్యార్థి తండ్రి

- మిగతా 7లో

సైకిల్ తొక్కండి.. ఆరోగ్యంగా ఉండండి

కోడూరుకు చేరుకున్న ఎస్పీఎఫ్ ప్రచార ర్యాలీ



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ కమాండెంట్ రామిరెడ్డి, సీఐ సాయినాథ్

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ప్రతిరోజు ఓ గంటపాటు సైకిల్ తొక్కడం వల్ల మధుమేహం, గుండెజబ్బులు, రక్తపోటువంటి అనారోగ్యాలను దూరంగా ఉంచవచ్చని రాష్ట్ర ప్రత్యేక రక్షణదళం(ఎస్పీఎఫ్) కమాండెంట్ రామిరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో గతనెల 27న శ్రీకాకుళంలో ప్రారంభమైన సైకిల్ ర్యాలీ గురువారం రైల్వేకోడూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐ సాయినాథ్, ఎస్సై భక్తవత్సలం, మంగంపేట ఎస్పీఎఫ్ ఎస్సై పద్మనాభం ఆధ్వర్యంలో సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ తమశాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ ఆదేశాల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ప్రజారోగ్యంపై చైతన్యం తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. విదేశీ మారకద్రవ్యంతో కొనుగోలు చేస్తున్న పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలతో పని లేకుండా ప్రతి ఒక్కరు సైకిల్‌పై ప్రయాణించడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రవాణా మినహా మిగతా పనులకు సైకిల్‌నే వినియోగించాలన్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురంవరకు మొత్తం 1168 కిలోమీటర్లు ఈ ర్యాలీ కొనసాగుతుందన్నారు. రోజుకు వంద కిలోమీటర్ల చొప్పున ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. డెబ్భైమందితో కూడిన బృందం ర్యాలీని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు మనోహర్, శంకర్‌రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప రిమ్స్ ఠాణా పరిధిలోని పరిశ్రమలవాడలో గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై కుళ్లాయప్ప తెలిపారు. మృతుడి వయస్సు 55 నుంచి 60 సంవత్సరాలు లోపు ఉంటాయి. ఈ వ్యక్తి రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

13న 'సంక్రాంతి లక్ష్మికి స్వాగతం' కార్యక్రమం

కడప విద్య, న్యూస్‌టుడే : మొల్ల సాహితీ పీఠం, శ్రీభాగ్యలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప జిల్లా బద్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనవరి 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు 'సంక్రాంతి లక్ష్మికి స్వాగతం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పీఠం, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ గానుగపెంట హనుమంతరావు ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతిని స్వాగతిస్తూ కవితా గానం, ఎంపిక చేసిన విశిష్ట వ్యక్తులకు సంక్రాంతి పురస్కారాలు, అష్టావధానం జరగనున్నాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా తిరుపతి తి.తి.దే ప్రచురణల విభాగం కన్సల్టెంట్ కట్టా నరసింహులు, అధ్యక్షులుగా హంస అవార్డు గ్రహీత నరాల రామారెడ్డి, అవదాని లోకా జగన్నాథశాస్త్రి హాజరవుతారన్నారు. కడప సీపీ బ్రౌన్ భాషాపరిశోధనాకేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, పుట్టపర్తి సాహితీపీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, సంగీత ఉపాధ్యాయుడు, కవి యలమర్తి మధుసూధన్ పాల్గొంటారని తెలిపారు.

స్టేట్ బ్యాంకులో అగ్నిప్రమాదం

- కాలిపోయిన విద్యుత్తు పరికరాలు
- సకాలంలో స్పందించిన బ్లూకోల్ట్స్



విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోయిన విద్యుత్తు మీటరు, పరికరాలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప ఎర్రముక్కపల్లెలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో గురువారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయల మేరకు ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదంలో విద్యుత్తు మీటరు, ప్యానల్ తదితర పరికరాలన్ని కాలిపోయాయి. బ్యాంకులో నుంచి దట్టమైన పొగలు వస్తున్న విషయాన్ని గస్తీ నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది గమనించి వెంటనే అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేశారు. వారు హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న బ్యాంకు చీఫ్ మేనేజరు దేవేందర్ కూడా సకాలంలో అక్కడికి చేరుకున్నారు. ఎర్రముక్కపల్లె వద్ద ఉన్న ఎస్బీఐ బ్యాంకు సిబ్బంది బుధవారం సాయంత్రం యాథావిధిగా బ్యాంకు మూసేసి వెళ్లిపోయారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో బ్యాంకులో ఉన్న విద్యుత్తు బోర్డులో షార్ట్‌సర్క్యూట్ జరిగింది. దీంతో బ్యాంకులో నుంచి దట్టమైన పొగలు బయటికి వస్తున్నాయి. ఆ సమయంలో ఒకటో పట్టణ ఠాణా బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ రఫి (2070), హోంగార్డు రమణ (606)లు విధులు నిర్వహిస్తున్నారు. బ్యాంకు లోపల నుంచి మంటలు రావడంతో వెంటనే అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేశారు. వెంటనే వారు బ్యాంకు వద్దకు చేరుకున్నారు. ప్రధాన ద్వారం తాళం వేయడం తీసేందుకు రాలేదు. గత్యంతరం లేక బ్యాంకు వెనుక వైపునకు వెళ్లి అక్కడున్న తలుపును పగులకొట్టి బ్యాంకులోకి వెళ్లి మంటలను అదుపు చేశారు. వెంటనే బ్లూకోల్ట్స్ సిబ్బంది బ్యాంకు చీఫ్ మేనేజరకు ఫోన్ చేశారు. ఆయన వెంటనే బ్యాంకు వద్దకు వచ్చి ప్రధాన ద్వారం తాళాలు తీయడంతో మంటలను అర్పడం చాలా సులువైంది. సకాలంలో బ్లూకోల్ట్స్, అగ్నిమాపక సిబ్బంది స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో విద్యుత్తు బోర్డు, అక్కడున్న కొన్ని పరికరాలు కాలిపోయాయి. సుమారు లక్ష రూపాయల మేరకు ఆస్తినష్టం వాటిల్లింది. ఘటనా స్థలాన్ని కడప అగ్నిమాపక కేంద్రం అధికారి నాగరాజునాయక్ పరిశీలించారు. మంటలను అర్పిన వారిలో లీడింగ్ ఫైర్‌మెన్ వెంకటసుబ్బయ్యతో పాటు సిబ్బంది ఉన్నారు. బ్యాంకు చీఫ్ మేనేజరు బ్లూకోల్ట్స్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది అభినందించారు.



కానిస్టేబుల్ రఫి



హోంగార్డు రమణ

182వ రోజుకు చేరిన ఉక్కు దీక్షలు



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కరుణాకర్

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడపలోని కోటిరెడ్డికూడలిలో రాకపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు గురువారంతో 182వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను శ్రీహరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కారుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి ప్రకటనలు చేస్తున్నారని, నిజంగా హామీ అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉంటే ప్రకటనలు కాకుండా నేరుగా పనులు ప్రారంభించాలని అన్నారు. రాయలసీమ ప్రజలను పాలకులు మోసం చేస్తున్నారని, ప్రజలు తిరబడే రోజులు వస్తాయని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేస్తున్నారే.. తప్పా ప్రజాసమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. ఉక్కు వచ్చే వరకు పోరును ఆపకూడదని, కొనసాగించాలని పిలుపునిచ్చారు. దీక్షలలో రావియుస నాయకులు ఆదిత్య, శివ, సాయి, భాను, కిషోర్, తదితరులు కూర్చున్నారు.

పోలీసు కార్యాలయం ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప ఒకటో పట్టణ ఠాణా పరిధిలోని జిల్లా పోలీసు కార్యాలయ రెండో ద్వారం వద్ద ఓ వ్యక్తి గురువారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కారణాలు తెలియరాలేదు. వివరాల్లోకి వెళ్తే.. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం కొత్తపల్లెలోని అగ్రహారానికి చెందిన కె.వెంకట రమణ గురువారం సాయంత్రం పోలీసు కార్యాలయానికి వచ్చాడు. ఏమి జరిగిందో తెలియదు, రెండో ద్వారం తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే అతన్ని పోలీసులు అక్కడే ఉన్న పోలీసు ఆసుపత్రికి తరలించారు. అక్కడున్న వైద్యులు పరీక్షించి రిమ్స్‌కు తరలించాలని సూచించారు. ఈ మేరకు పోలీసులు వారి వాహనంలోనే అతన్ని రిమ్స్‌కు తరలించారు. రిమ్స్ వైద్య సిబ్బంది అతనికి వైద్య పరీక్షలు చేశారు. అతను మాట్లాడలేని స్థితిలో ఉన్నాడు. అతని వద్ద ఆధార్‌కార్డు ఇతరత్రా గుర్తు కార్డులు మాత్రమే ఉన్నాయి. కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నట్లు వైద్యులు చెప్పారు. ఒకటో పట్టణ ఠాణా పోలీసులు వచ్చి కేసు నమోదు చేశారు.

6న విజయవాడలో రాష్ట్ర సదస్సు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: దేశంలో జరుగుతున్న దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ 6వ తేదీన విజయవాడలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సంఘం(డీహెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షులు మునెయ్య కోరారు. ఈ మేరకు గురువారం కడపలోని భాకపా కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అంబేడ్కర్‌ను స్మరించుకుంటున్న తరుణంలో దళితులపై దాడులు పెరగడం దారుణమని అన్నారు. దేశంలో హిందూత్వ పార్టీగా ముద్ర ఉన్న భాజపా ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్ మతోన్మాద శక్తులతో దళితులపై దాడులు చేయిస్తుందని ఆరోపించారు. దళితులపై దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కావున విజయవాడలో జరిగే సదస్సుకు హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి వచ్చేలా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓబులయ్య, వినోద్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వాహన పత్రాలు సిద్ధం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : వాహన చోదకులకు అనుమతి పత్రం, పేరు మార్పు, వాహన బదిలీలు తదితరాలకు దరఖాస్తు చేసుకున్నవారికి ఇది శుభవార్త. చాలాకాలంగా వీటి కోసం దరఖాస్తు దారులు ఎదురుచూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 30 వేలకు పైగా పత్రాలు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే కడప, ప్రొద్దుటూరు, రాజంపేట రవాణా కార్యాలయాలకు ప్రభుత్వం ద్వారా పత్రాలు చేరాయి. వాటిని సంబంధిత ఉద్యోగులు ముద్రించే పనిలో ఉన్నారు. దరఖాస్తు చేసి ఆరు నెలలుగా గడుస్తున్నా ఇవ్వకపోవడంపై వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాకు 32 వేల పత్రాలు వచ్చాయని ముద్రణలో ఉన్నాయని జిల్లా రవాణాశాఖాధికారి బసిరెడ్డి తెలిపారు. ఇప్పటికే 15 వేల పత్రాలను ముద్రించామన్నారు. కార్డుదారులు కొంత ఓపిక పడితే ప్రతి ఒక్కరికీ అందజేస్తామన్నారు. ప్రభుత్వం కొత్త పత్రాలను అవసరమైనన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.



వాహనచోదకులకు ఇలాంటి పత్రాలే ఇచ్చేది

యోవేవిలో హాకీ పురుషుల జట్టు ఎంపిక

యోవేవి (కడప), న్యూస్‌టుడే: దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయ హాకీ పోటీల్లో పాల్గొనేందుకు యోగి వేమన విశ్వవిద్యాలయంలో క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు యోవేవి క్రీడాబోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి ప్రకటనలో తెలిపారు. జనవరి తొమ్మిదో తేదీన ఉదయం తొమ్మిది గంటలకు యోవేవి క్రీడా మైదానంలో ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ నిజ ధ్రువీకరణ పత్రాలు, విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఎంపిక కేవలం పురుషులకు మాత్రమే అని తెలిపారు.

సౌకర్యాలు + విజ్ఞానం = ఇంజినీరింగ్

యువత-భవిత సదస్సులో వక్తలు

పది.. ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ఈనాడు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ



హాజరైన విద్యార్థులు



ప్రసంగిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ చెంగల్‌రెడ్డి

కడప విద్య, న్యూస్‌టుడే : 'కడప జిల్లా విద్యార్థులకు పోటీ అంటే చాలా మక్కువ. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని విద్యార్థులను చదివిస్తున్నారు. జిల్లా పరిస్థితుల దృష్ట్యా అప్పులు తెచ్చి ఖరీదైన విద్యను చదివించాలని ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. సమయాన్ని వృథా చేయకుండా సరిగా ఉపయోగించుకోవాలి. ఎవరి కోసమో కాదు మీ కోసమే చదువుకోవాలి. ఏ కెరియర్‌కు వెళితే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయో అదే చదివే ధోరణి మన దేశంలో ఎక్కువగా ఉంది. లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. నీ మంచికీ నీ చెడుకూ నువ్వే కారణం మరొకరు కాదు. లక్ష్యాన్ని సాధించేందుకు అవగాహన అవసరం' అని ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ చెంగల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక హరిత హోటల్‌లో ఈనాడు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కలిగించేందుకు 'యువత- భవిత' పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ చెంగల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠ్య పుస్తకాలు ఎక్కువగా చదవాలన్నారు. దిన పత్రికలలో ఎడిటోరియల్ పేజీలను చదవాలన్నారు. ఏ రంగం మీద విద్యార్థులకు ఆసక్తి ఉందో దాని గురించి తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి ఉపయోగించుకోవాలన్నారు. ఏ సబ్జెక్టు మీద ఎక్కువగా ఆసక్తి ఉందో దానికి సమయం కేటాయించడం ఆసక్తి లేని సబ్జెక్టులకు సమయం కేటాయించకుండా ఉండటం కాకుండా అన్ని సబ్జెక్టులనూ సాధన చేయాలని తెలిపారు. తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. ఆయా సబ్జెక్టులను మనకు అన్వయించుకుని చదివితే ఎంతో ఆసక్తిగా ఉంటుందన్నారు. ఇంజినీరింగ్‌లో ఉన్న వివిధ బ్రాంచిలన్నింటికీ మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్యాంపస్, సౌకర్యాలు, అర్హతలను వివరించారు. ఈనాడు కడప యూనిట్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. యువతకు భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా కొన్నేళ్లుగా ఈనాడు ఆధ్వర్యంలో యువత - భవిత పేరిట కెరీర్ గైడెన్స్ సదస్సులను నిర్వహిస్తోందన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏ+ గ్రేడ్ విద్యాలయం



జాతీయ స్థాయిలో ఉన్నత విద్యా ప్రమాణాలను పర్యవేక్షించే నాక్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని ఏ+ గ్రేడ్ విద్యాలయంగా ప్రకటించింది. వందల మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటి వివిధ కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఉద్యోగాలు సాధించారు. ఐదేళ్లలో ఒక్క టీసీఎస్ కంపెనీలోనే నాలుగు వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. ఒక్క ఉద్యోగ సాధనలోనే కాకుండా గీతం విద్యార్థులు స్వయంగా స్టార్టప్ కంపెనీలను ప్రారంభించారు. ఇప్పటి వరకూ 25 స్టార్టప్ కంపెనీలు గీతం నుంచి ఊపిరి పోసుకున్నాయి. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, ఎంబీబీఎస్, ఆర్కిటెక్చర్ కోర్సులతో పాటూ పలు సైన్స్, ఆర్ట్స్, కామర్స్ కోర్సులలో ప్రవేశం పొందడానికి గీతంలో పలు రకాల కోర్సులను అందిస్తోంది. ఇంటర్ విద్యార్థులకు ఐదేళ్ల న్యాయ విద్య కోర్సును, మూడేళ్ల బీఏ సోషల్ సైన్స్ కోర్సును, కామర్స్ విద్యార్థులకు బీబీఏ, బీబీఎం, బీకామ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సైన్స్ విద్యార్థులకు ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ కోర్సుతో పాటూ బీఈఎం, బీసీఏ, నర్సింగ్ కోర్సులు ఆఫర్ చేస్తున్నారు.

- విజయభాస్కర్‌రాజు, డైరెక్టర్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

నిర్లక్ష్యం వహిస్తే బాధపడాల్సి వస్తుంది



ఇంటర్మీడియట్ పూర్తి అయిన తరువాత ఇంజినీరింగ్ చేరే సమయంలో కోర్సుల ఎంపిక విషయంలో నిర్లక్ష్యం వహిస్తే జీవితాంతం బాధపడాల్సి వస్తుంది. మనకు ఏ రంగంపై ఆసక్తి ఉందో ఆ కోర్సునే ఎంపిక చేసుకోవడం వలన భవిష్యత్తును ఎలా మలుచుకోవచ్చో సదస్సు ద్వారా తెలిసింది. నాలెడ్జ్‌తో చదివితే వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఏ విధంగా డోకా లేదో అతిథులు వివరించారు. ఏ విధంగా చదువుకుంటే భవిష్యత్తుకు ఉపయోగపడుతుందో అర్థమైంది. అదే దారిలో పయనించేందుకు అడుగులు వేస్తాం.

- వెంకటసాయి, విద్యార్థి, సాయిరాం జూనియర్ కళాశాల

కళాశాలల ఎంపిక విధానం తెలిసింది



ఇంటర్మీడియట్ పూర్తి అయిన తరువాత ఇంజినీరింగ్ కళాశాలలో చేరాలంటే అందులో ఏయే వసతులు ఉంటే ఎంచుకోవాలో తెలిసింది. ఇంజినీరింగ్ చదువులో ఎన్ని బ్రాంచులు ఉన్నాయి, వాటిల్లో ఏయే కోర్సులకు ఏఏ అర్హతలు కావాలి, ఆసక్తిని తెలుసుకోవడం వంటివి సదస్సులో అతిథులు క్షుణ్ణంగా వివరించారు. మాకు ఎంతో ఉపయోగకరమైన విషయాలను చెప్పారు. ఎన్నో విషయాలను తెలుసుకున్నాం. విషయ పరిజ్ఞానంతోనే ఉపాధి, భవిష్యత్తు అవకాశాలు ఉంటాయని అర్థమయింది. ఏ విధంగా చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమో సదస్సు ద్వారా తెలుసుకున్నాం. ఈనాడుకు ధన్యవాదాలు.

- భానుకిరణ్, విద్యార్థి, సాయిరాం జూనియర్ కళాశాల

ఆన్‌లైన్‌లో గీతం ప్రవేశ పరీక్ష



గీతం విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ పరీక్ష ఉంటుంది. 100 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు 120 నిముషాల్లో సమాధానాలు ఇవ్వాలి. దేశవ్యాప్తంగా 48 కేంద్రాల్లో ప్రవేశ పరీక్షలు జరుగుతాయి. కడప నగరంలోనూ పరీక్షా కేంద్రం ఉంది. విద్యార్థులకు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 26వ తేదీ చివరితేదీ. ఏప్రిల్ 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 11 నుంచి 26వ తేదీ వరకూ పరీక్షలు జరుగుతాయి. ఏప్రిల్ 30న ర్యాంకులు విడుదల చేస్తారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

- వెంకట్‌నాథ్, డిప్యూటీ డైరెక్టర్ అడ్మిషన్స్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

పరిజ్ఞానం పెంచుకోవాలి



ఇంజినీరింగ్ విద్యార్థులలో తక్కువ మందికి ఉద్యోగాలు వస్తున్నాయని చెబుతున్నారు. అది నిజంకాదు. ఉద్యోగాలను చేయగలిగిన స్తోమత, శక్తి విద్యార్థులలో లేదు. ఆ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలి. ఈత నేర్చుకుంటే మరిచిపోవడం లేదు. ద్విచక్ర వాహనం నడపడం ఒక్కసారి నేర్చుకుంటే దాన్ని మరచిపోవడం లేదు. కానీ చదువు మాత్రం గుర్తుండటం లేదు. ఎందుకంటే చదువుకోవాల్సిన రీతిలో విద్యార్థులు చదువుకోవడం లేదు. ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం గణితంలో 75/75 మార్కులు సాధించినవారు ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో అదే సబ్జెక్టులో ఫెయిల్ అయిన పరిస్థితులు ఉన్నాయి. బట్టీ చదువుల వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. ఏ కళాశాలలో చేరాలి, ఏ బ్రాంచిలో చేరాలి, మీకు అసక్తి ఎందులో ఉంది వంటి విషయాలన్నింటినీ పలువురితో చర్చించుకోవాలి. 26 ఇంజినీరింగ్ కోర్సులు ఉన్నాయి. దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్ధేశించుకుని విషయ పరిజ్ఞానంతో వాటిని సాధించే దిశగా పయనించాలి. ఇంజినీరింగ్ పూర్తయిన తరువాత గేట్ పరీక్ష రాసి 500 లోపు ర్యాంకు సాధిస్తే కేవలం 22 ఏళ్ల వయస్సులో నవరత్న కంపెనీలలో ప్రభుత్వ రంగంలోనే లక్ష రూపాయలకు తక్కువ కాకుండా వేతనం పొందవచ్చు. నాలెడ్జ్ ఉంటే ఉపాధికి డోకా లేదు.

- జయరామిరెడ్డి, వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు

అవగాహన కలిగింది



ఇంటర్మీడియట్ పూర్తి అయిన తరువాత ఇంజినీరింగ్ చేరాలని కోరిక ఉంది. కానీ ఏ బ్రాంచి తీసుకోవాలి, ఏ బ్రాంచితో ఎన్ని ఉపాధి అవకాశాలు ఉన్నాయి, ప్రస్తుత పరిస్థితుల్లో ఏ బ్రాంచ్‌కు ఎలాంటి పరిస్థితి ఉంది వంటి వివరాలన్నీ సదస్సు ద్వారా తెలుసుకోగలిగాం. మంచి విషయాలపై సదస్సు ద్వారా అవగాహన కల్పించిన ఈనాడు కు అభినందనలు. ఇంజినీరింగ్ కళాశాలలో చేరే సమయంలో ఖచ్చితంగా ఈ విషయాలను గుర్తు చేసుకుని నిర్ణయం తీసుకుంటాం.

- రాజేశ్వరి, విద్యార్థిని, గీతాంజలి జూనియర్ కళాశాల

ఎన్నో విషయాలు తెలుసుకున్నాం



ఇంజినీరింగ్ కళాశాలలో చేరాలంటే ఆ కళాశాలకు ఎన్ని అనుమతులు ఉండాలి, ఆ కళాశాలలో మనకు ఉపయోగపడేలా ఏయే వసతులు ఉంటే చేరవచ్చు, చదువుకునే వాతావరణం ఎలా ఉంటుంది వంటి వివరాలను సదస్సు ద్వారా తెలుసుకున్నాం. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో ఎన్ని సౌకర్యాలు ఉన్నాయో వీడియో ప్రజెంటేషన్ ద్వారా చూశాం. కంప్యూటర్ ల్యాబ్‌లు, విశాలమైన తరగతి గదులు, ఇంజినీరింగ్ లోని పలు విభాగాలవారీగా కళాశాలలో ఉన్న వసతుల గురించి తెలుసుకున్నాం. తల్లిదండ్రులతో చర్చించి ఇంటర్మీడియట్ తరువాత అందులో చేరేలా ప్రవేశ పరీక్ష రాస్తాం.

- కవిత, విద్యార్థిని, గీతాంజలి జూనియర్ కళాశాల

ప్రజాస్వామ్యానికి సీఎం ఇచ్చే గౌరవం ఇదేనా !!

- ఉద్దేశ పూర్వకంగా అవమానిస్తున్నారు
- రౌడీషీటర్లకు వేదికలపైన చోటు కల్పిస్తున్నారు
- అవినాష్‌రెడ్డి ఉదంతంపై వైకాపా నాయకుల నిరసన



కడపలో నల్లపట్టీలు నోటికి కట్టుకుని నిరసన తెలుపుతున్న వైకాపా నాయకులు

కడప సంక్షేమం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం గౌరవం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. బుధవారం జిల్లాలోని పార్నపల్లిలో జరిగిన బహిరంగ సభలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుండగా మైకు లాగేసుకోవటం, ఎంపీ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి అడ్డుకోవటానికి నిరసనగా వైకాపా నాయకులు కడప, కమలాపురం ఎమ్మెల్యేలు అంజాద్‌బాషా, రవీంద్రనాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబుల ఆధ్వర్యంలో గురువారం కడప నగరం వన్‌టౌన్ కూడలిలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసనప్రదర్శన చేపట్టారు. వైకాపా నాయకులు నోటికి నల్లపట్టీలు కట్టుకుని రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ.. నా కార్యక్రమంలో మీరు మాట్లాడటమేమిటి అని లోక్‌సభ సభ్యుడి ప్రసంగాన్ని ముఖ్యమంత్రి అడ్డుకోవటం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయటమేనన్నారు. చంద్రబాబు నాయుడి కుమారుడి వివాహం లేక ఆయన కుటుంబ సభ్యులకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తే అక్కడ తాము మాట్లాడమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడకూడదని చెబితే సహించే ప్రసక్తే లేదన్నారు. జిల్లా కలెక్టర్ కూడా అవినాష్‌రెడ్డి నుంచి మైకు తీసుకోవటానికి ప్రయత్నించారని దీనిపై ప్రివిలైజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులను ఎవ్వరినీ వేదికపైకి పిలవకుండా ప్రజలను అవమానపరిచారన్నారు. ప్రజా ప్రతినిధులను వేదికనెక్కకుండా కట్టడి చేసిన వారు రౌడీషీటర్లను మాత్రం వేదికపైకి అనుమంతించారని చెప్పారు. పులివెందులకు చెందిన విజయ్‌కుమార్‌రెడ్డిపై రౌడీషీట్ ఉందని ఆయనను వేదికపైకి అనుమతించారన్నారు. ఒక రౌడీషీటర్ ముఖ్యమంత్రి, అధికారుల సమక్షంలో బహిరంగ సమావేశంలో ఎంపీ చేతి నుంచి బలవంతంగా మైకు తీసుకుంటున్నా అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో, సమావేశాల్లో పాల్గొనే హక్కు ప్రజాప్రతినిధులకు ఉందని వారు స్పష్టం చేశారు. జిల్లాలోని జలాశయాల నిర్మాణం జరిగిన తీరును అవినాష్‌రెడ్డి వివరిస్తే ముఖ్యమంత్రికి ఎందుకు ఆవేశం వచ్చిందని ప్రశ్నించారు. అవినాష్‌రెడ్డి ప్రసంగం పూర్తి అయిన తర్వాత ముఖ్యమంత్రి తగిన సమాధానం చెప్పి ఉండవచ్చన్నారు. అభివృద్ధి చేసిన వారి గురించి, ఇపుడు కేటాయించాల్సిన నిధుల గురించి మాట్లాడితే ముఖ్యమంత్రి అణచివేత చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాన్య ప్రజల మీద తెదేపా నాయకులు తీవ్ర స్థాయిలో అణచివేతచర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తెదేపా నాయకులకు బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పులి.సునిల్‌కుమార్, బండి నిత్యానందరెడ్డి, సంబటూరు ప్రసాదరెడ్డి, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, షంషీర్, షఫీ, టి.పి. వెంకటసుబ్బమ్మ, హరూన్‌బాబు, త్యాగరాజు, ఎంఎల్ఎన్.సురేష్, మల్లికార్జున, చల్లా రాజశేఖర్, ఆదిత్య , బండి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు

నేడు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పెనగలూరు, న్యూస్‌టుడే: మండల పరిధి పెనగలూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నుంచి గౌరిశంకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు పవన్, మల్లయ్య, శ్రీధర్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెనగలూరు, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి ఆంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డానియేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 16వ తేదీ నుంచి అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఏప్రిల్ 8న పరీక్ష ఉంటుందన్నారు.



ఓ ఆటోవాలా- ద్విచక్రవాహనదారుడు కొట్టుకుంటున్న దృశ్యాలు పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ దృశ్యాల ఆధారంగా పోలీసులు వారిపై చర్యలు చేపట్టారు. ఇదేగాక చోరీలు, హత్యలు, దోపిడీలు, దొంగతనాల కేసులను ఛేదించడంలో నిఘానేత్రం తన పనితీరును కనబరుస్తోంది.



పోలీస్‌స్టేషన్లలో నెలలు, సంవత్సరాల తరబడి నిలిచిపోతున్న వాహనాలు ఇవి. వివిధ కేసుల్లో పట్టుబడుతున్న వాహనాల యజమానులు ఎవరో ఇట్టే చెప్పేయడానికి ఇప్పుడు పోలీస్‌శాఖ 'పిన్స్' అనే సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

శాంతి భద్రతల పరిరక్షణకు 'సాంకేతిక' తోడు

◆ డిజిటల్ సేవలను ఉపయోగించుకుంటున్న పోలీసులు
◆ ఇక పక్కాగా ఆధారాల సేకరణ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఇద్దరు వ్యక్తులు పరస్పరం దాడి చేసుకున్నారు. రక్తగాయాలయ్యాయి. ఇద్దరినీ స్థానికులు ఆసుపత్రికి, ఆ తరువాత పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. ముందు అవతలి వ్యక్తే తనపై నిష్కారణంగా దాడి చేశాడంటూ ఇద్దరూ పరస్పరం చెబుతున్నారు. ఇద్దరిలో ఎవరి మాట నిజం?

- సీసీ కెమెరాలను పరిశీలించడం ద్వారా ఈ సమస్య సులభంగా పరిష్కారమైంది.

❖ రోడ్డు దాటుకుంటున్న అరవై ఏళ్ల వృద్ధురాలిని ఓ యువకుడు ద్విచక్రవాహనంపై వేగంగా వెళుతూ ఢీకొట్టేశాడు. ఆమెకు కాలు విరిగి తీవ్రంగా గాయపడింది. మద్యం మత్తులో అతడు ఈ ప్రమాదం చేశాడని స్థానికులు- తాను అసలు తాగనేలేదని, ఆమే హఠాత్తుగా అడ్డం వచ్చేసిందని యువకుడు వాదించాడు. ఇక్కడ నేరమెవరిది?

● బ్రీత్‌ఎనలైజర్(శ్వాస విశ్లేషణ పరికరం)తో యువకుడిని పరీక్షించిన పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు.

❖ మండల పరిధిలో ఓ చోట ఒక మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. విషయాన్ని పోలీసులకు చేరవేశారు. చనిపోయిన వ్యక్తి ఎవరనేది ఎలా తెలుస్తుంది?

● సీసీటీఎన్ఎస్ అనే సరికొత్త విధానం ద్వారా పోలీసులు ఆ చనిపోయిన వ్యక్తి ఎవరనే విషయాన్ని కనిపెట్టేశారు. ఇందులో అన్ని పోలీస్‌స్టేషన్లు అనుసంధానం అవుతాయి. ఒకచోట ఓ వ్యక్తి అదృశ్యమై కేసు నమోదైతే సంబంధిత పూర్తి వివరాలు ప్రత్యేక వెబ్‌సైట్‌లో ఉంటాయి. ఇక్కడ లభించిన మృతదేహం - మరో ప్రాంతంలో నమోదైన కేసుతో సరిపోతే మృతులను గుర్తించవచ్చు.

❖ మాదవరం పోడు వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండడాన్ని గ్రామస్థులు పోలీసులకు తెలిపారు. అతను ఎవరనే విషయం తెలుసుకోవడం ఎలా?

● ఫింగర్‌ప్రింట్ సిస్టం(ఫిన్స్) అనే యాప్ ద్వారా అతను నేరస్థుడు లేక అనుమానితుడని పోలీసులు గుర్తించారు. ఈ యాప్‌ను గస్తీ పోలీసుల చరవాణిలో నిక్షిప్తం చేస్తారు. రోడ్లపై అనుమానాస్పద వ్యక్తులు తారసపడినప్పుడు సదరు కానిస్టేబుల్ యాప్‌ను ఓపెన్ చేసి అతడి వేలిముద్రను సేకరిస్తారు. నేరస్థుడు లేక అనుమానితుడైతే ఎర్రరంగు వస్తుంది. లేకపోతే ఆకుపచ్చరంగులో గ్రీన్‌సిగ్నల్ పడిపోతుంది.

❖ ఇటీవల ద్విచక్రవాహనాల దొంగల నుంచి పోలీసులు ఐదు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దొంగను జైలుకు పంపారుగానీ ఆ వాహనాలు ఎవరివని ఎలా పక్కాగా తెలుసుకోవడం?

● ప్రాపర్టీ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టం(పిన్స్) అనే యాప్‌ను ఈనెల 2 నుంచి పోలీసులు అందుబాటులోకి తీసుకువచ్చారు. వాహనం రిజిస్ట్రేషన్, ఇంజిన్, చాసిస్ నంబర్లను నమోదు చేయగానే ఆ వాహనానికి సంబంధించిన యజమానితో సహా పూర్తి వివరాలు అందుబాటులోకి వచ్చేస్తాయి. ఇలా శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆటకట్టించడంలో పోలీస్ యంత్రాంగానికి సాంకేతిక తోడుగా నిలుస్తోంది. సంఘటన ఎలాంటిదైనా నేరాలను సస్యాక్ష్యాలతో నిరూపించడానికి ఆధునిక పరిజ్ఞానం అండగా వస్తోంది.

ఉపయోగకరం..



సాంకేతికతను ఉపయోగించడం ద్వారా నేరాల పరిశోధన సులభమవుతోంది. చిన్నచిన్న దొంగతనాల వద్ద నుంచి పెద్ద నేరాల వరకు సాంకేతికతను ఉపయోగించి ఛేదించగలిగే అవకాశముంది. ముఖ్యంగా సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజల్లో అవగాహన, నేరస్థుల్లో భయం ఏర్పడుతున్నాయి. పట్టణాల పరిధిలో జరిగే అనేక సమస్యలను ఈ నిఘా నేత్రాలతో సులువుగా పరిష్కరించగలుగుతున్నాం.

- ఎం.భక్తవత్సలం, ఎస్సై, రైల్వేకోడూరు

నేరపరిశోధనలో ముందడుగు



మద్యం తాగి వాహనాలను నడపడం, ప్రమాదాలు చేయడం, దొంగతనాలకు పాల్పడడం, ఘర్షణలు.. ఇలా నేరాలు పెరుగుతున్నకొద్దీ సాంకేతికత అవసరమవుతుంది. గతంలో ఇలాంటి సమస్యలను పరిష్కరించడం కొంత జాప్యంతో కూడుకునేది. కానీ, ఇప్పుడు అన్ని సమస్యలకు పరిష్కారం, సాక్ష్యాధారాలతో నిరూపించగలగడం సులభమవుతోంది. డిజిటలైజేషన్ ద్వారా పోలీస్‌స్టేషన్ల అనుసంధానం మరింత ప్రయోజనం చేకూర్చుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాంకేతికత తోడుగా ప్రజలకు రక్షణ కల్పించగలుగుతున్నాం.

- కే.సాయినాథ్, సీఐ, రైల్వేకోడూరు

నాసా పోటీలకు కోడూరు విద్యార్థులు



నాసా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: తమ పాఠశాలకు చెందిన జయంతి, కృష్ణ, వైష్ణవి, వివేక్, దినేష్, శిల్ప, నాగార్జున అనే విద్యార్థులు అమెరికా అంతరిక్ష కేంద్రం నాసా నిర్వహించబోయే పోటీ పరీక్షలకు ఎంపికైనట్లు గురువారం పట్టణంలోని రవీంద్ర భారతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ గంగయ్య తెలిపారు. ప్రపంచంలో జనాభా పెరుగుదల, అందువల్ల ఎదురయ్యే సమస్యలు, మనుషులు అంతరిక్షంలో నివసించడానికి ప్రత్యేక ఉపగ్రహాన్ని తయారు చేసి అందులో జనావాసానికి అవసరమైన సదుపాయాలను కల్పించడం అనే అంశాలపై విద్యార్థులు 'ఇనోయియా' అనే ప్రాజెక్టును రూపొందించారు. ఈ నమూనాను పరిశీలించిన నాసా అధికారులు విద్యార్థిబృందాన్ని తదుపరి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు రమణయ్య, పాఠశాల బాధ్యుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్తీ మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు



మాంసం దుకాణాలను పరిశీలిస్తున్న ప్రకాష్‌నాయుడు, అధికారులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కుళ్లిపోయిన, చనిపోయిన జంతువుల మాంసం కల్తీ చేసి విక్రయిస్తే అలాంటి వ్యాపారులపై కఠిన చర్యలు చేపడతామని రాష్ట్ర మాంస ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు పేర్కొన్నారు. గురువారం ఆయన జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ జయకుమార్, డీడీ సత్యప్రకాష్, రాజంపేట ఏడీ విజయ్‌కుమార్, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌బాబు, పారిశుద్ధ్య అధికారి శివశంకర్‌రాజుతో కలసి పట్టణంలోని మాంసం విక్రయ దుకాణాలను పరిశీలించారు. అపరిశుభ్ర మాంసాన్ని విక్రయిస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. మేజర్ పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఎక్కడపడితే అక్కడ మాంసం విక్రయించకుండా ఒకే ప్రాంతంలో మార్కెట్ వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

పెనగలూరు: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఏపీ పీఆర్‌టీయూ మండలశాఖ అధ్యక్షుడు ఎం.శేషారెడ్డి తెలిపారు. పెనగలూరు ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ కాలమానిని ప్రధానోపాధ్యాయురాలు పరిమళ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రెండు విడతల డీఏ బకాయిలు, పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేవీ రమణయ్య, ఎస్.వీరయ్య, జి.శ్రీనాథ్, శివయ్యనాయుడు, ఎంఐఎస్ కాకి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో తిథి భోజనం

చిట్వేలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ముఖ్యంగా గిరిజన విద్యార్థులున్న పాఠశాలలో తిథిభోజనం ఏర్పాటు చేయడం ఆనందాన్నిస్తోందని వాసవీ హృదయ సేవాట్రస్టు సభ్యుడు రాజా శరత్‌బాబు అన్నారు. గురువారం చిట్వేలి మండలంలోని పెద్దూరు గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాలలోని 32 మంది పాఠశాల విద్యార్థులకు 20 మంది అంగన్వాడీ విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రవికాంత్, జగన్, యశ్వంత్, జగదీష్, నానీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ.)
బెండకాయలు	30
మటిక్కాయలు	30
వంకాయలు	20
బీట్‌రూట్	40
బంగాళదుంప	25
కాకర	30
టమోటాలు	10
పచ్చిమిరప	30
క్యాలీఫ్లవర్	30
అల్లం	60
చిక్కుడు	40
క్యారెట్	80
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	40
మునక్కాయలు	140
బీన్స్	60
దొండ	40
ముల్లంగి	30

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	180
100 గుడ్లు	565
డజను గుడ్లు	62
చేపలు	130

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : హలో
శ్రీ కృష్ణా 2 కంట్రీస్
లవ : మళ్లీరావా
సిద్దేశ్వర : ఎంసీఏ
ఎస్ఆర్ : ఒక్కక్షణం

అవార్డుతో బాధ్యతలు పెరిగాయి

పుల్లంపేట, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం సంతోషకరమని జీపీ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. వైజాగ్ పట్టణంలో రాష్ట్ర విద్యాశాఖామాత్యులు చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.

ప్రైవేటు ఎలక్ట్రీషియన్ల సంక్షేమానికి కృషి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఎలక్ట్రీషియన్ల సంక్షేమానికి కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాలు పేర్కొన్నారు. పట్టణంలోని జబ్బిరెడ్డి కాంప్లెక్స్‌లో గురువారం కోడూరు ప్రైవేటు ఎలక్ట్రీషియన్ల సంఘం అధ్యక్షుడు కే.నరసింహులు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విశ్రాంత ఎలక్ట్రీషియన్లు శంకర్‌రాజు, రామచంద్రరాజు, దశరథరామయ్య, సుబ్బరాజును సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, పండ్రా సుబ్రమణ్యం, రామచంద్రయ్య, లోకేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌రాజును సన్మానిస్తున్న ఎలక్ట్రీషియన్లు

ఏకాగ్రతతోనే అవగాహన



విద్యార్థులతో అధ్యాపకులు, బ్యాంకు మేనేజర్

పుల్లంపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఏకాగ్రతతోనే అవగాహన సామర్థ్యం పెంపొందుతుందని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ తరకేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆదర్శ పాఠశాలలో బ్యాంకు లావాదేవీలపై అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సు అనంతరం నిర్వహించిన పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుల్లో గ్రహించిన సారాంశాన్ని స్వత హాగా వ్యక్తపరచడం మంచి అలవాటు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ షిజోమైఖేల్, అధ్యాపకులు రాజ్‌కుమార్, దినేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు

కథా శిబిరానికి ఎంపికైన కోడూరు విద్యార్థులు

రైల్వేకోడూరు: గుజరాత్ రాష్ట్రంలో ఈనెల 6 నుంచి 13 వరకు జరగబోయే కథా శిబిరానికి తమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న జే.హర్షవర్ధన్‌రెడ్డి, ఏ.జశ్వంత్ అనే విద్యార్థులు ఎంపికైనట్లు గురువారం స్థానిక సిల్వర్ బెల్స్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ముక్కంటి వెంకటేశకుమార్ పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాహుల్ అభినందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


ఓబులవారిపల్లె: జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నేతలు, అధికారులు


పెనగలూరు: రేషన్‌పత్రాన్ని అందిస్తున్న ఎంపీపీ ఇర్షాద్ బేగం


పుల్లంపేట: మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగరాజు

ఓబిలి, శింగనమల(పెనగలూరు): ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ఎంపీపీ ఇర్షాద్ బేగం తెలిపారు. గురువారం ఓబిలి, శింగనమల పంచాయతీ సర్పంచులు నజియా ఆరీఫ్, లింగం సుబ్బమ్మ అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు గ్రామసభలు జరిగాయి. మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్రాయుడు రెండు గ్రామ పంచాయతీలలో జరిగిన గ్రామసభలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.విజయ్‌కుమార్, తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీవో ప్రతాప్, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు కొత్త బాలకృష్ణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దెల అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీవీజీపల్లె(పుల్లంపేట): ప్రభుత్వ ఆసుపత్రిలో తొలి ప్రసవానికి పదివేలు ప్రభుత్వం అందిస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగరాజ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పీవీజీపల్లె, రామసముద్రం పంచాయతీల సర్పంచులు చంద్రకళ, సుబ్బరాయుడు అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆరుబయట మలవిసర్జన రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు గాను వినూత్నంగా శంభు శవయాత్రను నిర్వహించారు. నియోజకవర్గం ప్రత్యేక అధికారి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికే గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, తహసీల్దారు గౌరీశంకరరావు, ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్, ఎంఈవో రంగనాథయ్య, వైద్యాధికారులు దేవేంద్రరెడ్డి , దివ్య, సుధీప్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: జన్మభూమి- మా ఊరు కార్యక్రమం పారదర్శక పాలనకు నిదర్శనమని మాజీ కేంద్రమంత్రి సాయి ప్రతాప్ పేర్కొన్నారు. మంగళంపల్లెలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు నిర్వహించామన్నారు. పారిశ్రామికవేత్త జీఎన్ నాయుడు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెదేపా నియోజవకర్గ బాధ్యుడు కస్తూరి విశ్వనాథనాయుడు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా సుమారు 100 మంది రూ. 2 కోట్ల వరకు ప్రయోజనం పొందారన్నారు. ఎంపీపీ వెంకటేశ్వరరాజు, మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, తహసీల్దార్ నరసింహులు, ఎంఈవో పద్మజ, ఏఈ మురళి, ఆర్ఐ బాషా, తెదేపా నాయకులు కట్టా బాలాజీ, విశ్వేశ్వరరావు, సుబ్రమణ్యంనాయుడు పాల్గొన్నారు.


చిట్వేలి: ర్యాలీగా వెళుతున్న విద్యార్థులు, అధికారుల బృందం

గంటన్నర ఆలస్యం:

మంగళంపల్లెలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం గంటన్నరపాటు ఆలస్యంగా ప్రారంభమయింది. ప్రణాళికలో భాగంగా గ్రామంలోని శివాలయం వద్ద నిర్వహించాల్సి ఉంది. మరో వర్గం వారు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయాలని కోరారు. చివరికి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు.

◆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నేత, పారిశ్రామికవేత్త జీఎన్ నాయుడు అన్నారు. మండల పరిధిలోని బి.కమ్మపల్లె, గోవిందంపల్లె, గద్దలరేవుపల్లె గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గునిపాటి చెన్నరాయుడు, జడ్పీటీసీ రమణ, సర్పంచి జనార్దన్‌నాయుడు పాల్గొన్నారు.


రైల్వేకోడూరు గ్రామీణ: మాట్లాడుతున్న మాంస ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ప్రకాశ్‌నాయుడు

రైల్వేకోడూరు గ్రామీణ: రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మాంస ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ప్రకాశ్‌నాయుడు తెలిపారు. గురువారం మండలంలోని కె.బుడుగుంటపల్లె పంచాయతీలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సాయిప్రతాప్, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు హాజరయ్యారు. నాయకులు విశ్వేశ్వరనాయుడు, సర్పంచి సుధామణి, తహసీల్దారు చంద్రాయుడు, ఈవోపీఆర్డీ సంజీవరావు పాల్గొన్నారు.

◆ మండలంలోని చియ్యవరంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్యాల చంగల్రాయులు, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దారు మోహన్‌కృష్ణ, సర్పంచి పద్మావతమ్మ, ఎంపీటీసీ రవి పాల్గొన్నారు.

చిట్వేలి: గ్రామాలు ఆర్థిక స్వావలంబన సాధించాలని చిట్వేలి మండల తెదేపా అధ్యక్షుడు కేకే చౌదరి అన్నారు. గురువారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పోళ్ళోపల్లె గ్రామంలో మండల అభివృద్ధి అధికారి ఎస్.మస్తాన్‌వల్లీతో కలసి ఎంపీటీసీ శివప్రసాద్‌రాజు పాల్గొన్నారు. సర్పంచి ఆదిలక్షుమ్మ, క్రిష్ణయ్య, కో-ఆప్షన్ సభ్యుడు గులాంబాషా పాల్గొన్నారు.

◆ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చిట్వేలి మండల బాధ్య మండలాధ్యక్షుడు గుండయ్యనాయుడు అన్నారు. గురువారం దేవమాచుపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మండల తహసీల్దారు ప్రభాకరరావుతో కలసి పాల్గొన్నారు. ఆర్ఐ రామ్మోహన్, గ్రామప్రజలు పాల్గొన్నారు.


చిట్వేలి: మాట్లాడుతున్న మండల తెదేపా అధ్యక్షుడు కేకే చౌదరి

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి


దళవాయపల్లెలో ఓడీఎఫ్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మరుగుదొడ్లు నిర్మించుకొని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేణుకాప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన పుల్లంపేట ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఓడీఎఫ్‌పై ర్యాలీ నిర్వహించారు. అలాగే మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి మరుగుదొడ్ల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మురళీమోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు మహేంద్రరెడ్డి, వెంకటేశ్వర్లు, శారదాదేవి, ఎస్వీనారాయణ, శ్రీనివాసమూర్తి, క్రిష్ణవేణి, రంగనాథ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ
జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నంది కొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

గాలి తుంపర్ల ద్వారా క్షయ వ్యాధి వ్యాప్తి

కడప వైద్యం, న్యూస్‌టుడే: క్షయవ్యాధి గల వ్యక్తి నుంచి వచ్చే గాలితుంపర్ల ద్వారా క్షయవ్యాధిని వ్యాపింపచేసే క్రిములు ఒకరి నుంచి ఒకరికి సులువుగా చేరతాయని జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు పేర్కొన్నారు. గురువారం ఆయన కడప నగరంలోని పాత రిమ్స్‌లో రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన క్షయ నిర్మూలనుప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయ వ్యాధి పేద ధనిక తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల వారికి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రమాదకరంగా పరిణమిస్తున్న క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించటానికే ఇక్కడ ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు వెంటనే వైద్యులను సంప్రదిస్తే గల్ల, రక్తపరీక్షలను నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. వ్యాధి సోకిన వారికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నిర్మూలన పథక సమన్వయఅధికారి డాక్టర్ నాగేంద్ర కుమార్, పథక నిర్వహణాధికారి భాస్కర్, సూపర్‌వైజర్లు సుబ్బరాయుడు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో క్రీడా పాఠశాలకు పతకాలు



పతకాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రత్యేకాధికారి

కడప క్రీడలు, న్యూస్‌టుడే: 63వ జాతీయ స్థాయి పాఠశాలల క్రీడా పోటీల్లో రాష్ట్ర క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండు కాంస్య పతకాలు సాధించారని క్రీడా పాఠశాల ప్రత్యేకాధికారి ఏ. నటరాజరావు తెలిపారు. డిసెంబరు 25వ తేదీన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం వారణాసిలో జరిగిన అండర్-14 జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఆర్. పవన్ (32-34 కిలోల విభాగం) కాంస్య పతకం, కె. చైతన్య రామ్‌చరణ్ (42-44 కిలోల విభాగం) కాంస్య పతకం సాధించారన్నారు. రాష్ట్ర క్రీడా పాఠశాల తరఫున మొట్టమొదటిసారి బాలుర విభాగంలో జాతీయ స్థాయితో పతకాలను సాధించిన విద్యార్థులను శిక్షకుడు శ్రీ. కె. శ్రీనివాస్‌రావును, ఉద్యాయులు, ప్రత్యేకాధికారి నటరాజరావు అభినందించారు.

యువత సమాజ సేవలో పాలుపంచుకోవాలి



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉర్దూ అకాడమి ఛైర్మన్ నౌమన్

ఎర్రముక్కపల్లె (కడప), న్యూస్‌టుడే: నేటి యువతరం సమాజ సేవలో పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఉర్దూ అకాడమి రాష్ట్ర ఛైర్మన్ నౌమెన్ అన్నారు. నగరంలోని జనవికాస్ సేవా సమితి కార్యాలయంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో జనవికాస్ సేవా సమితి రూపొందించిన ఆయన పాల్గొని 2018 ఏడాది కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజు రోజుకూ సమాజం ఎటు పోతోందని అయితే దేశం సంస్కృతిని కాపాడుతూ పేదలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇదే సమాజానికి మేలు చేసినట్లని సూచిస్తూ జనవికాస్ సేవా సమితి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్‌బాబు, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అన్వర్ హుసేన్, తెదేపా నాయకులు సుబ్బలక్ష్మమ్మ, నాసర్‌అలీ, సుబ్బరాయుడు, గౌస్‌ఖాన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై పల్లెల్లో ప్రచారం
యోవేవి ఉపకులపతి రామచంద్రారెడ్డి



ర్యాలీలో అధికారులు, విద్యార్థులు

యోవేవి (కడప), నూస్‌టుడే: ప్రజలకు పలు ప్రభుత్వ పథకాలను, ముఖ్యంగా ఓడీఎఫ్, పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన కల్పించాలని యోవేవి ఉపకులపతి ఆచార్య రామచంద్రారెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం పెండ్లిమర్రి మండలం, రంపతాడు గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో ఉప కులపతి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ప్రత్యేక శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, మరుగుదొడ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించారు. జాతీయ సేవా పథకం యోవేవి ఒకటో యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయభారతి ఈ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈమె మాట్లాడుతూ.. కార్యక్రమంలో మొదటి రోజున కంపచెట్లను తొలగించడం, పచ్చదనం-పరిశుభ్రత వంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులు చేపట్టారని వివరించారు. అదే విధంగా బహిరంగ మలవిసర్జన రహిత కార్యక్రమాన్ని రంపతాడు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో యోవేవి ఓడీఎఫ్ కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య పి. పద్మ పాల్గొని, రంపతాడు గ్రామంలో విద్యార్థులు నిర్వహించే ఓడీఎఫ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కామర్స్ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

17 నుంచి దేవుని కడపలో
బ్రహ్మోత్సవాలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదేకి అనుబంధంగా ఉన్న కడప నగరంలోని దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 17 నుంచి 27 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 17న అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, సంగీత కచేరీలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వాహన సేవల వివరాలు

తేదీ	ఉదయం	రాత్రి
18న	ధ్వజారోహణం	చంద్రప్రభ
19న	సూర్యప్రభ	పెద్దశేష
20న	చిన్నశేష	సింహ
21న	కల్పవృక్ష	హనుమంత
22న	ముత్యపుపందిరి	గరుడ
23న	కల్యాణోత్సవం	గజ
24న	రథోత్సవం	ధూళి ఉత్సవం
25న	సర్వభూపాల	అశ్వ
26న	వసంతోత్సవం, చక్రస్నానం	హంస వాహనం, ధ్వజావరోహణం
27న	స్నపన తిరుమంజనం	పుష్పయాగం



సత్యనారాయణస్వామి వ్రతమహోత్సవంలో భక్తులు

కమనీయంగా సాయినాథునికి పుష్పాభిషేకాలు



పూజలందుకుంటున్న సాయినాథుడు

రాంగనర్ (రాజంపేట), న్యూస్‌టుడే : రాజంపేట పట్టణం రాంనగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సరంలో వచ్చిన మొదటి గురువారాన్ని పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి పుష్పాభిషేకం జరిపించారు. ఉదయం 11 గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అప్పజోడు విజయ స్వామి భక్తులకు వ్రతాన్ని ఎలా ఆచరించాలి, దానివల్ల కలిగే ప్రయోజనాలను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ డాక్టర్ సి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం సాయినాథునికి పల్లకీ సేవ, వెయ్యి దీపాలతో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.


కూచివారిపల్లె (రాజంపేట) : మండలంలోని రాయచోటి మార్గంలో ఉన్న కూచివారిపల్లె వద్ద ఇటీవల నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాన్ని నిర్మించి 41 రోజులైన సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, హోమాలను నిర్వహించారు. రాజంపేట మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

జిల్లా వైద్య విద్యార్థి పాండిచ్చేరిలో ఆత్మహత్య


స్వగృహం వద్ద విలపిస్తున్న బంధువులు

(మొదటిపేజీ తరువాయి) భాస్కర్‌రెడ్డి తెలిపారు. వారి వివరాల మేరకు.. సంబేపల్లె మండలం దేవపట్ల పంచాయతీ ఆవులవాండ్ల పల్లెకు చెందిన నిర్మల, భాస్కర్‌రెడ్డిల కుమారుడు మనీష్‌కుమార్‌రెడ్డి(22) పాండిచ్చేరిలో ఎంజీఎం వైద్య కళాశాలలో నాలుగో సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తున్నాడు. ఇటీవల కళాశాలలో జరిగిన చిన్నపాటి సంఘనటకు ఆ విద్యార్థి మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మనీష్‌కుమార్‌రెడ్డిని చిన్నతనంలోనే భాస్కర్‌రెడ్డి అన్న అయిన గంగిరెడ్డికి దత్తతకు ఇచ్చారు. వీరి ఇద్దరి కుటుంబాలకు ఒక్కడే మగ సంతానం. మనీష్‌కుమార్‌రెడ్డి మరణంతో రెండు కుటుంబాల వారు తీవ్ర శోకంలో మునిగిపోయారు. భాస్కర్‌రెడ్డి కుమార్తె జోష్న చిత్తూరు జిల్లా మదనపల్లె మిట్స్ కాలేజీలో ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతోంది. శుక్రవారం స్వగ్రామంలో అంత్యక్రియలు జరగనున్నట్లు బంధువులు తెలిపారు.

ట్రాక్టరు బావిలో పడి రైతు మృతి


మృతిచెందిన లక్షుమయ్య

వనిపెంట(మైదుకూరు), న్యూస్‌టుడే : మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీ సమీప పొలాల్లో గురువారం జరిగిన ప్రమాదంలో కె.లక్షుమయ్య(20) అనే రైతు మృతి చెందారు. పొలం పనులు ముగించుకుని ట్రాక్టరులో తిరిగొస్తున్న సమయంలో దారిపక్కన పిచ్చిమొక్కల మధ్య ఉన్న బావిని గుర్తించని చోదకుడు కాశీరాం అలాగే ముందుకు వెళ్లడంతో ట్రాక్టరు బావిలో పడిపోయింది. చోదకుడు ప్రమాదం నుంచి బయటపడగా లక్షుమయ్య మృతి చెందారు. స్థానికులు బావివద్దకు చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. ఎస్సై రామకృష్ణ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపకారం అరకొర.. ఎదురుచూపుల పరంపర

(మొదటిపేజీ తరువాయి) కావాల్సి ఉంది. ఈ లెక్కన ఇప్పటివరకు రూ.38.83 లక్షలు రావాల్సి ఉంది. గతేడాది అరకొరగా సొమ్ము పంపిణీ చేసి చేతులు దులుపుకొన్న ఉన్నతవర్గాలు.. ఈ ఏడాది అసలు ఆ దిశగానే అడుగేయకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో, బాలికలు డబ్బుల కోసం తల్లిదండ్రులపై ఆధారపడుతున్నారు. కూలీకి వెళ్లి తెచ్చుకున్న అరకొర సొమ్ములను తల్లిదండ్రులు పిల్లలకు పంపి నెట్టుకొస్తున్నారు.

వసతికి వేదన : వసతుల పరంగానూ సమస్యలున్నాయి. అనేక విద్యాలయాలకు ప్రహరీ లేకపోవడంతో సమస్యగా మారింది. కొన్ని చెరువులు, గుట్టల వద్ద నిర్మించగా.. మరికొన్ని ప్రధాన రహదారులను ఆనుకుని ఉన్నాయి. గోడ లేనిచోట్ల చిన్నారులు రాత్రిపూట బిక్కుబిక్కుమంటూ కాలం గడపాల్సి వస్తోంది. ఓ దశలో విషపు జంతువులకూ కొన్ని ప్రాంగణాలు ఆవాసంగా మారాయి. మరుగుదొడ్లు అపరిశుభ్రతతో నిండిపోగా.. కొన్ని కేజీబీవీల్లో నీళ్లు రాక, మరికొన్నిచోట్ల నీళ్లున్నా అవి బయటకు వెళ్లే అవకాశం లేక నిరుపయోగంగా తయారవుతున్నాయి. విద్యార్థులు ఆరుబయట మలవిసర్జనకే మొగ్గుచూపుతుండటం గమనార్హం. కొన్నింట గోడలు పగుళ్లిస్తూ దయనీయంగా కనిపిస్తున్నాయి. ఆఖరుకు విద్యాలయానికి వెళ్లే మార్గమూ సరిలేక బాలికలకు కష్టాలు తప్పడం లేదు.

లెక్కలేమో ఘనం : రాష్ట్రప్రభుత్వం, ఉన్నతాధికారులు 2017-18 సంవత్సరానికి ఒక్క కడప జిల్లాకే రూ.2 కోట్లు కేజీబీవీలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు, సిబ్బంది హాజరును సామ్స్ ద్వారా తీసుకుంటున్నామని.. సోలార్ ల్యాంపుల వినియోగం, వ్యాధుల విజృంభణ నివారణ చర్యలు చేపడుతున్నామని గొప్పలుపోయారు. ఇవన్నీ కేవలం మాటల్లోనే కనిపిస్తుండగా చేతల్లో చతికిలబడ్డాయి. సర్వశిక్షాభియాన్ విభాగం ప్రస్తుతం వీటి పర్యవేక్షణ బాధ్యతలు చూస్తోంది. కడప జిల్లాలో ఆ విభాగానికి రెగ్యులర్ అధికారే కరవయ్యారు. డీఈవో శైలజ ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం నిధులిచ్చి బాలికల వ్యథను తీర్చాల్సి ఉంది. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. అధికారులతోనూ మాట్లాడుతామని, విద్యాలయాల్లో కొరతలు తీర్చేందుకు చర్యలు చేపడతామని వివరించారు.

2000 గుడిసెలకు అగ్గి.. బతుకులు బుగ్గి


ప్రమాదంలో కాలిపోయిన ఆటో

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణం పరిధిలోని అంబేడ్కర్- మార్క్స్ కాలనీలో గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో రెండువేల గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో పేదలు తీవ్రంగా నష్టపోయారు. చూస్తుండగానే జరిగిన ఈ ఘోర అగ్ని ప్రమాదంలో గుడిసెలు అగ్నికి ఆహుతవటంతో పేదలు విలవిలలాడారు. సుమారు నాలుగు కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో వేసుకున్న గుడిసెలతోపాటు అందులోని సామగ్రి, దుస్తులు కాలిపోయాయి. రెండు ఆటోలు మంటలకు ఆహుతయ్యాయి. తొలుత విద్యుత్తు తీగల రాపిడికి ఒక గుడిసెపై నిప్పు పడి మంటలు లేచాయి. కొండ ప్రాంతం అవడంతోపాటు గాలి విపరీతంగా వీచడంతో మంటలు చుట్టుపక్కలున్న గుడిసెలకు వేగంగా వ్యాపించాయి. గంటల వ్యవధిలోనే రెండు వేల గుడిసెలు కాలిపోయాయి. సాయంత్రం పూట అందరూ ఆరుబయట మాట్లాడుకుంటున్న సమయంలో మంటలు కనిపించడంతో పేదలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు సామాన్లతో తరలివెళ్లారు. 2016 డిసెంబరు ఒకటో తేదీన స్థానిక పాలిటెక్నిక్ కళాశాల స్థలంలో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. ఒక్కో గుడిసె నిర్మాణానికి రూ. 20 వేల వరకు వ్యయం చేశారు. తమకు నీడనిచ్చిన గుడిసెలు కాలిపోవడంతో ఎలా జీవించాలని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు. మంటలను అదుపుచేయటానికి స్థానికంగా ఉన్న అగ్నిమాపక యంత్రం ద్వారా సిబ్బంది యత్నించారు. సాధ్యం కాకపోవటంతో తొలుత పోరుమామిళ్ల, ప్రొద్దుటూరు నుంచి యంత్రాలను రప్పించారు. అయినా సాధ్యం కాకపోవటంతో నెల్లూరు జిల్లా నుంచి మూడు, మన జిల్లా నుంచి ఐదు యంత్రాలను రప్పించి మంటలను అదుపు చేశారు. ఎమ్మెల్యే జయరాములు, పురపాలిక ఛైర్మన్ పార్థసారధి, ఆర్డీవో వీరబ్రహ్మం, తహసీల్దార్లు మాధవకృష్ణారెడ్డి, నరసింహులు, మైదుకూరు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రెడ్డెప్ప పట్టణ ఎస్సై చలపతి ఘటనా స్థలికి వచ్చి బాధితులకు బాసటగా నిలిచారు.

ప్రమాద ఘటనపై సీఎం ఆరా

బాధితులను అన్నివిధాలా ఆదుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అగ్నిప్రమాద ఘటనపై విశాఖపట్నంలో జన్మభూమి కార్యక్రమంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు స్పందించారు. బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

- మంటలను అదుపులోకి తెచ్చేందుకు నెల్లూరు, కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల అగ్నిమాపక యంత్రాలు వచ్చాయి. మర్రిపాడు, ఆత్మకూరు, ఉదయగిరి, పోరుమామిళ్ల, మైదుకూరు, కడప, ప్రొద్దుటూరు, కమలాపురం నుంచి అగ్నిమాపక యంత్రాలు వచ్చాయి. బద్వేలు అగ్నిమాపక దళ అధికారి ఓబులేసు, సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావటానికి శతవిధాలా యత్నించారు.

ఎలా జీవించాలి



తలనీడ ఇచ్చే గుడిసె కాలిపోయింది. ఇంట్లో వస్తువులు ఏమీలేకుండా కాలిపోయాయి. ఎలా బతకాలో అర్థం కావడం లేదు. మంటలను చూచి భయపడ్డాం. దూరంగా వెళ్లి ఎలాగో ప్రాణాలను కాపాడుకున్నాం. మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలి.

- పుష్పమ్మ, అంబేడ్కర్- మార్క్స్ కాలనీ

పరుగులు తీసి ప్రాణాలు దక్కించుకున్నా..



పనికి వెళ్లి ఇంటికి వచ్చా. అన్నం తిందామనుకుంటున్న తరుణంలో కేకలు వినిపించాయి. అందరూ పరుగెత్తుతున్నారు. వెళ్లండి.. వెళ్లండని చెబుతున్నారు. చూస్తుండగనే మా ఇంటికి మంటలు వ్యాపించాయి. పరుగులు తీసి ప్రాణాన్ని రక్షించుకున్నా.

-రంగయ్య, బాధితుడు

విలేకరులందరికీ ఇళ్ల పట్టాలు

కాశినాయన న్యూస్‌టుడే: జిల్లాలో పనిచేస్తున్న విలేకరులందరికీ ఇళ్లపట్టాలు మంజూరు చేస్తామని కలెక్టర్ బాబు రావు నాయుడు తెలిపారు. గురువారం కాశినాయన మండల కేంద్రం నుంచి ఆయన అధికారులతో దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి సూచన మేరకు మంత్రి ఆదినారాయణరెడ్డి విలేకరులందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌కు ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నరసాపురం రేషన్ డీలర్ వల్ల సమస్యలున్నాయని గ్రామస్థులు తెలిపారు. భూ సమస్యలు విన్నవించారు. నరసాపురం గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు గుంతను పరిశీలించి న్యాయం చేయాలని స్థానికులు కలెక్టర్‌ను అడ్డుకున్నారు.


కాశినాయన : ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్

అట్లూరులో తేనెటీగల దాడి

అట్లూరు, న్యూస్‌టుడే : అట్లూరు తహసీల్దారు కార్యాలయం సమీపంలో గురువారం మధ్యాహ్నం ప్రాంతంలో తేనెటీగలు గుంపులు చెలరేగి కనిపించిన వారందరిపై దాడి చేశాయి. అట్లూరు నుంచి అట్లూరు క్రాస్‌రోడ్డుకు వెళ్లే ప్రయాణికులు, శ్రీవిద్య ప్రైవేటు పాఠశాల వద్దకు వచ్చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్థానికులపై తేనెటీగలు దాడి చేశాయి. కిరాణా దుకాణారుడు సీతారామయ్యపై తీవ్రంగా దాడి చేయడంతో ఆయన్ను వైద్యానికి కడపకు తీసుకెళ్లారు. స్థానికుడు ఓబుల్‌రెడ్డి, విద్యార్థులు, కొండూరు వాసులు గాయపడ్డారు. అట్లూరు ఆరోగ్య కేంద్రంలో సుమారు 15 మంది చికిత్స పొందారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట రైతు పొలంలో పెద్ద తేనెటీగల తేనె పట్టు ఉంది. ఇవి 10 రోజుల ముందు ఇదే రీతిలో స్థానికులపై దాడులు చేశాయి. పెద్ద తేనెటీగలు అవడంతో దీన్ని తొలగించేందుకు స్థానికులు సాహసించడం లేదు.

భక్తిశ్రద్ధలతో సుబహాని ఉరుసు

కమలాపురం, న్యూస్‌టుడే : పట్టణంలోని పడమటి వీధిలో ఉన్న శ్రీహజరత్ మహబూబ్ సుబహాని ఉరుసును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం దర్గా నిర్వాహకులు పఠాన్ అఫ్జల్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో స్థానిక దర్గా-ఏ-గఫారియా పీఠాధిపతి హజరత్ మహమ్మద్ ఫైజుల్ గఫార్‌షా ఖాద్రి చేతుల మీదుగా ఉరుసు జెండా ఊరేగింపు ప్రారంభించారు. పట్టణ వీధుల్లో ఊరేగింపు అనంతరం భక్తులు జెండా ఆవరణలో ప్రతిష్ఠించి గంధం ఎక్కించారు. పీఠాధిపతి సోదరుడు దస్తగిరిస్వామి ప్రత్యేక ఫాతేహా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.


జెండా ఊరేగింపులో భక్తుల కోలాహలం

సర్వేజనా... వసూళ్లేనా!!


సర్వేయరు గదిలో రికార్డులు పరిశీలిస్తున్న ఏసీబీ అధికారులు


పట్టుబడిన రూ.10,000 నగదు

(మొదటిపేజీ తరువాయి) ఆమ్యామ్యా సమర్పిస్తేనే పనవుతుందంటూ చెప్పసాగారు. డబ్బులు ఇచ్చుకోలేని ఆమె తన బంధువైన రమేష్‌కు చెప్పుకొన్నారు. దీంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనలు, సలహాల మేరకు ప్రవర్తించడంతో సర్వేయరు ససాక్ష్యంగా దొరికిపోయారు.

బాధితుల ఫిర్యాదు మేరకు నిఘాపెట్టాం



సర్వేయరు శ్రీరాములు భూమి కొలతలు వేసినా ఆ రికార్డులను ఇవ్వడానికి లంచం డిమాండ్ చేశారు. రైతు వద్ద డబ్బులు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాం. అతనిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడ్తాం. లంచం అనేమాట ఎక్కడ వినపడ్డా, అధికారులు వేధిస్తున్నా ప్రజలు ధైర్యంగా ఎదిరించాలి. సమస్యను మా దృష్టికి తీసుకువస్తే బాధితుల తరపున సేవలందించడానికి సదా సిద్ధంగా ఉంటాం.

-నాగరాజు, ఏసీబీ డీఎస్పీ, కడప

తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు

స్పందనకు వందనం


స్టేడియం బయట ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న సైనిక నియామక ర్యాలీలో తాత్కాలిక మరుగుదొడ్లు లేక అభ్యర్థులు అవస్థలు పడ్డారని 'ఈనాడు'లో గురువారం ప్రచురితం అయిన వార్తకు స్పందించిన అధికారులు స్టేడియం బయట తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ఒక్కసారి స్క్రీనింగ్ పరీక్షకు వచ్చిన అభ్యర్థి మళ్లీ బయటకు పంపించకపోవడంతో చాలామంది అభ్యర్థులు మూత్రం పోసుకునేందుకు నీటి బాటళ్లను ఉపయోగించడం అక్కడ పరిస్థితి తీవ్రతను చాటింది అంటూ ఈనాడులో వార్త వచ్చింది. అధికారులు స్పందించి తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారమైనట్లయింది.

హృదయాలు స్పందిస్తే.. అన్ని చేతులూ కలిస్తే..

- దాతల సహకారంతో 'కస్తూర్బా'లో సమస్యలు మటుమాయం
- ఇలా జనం నడుంకడితే ప్రతి చదువులమ్మ ఒడి అయ్యేను ఓ నందనవనం




దాతసాయంతో మరమ్మతులకు నోచుకున్న మరుగుదొడ్లు.. కస్తూర్బాగాంధీ విద్యాలయం

వేముల, న్యూస్‌టుడే : మన ముందు, వెనుక, పక్కన ఎన్నెన్నో సమస్యలు ఉంటే.. పీడిస్తుంటే.. మనల్ని కాదు కదా.. అని ఊరుకోలేదు వారు. తమ చెంతనే ఉన్న అద్వితీయ చదువులమ్మ గుడిలో అనేక సమస్యలతో బాలికలు ఇక్కట్లకు గురవుతుంటే.. ఒక్కొక్కరుగా వారు పరిష్కారానికి నడుంకట్టారు. తమ వంతు ఆర్థిక సాయం అందించారు. ఆయా సమస్యలు పరిష్కారమయ్యేలా తోడ్పడి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు వేముల ప్రాంతానికి చెందిన కొందరు. దీంతో కస్తూర్బాగాంధీ విద్యాలయ రూపురేఖలు మారిపోయాయి. ఇక్కడున్న బాలికలకు వసతులు సమకూరాయి. వేముల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం రెండు నెలల క్రితం వరకు అనేక సమస్యలకు నిలయంగా ఉంది. విద్యార్థినులు తీవ్ర అగచాట్ల నడుమ నివసిస్తుండేవారు. ఇక్కడ 200 మంది విద్యార్థినులున్నారు. ఆవరణ అంతా పెద్ద పెద్ద ముళ్లపొదలతో నిండిపోయింది. మురుగుకాలువలు లేక వాడిన నీరు నిల్వ ఉండేది. దీంతో భరించరాని దుర్వాసన వెలువడేది. ఇక విద్యార్థినులకు అవసరమైనన్ని మరుగుదొడ్లు ఇక్కడ లేవు. దుస్తులను శుభ్రం చేసుకునేందుకు ఏర్పాటుచేసిన కుళాయిలు పనిచేయని పరిస్థితి.. మంచినీటి పథకం నుంచి గొట్టాల ద్వారా నీరు ట్యాంకుకు వెళ్లేది కాదు. విద్యార్థినులకు శుద్ధినీరు అందించేందుకు దాత గువ్వల గంగాధర అందించిన శుద్ధిజల పరికరం పాడైపోయి, మంచినీటికి విద్యార్థినులు నోచుకోని పరిస్థితి ఉండేది.

- ఈ విద్యాలయంలోని సమస్యలను ప్రత్యక్షంగా చూసిన ఎస్‌ఐ మధుసూధనరెడ్డి చలించిపోయారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఈ విద్యాలయాన్ని ఆయన దత్తత తీసుకున్నారు. దాతల సాయంతో రూ.4 లక్షల వరకు వివిధ అభివృద్ధి పనులను చేయించారు. ముందుగా విద్యాలయంలో ఉన్న సమస్యలను ఆయన గుర్తించారు.
- తన సొంత నిధులు రూ.50 వేలు వెచ్చించి మురుగుకాలువకు మరమ్మతులు చేయించారు. అలాగే కుళాయిలకు నీరు సక్రమంగా అందేలా చేశారు.
- ఆవరణ గోతులతో నిండి ఉండేది. దీన్ని చదునుచేయిస్తుండగా చూసిన మరికొందరు దాతలు తమ వంతు సహకారం అందించేందుకు ముందుకువచ్చారు.
- శేషన్నగారిపల్లెకు చెందిన గంగాధరనాయుడు రూ.90 వేలు వ్యయం చేసి, అత్యంత అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించారు.
- భూమయ్యగారిపల్లెకు చెందిన బయపురెడ్డి 30 పంకాలను వితరణగా అందించారు.
- విద్యార్థినులకు అవసరమైన సామగ్రిని వేములకు చెందిన శ్రీరామ్ అందించారు.
- వ్యాపారవేత్త గువ్వల గంగాధర ఇదివరకే శుద్ధి జలయంత్రాన్ని వితరణగా అందించారు.
- వేములకు చెందిన 'బాలాజీ మైక్రోమినరల్' యజమాని రమణ ఓ 'ఇన్వర్టర్'ను వితరణగా అందించారు.
- ఇంకా వివిధ గ్రామాలకు చెందిన దాతలు తమకు తోచినవిధంగా విద్యార్థినుల కోసం విరాళాలను అందించారు. దీంతో విద్యాలయంలో సమస్యలు కనుమరుగయ్యాయి.
- ఇలా అనేక విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయా ప్రాంతాల్లోని జనం నడుం కడితే ఎంత బాగుండునో కదా..



దాత చొరవతో ఏర్పాటైన శుద్ధిజల యంత్రం

దాతలకు రుణపడి ఉన్నాం

విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయసిబ్బంది దాతలకు రుణపడి ఉన్నాం. ఇక్కడ నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎస్‌ఐ కృషికి దాతలు కూడా సహకారం అందించడం సంతోషంగా ఉంది. విద్యాలయానికి అన్ని సౌకర్యాలు సమకూరాయి.

-శారద, విద్యాలయ ప్రత్యేకాధికారి.

దాతల సాయం మరువలేనిది



విద్యాలయంలోని పలు సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ఈ సమయంలోనే ఎస్పీ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని సూచించారు. దీంతో ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు నడుంకట్టాను. అనేకమంది దాతలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి సహకారాన్ని అందించారు.

- మధుసూధనరెడ్డి, ఎస్‌ఐ.

ఇళ్ల నుంచి వెళ్లాక మీ పిల్లలు ఎలా ఉంటున్నారు?

- ప్రతి తల్లిదండ్రులూ ఆలోచించాలి.. పర్యవేక్షణ పెంచాలి
- కళాశాలలకు వెళ్తున్నామని ఇంట్లో చెప్పి.. అనక ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న కొందరు యువత
- వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును కోల్పోతున్న వైనం
- జిల్లాలో పెరుగుతున్న విద్యార్థుల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు



జిల్లాలో యువతపై నమోదైన కేసులు

సంవత్సరం	నమోదైన కేసులు
2010	71
2011	68
2012	76
2013	54
2014	47
2015	51
2016	53
2017	56

కడపకు చెందిన నలుగురు పాలిటెక్నిక్ విద్యార్థులు మద్యం పార్టీ చేసుకున్నారు. స్నేహితులంతా కలిసి బాగా మద్యం తాగారు. వెంట తెచ్చుకున్న మద్యం అయిపోవడంతో మరికొన్ని మద్యం సీసాలు కొనుగోలు చేసేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. మద్యం మత్తులో ప్రమాదానికి గురయ్యారు.వీరిలో ఒకరు మృతిచెందాడు. తల్లిదండ్రులకు ఖేదాన్ని మిగిల్చాడు.

రాజేంద్ర (పేరు మార్చాం) స్నేహితులతో కలసి జల్సాలకు అలవాటుపడ్డాడు. తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే కావడంతో కొడుకును గారాబంగా చూసుకున్నారు. కళాశాలకు వెళ్లి సాయంత్రమైనా ఇతను ఇంటికి రాడు. అయినా కొడుకు ఏంచేస్తున్నాడో కూడా పట్టించుకునే తీరిక తల్లిదండ్రులకు లేకపోయింది. జల్సాలకు అలవాటుపడ్డ ఈ విద్యార్థి అమ్మానాన్నలు ఇచ్చే జేబుఖర్చు మొత్తం సరిపోక దొంగతనాలకు అలవాటుపడ్డాడు. స్నేహితులతో కలసి ఇతను ఇళ్లల్లో దొంగతనాలు, గొలుసు చోరీలకు పాల్పడుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కుమిలిపోయారు.

ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన చరణ్ (పేరు మార్చాం) ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఇతను క్రికెట్ బెట్టింగ్‌లో బాగా నష్టపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇంట్లో చెప్తే కుటుంబసభ్యులు దండిస్తారనే భయంతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక్కసారిగా డబ్బు సంపాదించాలనే దురాశ ఆ విద్యార్థికి భవిష్యత్తు లేకుండా చేసింది.

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే : భవనం పది కాలాలపాటు మన్నికగా ఉండాలంటే పునాది గట్టిగా ఉండాలి. మనిషి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే బాల్యాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలి. జీవితపాఠాలు, విలువలను నేర్వాలి. మనం ఎంతటి స్థాయిలో ఉన్నా పిల్లలకు విలువలు నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోటీ ప్రపంచంలో పరుగెత్తాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో వదలి.. కేవలం 'మార్కుల చదువు'కు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. సమాజం, విలువల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే కొందరు విద్యార్థులు పెడమార్గం పడుతున్నారు. పిల్లలు పెడదోవ పట్టకుండా..వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అటు ఉపాధ్యాయులు, ఇటు తల్లిదండ్రులపై ఉంది.

* జిల్లాలో ఇంటర్మీడియట్ కళాశాలలు 165, డిగ్రీ కళాశాలలు 93, ఇంజినీరింగ్ కళాశాలలు 29, పీజీ 12, ఎడ్యుకేషన్ 57, ఫిజికల్ ఎడ్యుకేషన్ 10, ఐటీఐ కళాశాలలు 40 వరకూ ఉన్నాయి. వీటిలో సుమారు 2 లక్షల మంది విద్యను అభ్యసిస్తున్నారు. తమ బిడ్డలు బాగా చదువుకొని, ప్రయోజకులు కావాలని, మంచి ఉద్యోగాలు చేయాలని తల్లిదండ్రులు కలలు కంటారు. అయితే అనేకమంది తమ పిల్లలు కళాశాలలకు వెళ్తున్నామని చెప్పి బయటకు వెళ్లాక వారు ఏం చేస్తున్నారో, ఎక్కడ ఉంటున్నారో తెలుసుకోవడం లేదు. వారికి ఆ తీరిక కూడా ఉండడంలేదు. ఫలితంగా పాఠశాల వరకూ 90 శాతం మార్కులు తెచ్చుకున్న మంచి విద్యార్థులు కూడా కళాశాలల్లో అడుగు పెట్టాక.. స్నేహితుల కారణంగా, జల్సాల కారణంగా దిగజారిపోతున్నారు. కొందరు నైతికంగా పతనమై, దొంగతనాలకూ పాల్పడుతూ అసాంఘిక శక్తులుగా మారుతున్నారు.

కోరిన వస్తువు కొనివ్వాల్సిందే.. : ప్రస్తుతం ఒక్కరు లేదంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఒక్కో కుటుంబంలో ఉంటున్నారు. అయినా వారి అవసరాలు, కోర్కెలు తీర్చడం తల్లిదండ్రులకు గగనంగా మారుతోంది. విలాసవంతమైన, ఆధునిక సాంకేతికత కలిగిన ద్విచక్రవాహనాలు, వస్తువులు కొనుగోలు చేయాలని పిల్లలు పట్టుబడుతున్నారు. వాటిని కొనుగోలు చేయకపోతే కళాశాలలకు వెళ్లమని మొండికేస్తున్నారు.

వ్యక్తిత్వాన్ని కోల్పోతున్నారు..



డబ్బు, గుర్తింపు మోజులో ఉన్న కుటుంబాల నుంచి వస్తున్న అధిక శాతం పిల్లల్లో నైతిక విలువలు, వ్యక్తిగత క్రమశిక్షణ కనిపించడం లేదు. వీరిలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన ఎక్కువ. ఫలితంగా వ్యసనాలకు బానిసలవుతున్నారు. పిల్లలు, తల్లిదండ్రుల మధ్య ఏర్పడిన అంతరాన్ని భర్తీ చేయకపోతే కుటుంబాలకు, సమాజానికీ చాలా నష్టం. సంస్కారంతో కూడిన చదువును, కుటుంబ అనుబంధాలను పిల్లలకు నేర్పించాలి.

-ఒ.వేంకటేశ్వరరెడ్డి, మానసిక సమస్యల పరిష్కార నిపుణుడు.

మత్తు.. వేగం..



ఇరవై ఒక్క ఏళ్లు నిండని వారికి మద్యం విక్రయించవద్దని దుకాణాల ఎదుట బోర్డులుంటున్నాయి. అయినా కొనుగోలుదారుల్లో విద్యార్థులే ఎక్కువమంది ఉండడం గమనార్హం. మద్యం మత్తులో జీవితాన్ని చిత్తు చేసుకుంటున్న వారిలో విద్యార్థులే అధికంగా ఉన్నారని పోలీసుల నివేదికలూ వెల్లడిస్తున్నాయి. మద్యం మత్తులో అతివేగంగా వెళ్లడం, ప్రమాదాల బారిన పడడం సర్వసాధారణమైంది. ఇలాంటి ప్రమాదాలతో కొన్ని కుటుంబాల్లో విషాదం అలముకుంటోంది. అతి వేగం ప్రమాదకరమని రోడ్లకు ఇరువైపుల అక్కడక్కడ హెచ్చరిక ఫలకాలు ఏర్పాటుచేస్తున్నా మార్పు కనిపించడం లేదు.

పిల్లలతో సమయం గడపండి..

ప్రస్తుతం చాలా చోట్ల తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేయడం సాధారణమైపోయింది. పని ఒత్తిడిలో పిల్లలకు వారు సమయాన్ని కేటాయించలేకపోతున్నారు. దీనివల్ల పిల్లలు క్రమంగా తల్లిదండ్రుల ప్రేమకు దూరమవుతున్నారు. తమపై కాస్త ప్రేమను చూపించే బయటి వ్యక్తుల పట్ల వారు ఆకర్షితులవుతున్నారు. అందుకే తల్లిదండ్రులిద్దరిలో ఎవరో ఒకరు ప్రతి రోజు కనీసం పది నిముషాలైనా తప్పకుండా పిల్లలకు కేటాయించాలని మానసిక నిపుణులు అంటున్నారు. ఏదైనా నిర్ణయం తీసుకునేటప్పుడు పిల్లల అభిప్రాయం తెలుసుకునే ప్రయత్నంచేయాలి. వారు చెప్పే విషయాన్ని పూర్తిగా విని సరైనదైతే అమలు చేయాలి. ఏదైనా సమస్యను పరిష్కరించాల్సి వచ్చినపుడు ఆలోచనా శక్తి పెంచేందుకు ఇది దోహదపడుతుంది. పిల్లలు పాఠశాల స్థాయిలో ఉన్నంతవరకూ ప్రత్యేక దృష్టి పెట్టిన తల్లిదండ్రులు.. వారు కళాశాలలకు వెళ్లాక ఒకింత నిర్లక్ష్యం చేస్తున్నారని, అయితే పిల్లలు కళాశాలల్లో చదివే సమయంలోనే ఎక్కువ పర్యవేక్షణ అవసరమని మానసిక నిపుణులు పేర్కొంటున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం...



కళాశాలల్లో ప్రత్యేక తరగతులు, ఇతర సమావేశాల్లో విద్యార్థులకు వ్యసనాలు, చెడు స్నేహాలు, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నాం. జీవితాన్ని ఏవిధంగా నష్టపోతారో వివరిస్తున్నాం. మంచి మార్గంలో నడిస్తే భవిష్యత్తులో ఒనగూరే లాభాలను తెలియజెప్తున్నాం. మన నడవడిక, మాట్లాడే విధానం పిల్లలపై ప్రభావం చూపుతుంది. కేవలం మార్కులు, ఉత్తీర్ణత కోసమే కాకుండా చదువు, సంస్కారం పిల్లలకు అలవడాలి. ఇచ్చే శిక్షణ పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దేలా ఉండాలి. తల్లిదండ్రులు, గురువులకు భయపడని విద్యార్థి ఎవరినీ లెక్క చేయకుండా సమాజానికి ఉపయోగపడని వాడుగా తయారయ్యే అవకాశం ఉంది. తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి.

-ఎస్.రవి, ఆర్ఐవో.

పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలి



ఇంటి నుంచి బయటికి వెళ్లిన పిల్లల గురించి తల్లిదండ్రులు అప్పుడప్పుడూ వాకబుచేస్తూ, వారి ప్రవర్తన గురించి ఆరా తీయడం మంచిది. వారు ఎటువంటి స్నేహాలు చేస్తున్నారో కూడా తెలుసుకోవాలి. సెలవు రోజుల్లో అదనపు తరగతులంటే ఇంట్లో గోల ఉండదనుకునే కంటే ఇప్పుడు ఏం చెబుతున్నారోనని తల్లిదండ్రులు పర్యవేక్షిస్తే బాగుంటుంది. పిల్లల్లో భయం కూడా ఉంటుంది. చదువుపై ధ్యాస పెరిగి చెడు మార్గానికి దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. విద్యార్థులు సన్మార్గంలో నడిచేలా పోలీసు శాఖాపరంగా కళాశాలల్లో అవగాహన కల్పిస్తున్నాం.

-పి.శ్రీనివాసరెడ్డి, సీఐ, ఎర్రగుంట్ల

తల్లిదండ్రులూ.. ఇవి పాటించాలి



- తాము ఎంత పని ఒత్తిడిలో ఉన్నా రోజుకు కనీసం కొంత సమయమైనా పిల్లల కోసం కేటాయించాల్సిందే. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులైతే పిల్లల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.
- పిల్లలతో గడిపే సమయాన్ని మొక్కుబడిగా కాకుండా పూర్తి స్థాయిలో వారికే కేటాయించాలి. అప్పుడే 'మా కోసం సమయాన్ని కేటాయిస్తున్నార'నే గౌరవభావం పిల్లల్లో పెరుగుతుంది.
- ఆ సమయంలో టి.వి.లు చూడడం, చరవాణి వినియోగం వంటి పనులు చేయకూడదు.
- పిల్లలతో మాట్లాడడం, పాఠశాల విషయాలు అడిగి తెలుసుకోవడం చాలా అవసరం. పిల్లల అభిరుచులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి పనులు చేయాలి.
- ఉద్యోగులైన తల్లిదండ్రులు ఏడాది పొడవునా ఎలా ఉన్నా వేసవికాలంలో మాత్రం ఆ లోటును పూడ్చుకునే అవకాశం ఉంది.
- టీవీలకు అతుక్కుపోయే కంటే అదే సమయాన్ని పిల్లలతో మాట్లాడుతూ ఉంటే మరీ మంచిది.
- పిల్లలకు టీవీలు, వీడియోగేములు చూపించడం కాదు.. వారితో ఆటలు ఆడించడం, ఆడడం ముఖ్యం.
- చరవాణిలో వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల వినియోగాన్ని ముందు మనం తగ్గించాలి. తరువాత పిల్లలు అటువైపు దృష్టి సారించకుండా చూడాలి. అదే సమయాన్ని పిల్లల కోసం కేటాయిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఇవ్వగలుగుతారు.

తుంగభద్రమ్మా.. వందనమ్మా..

ప్రత్యే'కత'




'గురుత్వాకర్షణ' మార్గంలో ఆయకట్టు వైపు సాగుతున్న తుంగభద్రమ్మ.. ఈ జలాలతో బాగా చీనీ దిగుబడులు..

- పైసా ఖర్చు లేకుండా అందుతున్న సాగు, తాగునీరు
- 2 లక్షల మంది జనాభా దప్పిక తీర్చుతున్న వైనం
- 60 వేల ఎకరాల ఆయకట్టుకు 'పంటల' కళ

లింగాల, న్యూస్‌టుడే: మన జిల్లాలో గ్రామీణులకు బిందెడు నీరు సరఫరా చేయాలన్నా విద్యుత్తు మోటార్లు తప్పనిసరి.. పొలాలకు సాగు నీరు క్యూసెక్కుల లెక్కన ఇవ్వాలంటే.. ఆ నీటిని తోడడానికి భారీ మోటార్లు కావాలి. ఇందుకు లక్షల్లో విద్యుత్తు బిల్లులు చెల్లించాలి. నిర్వహణ ఖర్చు తడిసి మోపెడు అవుతుంది. అయితే పైసా ఖర్చు లేకుండానే కర్ణాటక పరిధిలోని తుంగభద్ర జలాశయం నుంచి దాదాపు 320 కి.మీ.కు పైగా గురుత్వాకర్షణ మార్గం (గ్రావిటీ లైను) ద్వారా పెంచికల బసిరెడ్డి జలాశయం (పీబీఆర్)లోకి పీబీసీ నీటి వాటా 4.4 టీఎంసీల మేర చేరుతాయి. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి గురుత్వాకర్షణ మార్గం ద్వారా 105 కి.మీ. మేర జలాలు పయనం చేసిన తర్వాత మన రాష్ట్రంలోని బొమ్మనహళ్లి వద్దకు చేరుతాయి. బొమ్మనహళ్లి నుంచి కణేకల్లు చెరువు, ఆ తర్వాత పెన్న అహోబిళం జలాశయం, అక్కడి నుంచి మిడ్‌పెన్నార్ దక్షిణ కాల్వ ద్వారా తుంపెర డీప్‌కట్‌కు చేరుతాయి. తుంపెర డీప్‌కట్ నుంచి పీబీఆర్‌కు చేరుతాయి. తుంగభద్ర జలాశయం నుంచి పులివెందుల బ్రాంచి కాల్వ (పీబీసీ) ఆయకట్టు వేంపల్లె వరకు తీసుకెళతారు. దాదాపు 320 కి.మీ. తుంగభద్రమ్మ పయనంలో ఎక్కడా విద్యుత్తు మోటార్లను వాడరు. కనీసం నీటిని తోడడం కూడా చేయరు. పైసా ఖర్చు లేకుండా కడప, అనంతపురం జిల్లాల పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మికకేంద్రం పుట్టపర్తితో పాటు, పులివెందుల పురపాలికతో పాటు మరో 5 మంచినీటి పథకాల ద్వారా 2 లక్షల మందికి పైగా జనభాకు తాగునీటిని సరపరా చేస్తున్నారు. అలాగే రెండు జిల్లాల పరిధిలో 60 వేల ఎకరాల భూములను తడపాల్సి ఉంది. ఎక్కడో పుట్టి గురుత్వాకర్షణ మార్గంలో ఇక్కడికి చేరే తుంగభద్రమ్మకు వందనాలు తెలుపుదామా..?



తుంగభద్ర నీటితో తీరుతోంది దాహార్తి

ఇది గుడే కాదు.. 'హరిత'మ్మ ఒడి!

శ్రీకృష్ణదేవరాయలు కాలం నాటి శ్రీరంగనాథస్వామి ఆలయం పులివెందులకు తలమానికం. పురపాలికకు బయట నెలకొల్పిన పురాతనకాలం నాటి ఈ ఆలయ కట్టడాలు నేటికీ చెక్కు చెదరకుండా పదిలంగా ఉన్నాయి. ఇక్కడ వెలసిన స్వామి వారిని దర్శించుకునేందుకు మన జిల్లా భక్తులతో పాటు అనంతపురం జిల్లా భక్తులు కూడా తరలివస్తున్నారు. ప్రతి ఏటా ఉత్సవాలు కూడా పెద్దఎత్తున జరుపుతున్నారు. పురాతన కాలం నాటి ఈ ఆలయానికి విచ్చేసే భక్తులను ఇక్కడ ఆరబోసినట్టు ఉండే పచ్చదనం సేదదీరుస్తోంది. చెట్లను సంరక్షిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆలయ పెద్దలు అందిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో సుమారు 2 ఎకరాల్లో నాటిన వందలాది మొక్కలు నేడు క్రమంగా పెరిగి నీడనిస్తున్నాయి. దీంతో అత్యంత సుందర వాతావరణం ఇక్కడ నెలకొంది. వివిధ వ్యాపకాలతో ఆలసిపోయి ప్రశాంతత కోసం తపించే పట్టణవాసులు ఇక్కడి వాతావరణాన్ని ఆస్వాదిస్తూ, ఇది తమకు లభించిన వరమేనంటున్నారు. పట్టణ ప్రజలు ఉదయం, సాయంత్ర వేళల్లో ఈ గుడికి వచ్చి, పూజలు నిర్వహించి, కొంత సమయం ఇక్కడి చెట్ల కింద గడిపి వెళ్తారు.


-పులివెందుల, న్యూస్‌టుడే.



శ్రీకృష్ణదేవరాయలు కాలం నాటి శ్రీరంగనాథస్వామి కోవెల ప్రాంగణంలో పరిఢవిల్లుతున్న పచ్చదనం

దేవత కోరిక మేరకు కోవెల

మీకు తెలుసా?




గంగమ్మ మూలవిరాట్టు... అచ్చవెళ్లె గంగమ్మ ఆలయం

పులివెందుల మండలంలో వెలసిన 'అచ్చవెళ్లి గంగమ్మ'కు ఎంతో పేరు ఉంది. సుమారు 400 ఏళ్ల క్రితం తనకు ఊరి పొలిమేరలో ఆలయం నిర్మించాలని అమ్మవారు ఓ బాలిక ద్వారా కోరారని, దీంతో పెద్దలు అమ్మవారి కోరిక మేరకు ఈ కోవెలను నిర్మించారని ఇక్కడి పెద్దలు చెప్తారు. జిల్లా నుంచే గాక అనంతపురం, నెల్లూరు జిల్లాల నుంచి కూడా భక్తజనం ఇక్కడికి వచ్చి అమ్మవారిని పూజిస్తారు. కొందరు తమ కుటుంబాల్లో జరిగే వివాహ వేడుకల సందర్భంగా మొదటి శుభలేఖను అమ్మవారికి సమర్పించిన తరువాతనే పిలుపులు ప్రారంభిస్తారు. మరికొందరు తమ బిడ్డల పుట్టువెంట్రుకలు కూడా ఇక్కడే సమర్పిస్తారు. 2003లో ఈ గుడి తితిదే పరిధిలోకి వెళ్లింది. దీంతో రూ.8 లక్షల నిధులు, భక్తుల నుంచి అందిన మరో రూ.2 లక్షలకు పైగా వెచ్చించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేశారు. మర్రిబోయిన వంశీయులు ఐదు తరాలుగా ఇక్కడ అర్చకత్వం నిర్వహిస్తున్నారు. భక్తుల సహకారంతో ఆలయ సమీపంలో గదులను నిర్మించారు. ప్రతి ఏడాది మే మాసంలో ఆలయ వార్షికోత్సవం జరుపుతారు. ప్రతి ఆదివారం వందల సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తారు. - అచ్చవెళ్లి (పులివెందుల గ్రామీణ), న్యూస్‌టుడే.

నీటి దాత భూమిరెడ్డి పేరుతో... వెలసిన భూమయ్యగారిపల్లె

పేరులో నేముంది

భూమిరెడ్డి అనే వ్యక్తి పేరుతోనే భూమయ్యగారిపల్లె వెలసింది. ఇక్కడ పూర్వం భూమిరెడ్డి, ఓబుళరెడ్డి అనే ఇద్దరు అన్నదమ్ములు ఉండేవారు. తాగునీటి కోసం వీరు అప్పట్లో బావి తవ్వకం చేపట్టారని పెద్దలు చెప్తారు. దాదాపు 110 అడుగుల వరకు తవ్వకం చేపట్టినా నీరు లభ్యం కాలేదు. చివరికి అన్నదమ్ముల్లో ఒకరైన భూమిరెడ్డి గ్రామం వదలి కాంబల్లెకు వెళ్లారు. ఓబుళరెడ్డి మాత్రం నీటిని ఎలాగైనా బయటకు తేవాలని ఆలోచన చేస్తూ ఓ రాత్రి ఆ బావిలోనే నిద్రించారు. ఈ సమయంలోనే లోపల నీరు గలగలమని ప్రవహిస్తున్న శబ్దం ఆయనకు వినిపించింది. దీంతో ఉదయాన్నే మళ్లీ తవ్వకం చేపట్టారు. అంతే నీరు పుష్కలంగా లభ్యమైంది. అక్కడ నివశిస్తున్నవారి దాహార్తి తీరింది. క్రమంగా ఆ పల్లె విస్తీర్ణం పెరిగింది. నీటిని ఒసగిన భూమిరెడ్డి పేరుతోనే ఈ ప్రాంతాన్ని భూమయ్యగారిపల్లె అని నామకరణం చేశారు. ఇప్పటికీ దీన్ని ఇదే పేరుతోనే పిలుస్తుండడం గమనార్హం. - వేముల, న్యూస్‌టుడే.

భూమయ్యగారిపల్లె ముఖచిత్రం



చలి పులైంది..! మర్కటాలను ఏకం చేసింది..!!

నేటి చిత్రం

చలి గడగడా వణికిస్తోంది. వేకువజామునే బయటకు వెళ్లాలంటే జనం హడలెత్తుతున్నారు. చలి తీవ్రత వల్ల కుమ్మరాంపల్లె వద్ద ఉన్న కోతులు బృందాలుగా హత్తుకొని నిద్రిస్తూ గురువారం ఉదయం 'న్యూస్‌టుడే' కెమెరా కంటికి చిక్కాయి.

- వేంపల్లె, న్యూస్‌టుడే.



చలి తీవ్రత కారణంగా విద్యుత్తు స్తంభంపై హత్తుకొని నిద్రిస్తున్న మర్కటాలు

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకదానొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

బింబా & బిల్లా - అండమాన్‌లో సాహసాలు 2



సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?


కనుక్కోండి!





పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి




స్కూల్ సవాల్

మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకెల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎస్‌వీఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్:
టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం


మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది

– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

శోధించారు.. సాధించారు

ఆర్మీ ర్యాలీ నిర్వహిస్తున్నామని ప్రకటన వెలువడగానే వేల మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎముకలు కొరికే చలిలో బారులు తీరారు. డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్స్ ఇలా ఏ నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసినా.. ఒక్కో ఉద్యోగానికి వేల మంది పోటీపడుతున్నారు. దీంతో నిరుద్యోగులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారు. ఎంత ఉన్నత చదువులు చదివినా కొలువు లభించడం కష్టతరమవుతుంది. ఉద్యోగాల సంఖ్య తక్కువగా ఉండడం, నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్లనే నిరుద్యోగ సమస్య అధికమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. నిరుద్యోగుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు ప్రభుత్వం పెంచాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని డీఆర్‌డీఏ- ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ (ఈజీఎం) ప్రైవేటు, ప్రభుత్వ శాఖల్లో (పరోక్షంగా) ఉద్యోగాల ఎంపికలు నిర్వహిస్తుంది. ఇటీవల జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ (సీహెచ్‌సీ)ల్లో కంటివిభాగంలో ఉద్యోగాలకు అపోలో తరఫున ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన కొందరు అభ్యర్థులను 'న్యూస్‌టుడే' కలువగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వివరాలివి..

- జిల్లాలోని సీహెచ్‌సీలకు ఎంపిక
- వేదికగా నిలిచిన డీఆర్‌డీఏ-ఈజీఎం
- అపోలో తరఫున కంటివిభాగంలో ఉద్యోగాలు



ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను అభినందిస్తున్న డీఆర్‌డీఏ జేడీఎం హరప్రసాద్

కడప, (ఎస్బీఐ కాలనీ) న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, దేశస్థాయిలోని విశ్వవిద్యాలయాల్లో సీటు పొందాలని కాయ, కష్టం చేసి చదివిస్తారు. తీరా.. చదువు పూర్తి అయిన తరువాత కొలువుల దగ్గరికి వచ్చే సరికి విపరీతమైన పోటీని తట్టుకోవడం సాహసంతో కూడుకున్న పనని, ఈ దేశంలో ఉపాధి, ఉద్యోగావకాశాలు లేవని, తల్లిదండ్రులు, నిరుద్యోగులు ఆవేదన చెందుతుంటారు. కానీ.. తరచి చూస్తే ఉపాధికి అనేక మార్గాలు ఉన్నాయని చెప్పవచ్చు. అందరికీ ప్రభుత్వ కొలువు లభించడం కష్టం కావున, ప్రభుత్వమే వివిధ కంపెనీలలో, సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించేలా డీఆర్‌డీఏ-ఈజీఎం వారికి కొన్ని బాధ్యతలు అప్పజెప్పింది. నిరుద్యోగులను గుర్తించడం, వారి నైపుణ్యాల మేరకు ప్రైవేటు, ప్రభుత్వ రంగాల్లో (పరోక్షంగా) ఉద్యోగాలు కల్పించడం వారి విధి. ప్రతి ఏడాది ఈ ప్రక్రియ కొనసాగుతూ వస్తుంది. ఇటీవల డీఆర్‌డీఏ-ఈజీఎం ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు (పట్టణ ప్రాంతాల్లో) ఉద్యోగాలకు అపోలో సంస్థ ద్వారా జాబ్‌మేళా నిర్వహించారు. బయోలజీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు తక్కువన్నాయని, ఉద్యోగం రావడం లేదని నిరుత్సాహపడకుండా.. ప్రభుత్వం కల్పించే ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని స్థిరపడాలని అధికారులు సూచిస్తున్నారు.

ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగం సాధించాలనుకున్నా..



నా పేరు యశస్విని, మాది ఒంటిమిట్ట, నేను తిరుపతిలో ఖగోళశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశాను. చదువుకునే రోజుల్లో ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా ఉండేది. అనుకోని పరిస్థితుల కారణంగా లక్ష్యం చేరుకోలేకపోయాను. మా భర్త విఘ్నేష్‌కుమార్ శర్మ, అత్త, మామల ప్రోత్సాహంతో ఏదైనా మంచి ఉద్యోగం చేయాలని నిర్ణయించుకున్నాను. డీఆర్‌డీఏ వారు సీహెచ్‌సీల్లో ఉద్యోగాలకు అపోలో ద్వారా ఎంపికలు నిర్వహిస్తున్నారని తెలుసుకున్నాను. ఎంపికలకు హాజరై ఉద్యోగం సాధించాను. నిరుద్యోగులు ఉద్యోగం రాలేదని ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా.. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే అందమైన జీవితాలను గడపవచ్చు. నిరుత్సాహపడితే జీవితంలో రాణించడం కష్టమవుతుంది. ప్రభుత్వం మరింత మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి.

- యశస్విని, ఒంటిమిట్ట

రైతు కుటుంబం నుంచి..



నా పేరు వై.సురేష్, మాది రాయచోటి. వెంకటరమణ, సరస్వతి తల్లిదండ్రులు. రైతు పనిచేసుకుని నాన్న, అమ్మ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఎంతో కష్టపడి ఎమ్మెస్సీ మైక్రోబయోలజీ చదివించారు. కుప్పం మెడికల్ కళాశాలలో బ్లడ్ బ్యాంకు ఇన్‌ఛార్జి ఉద్యోగం చేశాను. ప్రభుత్వ ఆధ్వర్యంలో అపోలో ద్వారా జిల్లాలోని సీహెచ్‌సీల్లో ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహిస్తున్నారని తెలిసి, ఎంపికలకు హాజరయ్యాను. ఉద్యోగంలో ఎంపికయ్యాను. తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ మమ్మల్ని ఇంత చదువులు చదివించారు. ఏదైనా రంగంలో ఉద్యోగం సాధించి ప్రజాసేవ చేయాలని లక్ష్యంగా ఉండేది. ఇప్పుడు వైద్య రంగంలో ఉద్యోగం రావడంతో నా లక్ష్యం నెరవేరుతుందని అనుకుంటున్నాను.

- వై.సురేష్, రాయచోటి

మరిన్ని అవకాశాలు కల్పించాలి



నా పేరు ఎం.తిరుపాలయ్య, బీఎస్సీ, బీఈడీ చేశాను. కొద్ది రోజులు 108లో ఉద్యోగం చేశాను. పోలీసు కావాలనేది నా లక్ష్యం. ఇటీవల ఎస్సై రాత పరీక్షల్లో మార్కులు తక్కువగా వచ్చాయి. ఎప్పటికైనా లక్ష్యానికి చేరుకుంటానని అనుకుంటున్నాను. జిల్లాలోని సీహెచ్‌సీలో అపోలో ద్వారా ఉద్యోగానికి ఎంపికవడం సంతోషంగా ఉంది. ఈ ఉద్యోగం ద్వారా మరిన్ని స్కిల్స్ నేర్చుకుని లక్ష్యంను చేరుకుంటానని ఆత్మస్థైర్యం పెరిగింది.

- ఎం.తిరుపాలయ్య, తంబల్లగొంది గ్రామం, అట్లూరు మండలం

3 వేల మందికి ఉపాధి



డీఆర్‌డీఏ-ఈజీఎం ద్వారా జిల్లాలోని నిరుద్యోగులకు వివిధ అంశాల్లో శిక్షణలు అందించి, ఉపాధి అవకాశాలు కల్పించాం. మొత్తం ఇప్పటి వరకు 3 వేల మందికి ఉపాధి కల్పించడం జరిగింది. ప్రస్తుతానికి 2700 మంది ఉద్యోగాలలో కొనసాగుతున్నారు. అపోలో, హెటిరో వంటి కంపెనీలతో సంప్రదింపులు జరిపి ఉద్యోగ ఎంపికలు నిర్వహిస్తున్నాం. అందులో భాగంగానే అపోలో ద్వారా జిల్లాలోని సీహెచ్‌సీల్లో ఉపాధి కల్పించడం జరిగింది. జిల్లాలోని ప్రతి నిరుద్యోగుడి నైపుణ్యానికి అనుగుణంగా ఉద్యోగం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. భవిష్యత్తులో నూతన కార్యక్రమాలు చేయబోతున్నాం. జిల్లాలోని నిరుద్యోగులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

- రామచంద్రారెడ్డి, జిల్లా డీఆర్‌డీఏ పథక సంచాలకులు

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి ఏడాది వివిధ ప్రైవేటు కంపెనీలలో, పరోక్షంగా ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం. ఇటీవల అపోలో ద్వారా జిల్లాలోని సీహెచ్‌సీలో ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహించాం. నిరుద్యోగులకు కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణలు అందిస్తున్నాం. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. చిన్న ఉద్యోగమైనా జీతం చూసుకోకుండా, కొద్ది సంవత్సరాలు నలిబడితే మంచి భవిష్యత్తు ఉంటుంది.

- జిల్లా ఉద్యోగ కల్పన మేనేజరు(జేడీఎం), డీఆర్‌డీఏ, కడప

అవకాశాలను అందిపుచ్చుకోవడమే ఆభరణం



అంధ ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న వికలాంగుల సంక్షేమశాఖ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటేనే అభివృద్ధి ఉంటుందని, మీరు చూపిస్తున్న ప్రతిభ గొప్పదని వికలాంగులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు వాణి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని డీ బ్లాక్‌లో గురువారం లూయీ బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అంధ విద్యార్థులకు డైసీ ప్లేయర్స్ అందించగా ఎనిమిది మంది ప్రతిభ గల్గిన అంధ ఉపాధ్యాయులు, ఉద్యోగులను పూలమాలలు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ.. లూయీ ఎంతో మందిని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి నాంది పలికారన్నారు. ఆయన చూపిన మార్గంతోనే నేడు ఎంతోమంది అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలోఆ శాఖ అధికారులు శివరామకృష్ణారెడ్డి, కల్యాణ్‌కుమార్, అమ్మణమ్మ , శశిధర్, పలు అంధుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజల మనోభావాలను దెబ్బతీయకండి



కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని కలిసిన ఎంపీ అవినాష్‌రెడ్డి

కడప సంక్షేమం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం షెడ్యూలు-13 ప్రకారం వైఎస్ఆర్ కడప జిల్లాలో ఏర్పాటు చేస్తామని చెప్పిన ఉక్కు కర్మాగారాన్ని ఇప్పటి వరకూ ప్రారంభించకపోవటం వల్ల జిల్లావాసుల మనోభావాలు దెబ్బతింటున్నాయని కడప లోక్‌సభ సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డి కేంద్ర ఉక్కు శాఖా మంత్రికి లేఖ రాశారు. రాష్ట్ర విభజన అనంతరం సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఆర్థికపరంగా లాభదాయకం కాదని నివేదిక ఇచ్చిందన్నారు. సెయిల్ నివేదిక వచ్చిన తర్వాత 2016 అక్టోబరులో కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై కేంద్రం కార్యదళాన్ని ఏర్పాటు చేసిందని లేఖలో తెలిపారు. 2017 మార్చి నెలలో చివరిసారిగా కార్యదళ సభ్యుల సమావేశం జరిగినా ఇప్పటి వరకూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కార్యదళం ఇచ్చే నివేదిక ఆధారంగా డిసెంబరు 27న కడప ఉక్కుపై స్పష్టతనిస్తామని చెప్పినా ఆ దిశగా అడుగులు ముందుకుపడలేదని తెలిపారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల పరంగా రాయితీలు ఇస్తే పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తారని పేర్కొన్నారు. కడప అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇనుము ముడిఖనిజం నిక్షేపాలున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకుని విభజన చట్టంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని పేర్కొన్నారు

'అంధ'రూ అధికారులే



ఏడీ ప్రసంగిస్తుండగా ఆహూతులకు టీ అందిస్తున్న చిన్నారులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అభం శుభం తెలియని వికలాంగులు వారు. వారిని అక్కున చేర్చుకుని వారికి విద్యాబుద్ధులు నేర్పించేలా చేసి వారిని ఆలనాపాలనా చేపట్టాల్సిన అధికారులే ఏకంగా వారి చేత టీ కప్పులు అందిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయంలోని డీ బ్లాక్‌లో గురువారం లూయీ బ్రెయిలీ జయంతి వేడుకల సభ వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ వాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆహూతులకు స్వీట్లు, కారాలు, టీ అందించే కార్యక్రమం చేపట్టారు. వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన చిన్నారుల చేత వాటిని పంపిణీ చేయించారు. ఇదంతా ఆ శాఖ అధికారుల సమక్షంలో జరగడం. సాక్షాత్తూ ఏడీ ఆ సంఘటనలు చూస్తూ ఉండటం గమనార్హం.

ఎర్రదొంగలపై ఉక్కుపాదం

- అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో కట్టడి చేస్తాం
- ఓఎస్డీగా బాధ్యతలు చేపట్టిన అద్నన్ నయీం అస్మి



ఎస్పీ బాబూజీకి పుష్పగుచ్ఛాలిస్తున్న ఓఎస్డీ (ఆపరేషన్స్) అద్నన్ నయీం అస్మి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో ఉన్న ఎంతో విలువైన ఎర్రచందనం సంపద అక్రమ రవాణాకు గురికాకుండా పూర్తి స్థాయిలో కట్టడి చేస్తామని జిల్లా ఓఎస్డీ (ఆపరేషన్స్) అద్నన్ నయీం అస్మి అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఓఎస్డీ (ఆపరేషన్స్)గా అద్నన్ నయీం అస్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఎస్పీ బాబూజీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఇక్కడ పని చేస్తున్న ఓఎస్డీ సత్య ఏసుబాబుకు ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ ప్రకాశం జిల్లాకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఓఎస్డీ విలేకరులతో మాట్లాడారు. గతంలో ఇక్కడ పని చేసిన అధికారులు చక్కగా విధులు నిర్వహించారన్నారు. వారి అడుగుజాడల్లో, ఎస్పీ ఆదేశాల మేరకు పని చేస్తానని చెప్పారు. జిల్లాలో సుమారు 70 శాతం మేరకు ఎర్రచందనం విస్తరించి ఉందన్నారు. ప్రస్తుతం ఎర్రచందనం అక్రమ రవాణా పెద్ద సమస్యగా మారిందన్నారు. ఒక్క చెట్టు నరకకుండా గట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ఏఏ ప్రాంతాల నుంచి ఎర్రచందనం ఎక్కువగా అక్రమ రవాణా అవుతుందో ఆ ప్రాంతాలను గుర్తించి అక్కడ కట్టడి చేసి ఒక్క మొద్దు కూడా జిల్లా సరిహద్దులు దాటకుండా కట్టుదిట్టం చేస్తామన్నారు. ఎర్రచందనం అడవుల సంరక్షణ చేస్తున్న పోలీసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశ, దశ నిర్దేశిస్తామని పేర్కొన్నారు. సిబ్బంది సహకారంతో ఎర్రచందనం అక్రమ రవాణాకు కళ్లెం వేస్తామన్నారు. ఓఎస్డీగా కడపకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమర్థంగా పని చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన పోలీసు కార్యాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన డీజీపీని కలిసేందుకు వెళ్లారు.

ఆయన గురించి : ఓఎస్డీ అద్నన్ నయీం అస్మి స్వస్థలం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్. ఆయన ఎంఏ పొలిటికల్ సైన్స్ దిల్లీలో చదివారు. 2013 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినవారు. తొలుత ఆయన గ్రేహౌండ్స్ అసిస్టెంట్ కమాండర్‌గా 2015 సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు పని చేశారు. తరువాత రంపచోడవరంలో ఏఎస్పీగా 2016 జనవరి 4 నుంచి 2018 జనవరి 3 వరకు పని చేశారు. అనంతరం ఓఎస్డీ (ఆపరేషన్స్)గా పదోన్నత్తి కల్పిస్తూ కడపకు బదిలీ చేశారు. ఈయన సతీమణి రంపచోడవరంలో ప్రాంతీయ వైద్యశాలలో స్వచ్ఛందగా వైద్యం అందిస్తున్నారు. అస్మికి వివాదరహితుడిగా పేరుంది.

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయాలని జగన్‌కు వినతి

రాయచోటి, న్యూస్‌టుడే: ఉర్దూ విద్యాభివృద్ధికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్రంలో ఉర్దూ ద్వితీయ భాషగా చట్టబద్ధత కల్పించాలని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఎస్టీయూ మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ సనావుల్లా తెలిపారు. ప్రజా సంకల్ప యాత్రలో ఉన్న ప్రతిపక్ష నేతను గురువారం కలిసి ఉర్దూ విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వినతి పత్రం అందజేశామని చెప్పారు. రాష్ట్రంలో ఉర్దూ రెండవ భాషగా ఉన్నప్పటికీ తగిన ప్రోత్సాహం లభించడం లేదన్నారు. రాష్ట్రంలో ఉర్దూ ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు ప్రత్యేక ఉర్దూ డీఎస్సీని నిర్వహించాలని కోరారు. అన్ని మైనార్టీ తెగలను బీసీ-ఇలో చేర్చాలన్నారు. ఉర్దూ భాషాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని జగన్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రవీంద్రారెడ్డి, శివారెడ్డి, అజిజుర్ రెహమాన్, మనోహర్‌రెడ్డి, గోపీకృష్ణ, రహంతుల్లా, రెడ్డెయ్య, ఖాదర్‌బాషాలు పాల్గొన్నారు.



వైఎస్ జగన్‌కు వినతి పత్రం ఇచ్చిన ఎస్టీయూ రాష్ట్ర కన్వీనర్ సనావుల్లా

విద్యుత్తు కార్మికుల సమ్మెకు మద్దతు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదీ నుంచి కార్మికులు చేస్తున్న సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ (భాకపా) సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రం మొత్తం అంధకారంలోకి వెలుతుందని, అప్పుడు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పులివెందుల ఘటన ప్రజాస్వామ్యానికి చుక్కెదురని అన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా అనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 క్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ. 6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ. 9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవీ – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవీ – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవీ – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖజ్జా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

(SVBC) **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

(భక్తి TV) **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

(జీ తెలుగు) **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

(మా) **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

(GEMINI) **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

(HBO) **ఉదయం:** 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

నువ్వు సాగులో మెలకువలు



నూనె గింజల పంటల్లో నువ్వు ప్రధాన పంట. రబీ సీజన్లో జలవనరుల ఆధారంగా విస్తారంగా సాగు చేసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. విత్తనం ఎంపిక, సాగులో పాటించాల్సిన మెలకువలను ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఇ.అరుణ, జి.కరుణాసాగర్ సూచించారు.

నేలలు: మురుగు నీరు నిలవని తేలికపాటి నేలలు శ్రేష్ఠం. ఆమ్ల, క్షార గుణాలున్న నేలలు సాగుకు అనువు కాదు.

విత్తనం, విత్తే పద్ధతి: ఎకరాకు 2.5 కిలోల విత్తనం కావాలి. విత్తనానికి మూడింతల ఇసుక కలిపి గొర్రుతో వరుసల్లో విత్తుకోవాలి.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రాములు థైరమ్ లేదా కాప్టాన్ లేదా మాంకోజెబ్‌తో విత్తనశుద్ధి చేయాలి.

విత్తే దూరం: వరుసల మధ్య 30 సెం.మీ, మొక్కల మధ్య 10 సెం.మీ. ఉంచి విత్తుకోవాలి.

రకాలు: నల్లగింజ రకాలు గౌరి, మాధవి, వైఎల్ఎం-11, వైఎల్ఎం-17, వైఎల్ఎం-66, తెల్ల గింజ రకాలు రాజేశ్వరి, శ్వేతాతిల్, హిమ.

ఎరువులు: ఎకరాకు 24 కిలోలు నత్రజని (54 కిలోలు యూరియా), 8 కిలోలు భాస్వరం, (50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్), 8 కిలోలు పొటాష్ (14 కిలోలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. నత్రజని సగ భాగం, పూర్తి భాస్వరం, పొటాష్ ఎరువులను ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి. మిగతా సగభాగం నత్రజని ఎరువును విత్తిన నెల రోజులకు కలుపు తీసిన తరువాత వేసుకోవాలి. భాస్వరం ఎరువును సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వాడినప్పుడు అదనంగా కాల్షియం, గంధకం లభించి దిగుబడి పెరుగుతుంది.

నీటి యాజమాన్యం: విత్తిన వెంటనే మొదటి తడిఇవ్వాలి. విత్తిన 35-40రోజుల నుంచి 65-70 రోజుల వరకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి.

కలుపు నివారణ, అంతరకృషి: పెండిమిథాలిన్ ఎకరాకు ఒక లీటరు చొప్పున విత్తిన వెంటనే లేదా మరుసటి రోజు పిచికారి చేయాలి. మొక్కలు మొలిచిన 15 రోజులకు అదనపు మొక్కలను తీసివేయాలి. విత్తిన 20-25 రోజులకు గొర్రుతో అంతరకృషి చేయాలి.

పంట కోత: ఆకులు పసుపు రంగులోకి మారి రాలటం ప్రారంభమైన తరువాత 75 శాతం కాయలు లేత పసుపు వర్ణంలోకి వచ్చినప్పుడు పైరు కోయాలి. కోసిన పంటను కట్టలుగా కట్టి తల్లకిందులుగా పెట్టాలి. 5 లేదా 6 రోజులు ఎండిన తరువాత కట్టెలతో కొట్టి నూర్పిడి చేయాలి. గింజల్లో తేమ తగ్గే వరకు ఎండలో ఆరబెట్టాలి. గోనె సంచుల్లో నిల్వ చేయాలి. సంచులపై మలాథియాన్ పొడి చల్లాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

నీటి వృథాను తక్షణం ఆపాలి

పార్నపల్లె(లింగాల), న్యూస్‌టుడే: కుడికాల్వ హెడ్ రెగ్యులేటర్ రెండు గేట్ల ద్వారా కృష్ణాజలాలు వృథాగా బయటకు వెళుతుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన నెలకొంది. గండికోట-పీబీఆర్ ఎత్తిపోతల పథకాల నుంచి 2017 నవంబరు నుంచి కృష్ణాజలాలను పెంచికల బసిరెడ్డి జలాశయం (పీబీఆర్)లోకి తోడుతున్నారు. ప్రస్తుతం జలాశయంలో 4.989 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాల గేట్లను తాకడంతో గేట్ల సందుల నుంచి భారీగా నీరు బయటకు వెళుతోంది. పీబీఆర్‌లో 3 టీఎంసీలకు మించి జలాలను నిల్వచేసిన దాఖలాలు అంతకుముందు లేవు. నీరు గేట్ల ద్వారా బయటకు వెళుతుండడంతో అధికారులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు. పీబీఆర్ నుంచి కుడికాల్వ ఆయకట్టుకు నెల రోజుల తర్వాత సాగునీటిని విడుదలచేసే అవకాం ఉంది. కళ్ల ముందర నీరు వృథాగా బయటకు పోతుండడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. జలం అమూల్యమైంది. ప్రతి నీటి చుక్కను పదిలంగా దాచుకోవాల్సిన ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వృథాకు తక్షణం అడ్డుకట్ట వేయాల్సి ఉంది. ఈ విషయాన్ని పీబీసీ ఈఈ కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా నీటి వృథాకు అడ్డుకట్ట వేస్తామన్నారు.


హెడ్ రెగ్యులేటర్ గేట్ల నుంచి వృథాగా పోతున్న కృష్ణా నీరు

లంచంపై పోరాటానికి పాదయాత్ర



ఈయన పేరు ఎం.జయచంద్రరాజు. చిత్తూరు జిల్లా నాగలాపురం మండలం రాజులకండ్రిక గ్రామానికి చెందిన ఈయన 2010 మే నెల వరకు పోలీస్‌శాఖలో సబ్‌ఇన్స్‌పెక్టరుగా పని చేశారు. తరువాత రాజీనామా చేశారు. ప్రస్తుతం తమ గ్రామం నుంచి తెలంగాణాలోని బాసర శ్రీ సరస్వతీదేవి అమ్మవారి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. గురువారం రైల్వేకోడూరుకు చేరుకున్నారు. మాట నిలబెట్టుకోవడానికి సత్య హరిశ్చంద్రుడు సర్వం కోల్పోయాడని... అంతటి మహత్తుగలది మనదేశమంటున్నారు. ప్రపంచ దేశాలు మనదేశాన్ని చూసి గర్వపడుతుంటే ఇక్కడి పాలకులు మాత్రం ధర్మాన్ని వీడి అధర్మ ప్రవర్తనవైపు వెళుతున్నారని చెప్పారు. అందుకే దేశం ఇలా ఉందన్నారు. ప్రజలను చైతన్యపరచడానికి సామాజిక కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా లంచంపై పోరాడడానికి తనకు తగిన శక్తిని ప్రసాదించమని అమ్మవారిని వేడుకోవడానికి నడిచి వెళుతున్నట్లు చెప్పారు.

- రైల్వేకోడూరు, న్యూస్‌టుడే

రైల్వేస్టేషన్లో చౌకబియ్యం పట్టివేత

జిల్లా సచివాలయం, నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరం నుంచి అక్రమంగా తరలిపోతున్న చౌక బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు స్వాధీనపరచుకున్నారు. కడప రైల్వేస్టేషన్‌లోని మూడో ఫ్లాట్‌ఫారంపై గుర్తు తెలియని కొంతమంది గురువారం రాత్రి 9.30 గంటలకు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లో బియ్యం బస్తాలను కర్నూలు జిల్లాకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. సుమారు 1300 కిలోల బియ్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పౌర సరఫరాలశాఖ ఎస్వో నాగార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు దాడులు చేసి బియ్యాన్ని పట్టుకున్నారు. అధికారులను చూసి కొంతమంది పరుగులు తీయగా, ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ బియ్యాన్ని వీరు నగరంలో ఇంటింటికీ వెళ్లి సేకరించినట్లు తెలిసింది. కిలో పది రూపాయలు చొప్పున కొనుగోలు చేసి వాటిని ఇతర జిల్లాలకు తరలించి పాలిష్ చేసి మరింత ఎక్కువ ధరకు విక్రయిస్తారు. ఇలాంటి బృందాలు నగరంలో చాలా తిరుగుతున్నాయి. గతంలో విజిలెన్స్ అధికారులు కూడా ఇలా బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై దాడులు చేశారు. ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో సేకరించిన బియ్యాన్ని కర్నూలు జిల్లా డోన్‌కు తరలిస్తుండగా తాము పట్టుకున్నామని బియ్యాన్ని సరోజనీనగర్ డీలర్‌కు అప్పగించామన్నారు.


పట్టుకున్న బియ్యంతో పౌరసరఫరాల అధికారులు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల విచారణ

సిద్దవటం న్యూస్‌టుడే : మండలంలోని మాధవరం-1 గ్రామంలో ఇరువర్గాలపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై గురువారం రాజంపేట డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఆర్డీవో వీరబ్రహ్మం విచారణ చేపట్టారు. సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామంలో వారు పర్యటించారు. ఇరువర్గాల వారిని విచారించారు. స్థానికంగా క్రికెట్ పోటీలు ప్రారంభించిన నేపథ్యంలో స్థానికులు చలపాటి చంద్ర, పుత్తా రాజు మాధవరంలో బ్యానర్లు ఏర్పాటు చేశారని ఎస్సై అరుణ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బ్యానర్లను చించేశారు. మాధవరంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన మునెయ్య, వినోద్ చించేశారనే అనుమానంతో వారిని చలపాటి చంద్ర, పుత్తా రాజు కులం పేరుతో దూషించినట్లు బాధితులు ఫిర్యాదు చేశారన్నారు. ఈవిషయంపై చలపాటి చంద్ర, పుత్తా రాజులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామన్నారు. ఈ వ్యవహారంలోనే తమ కుటుంబ సభ్యులను చంద్ర దూషించారని మాధవరం-1కు చెందిన సుబ్బారెడ్డి అతన్ని ప్రశ్నించారన్నారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య వాగ్వాదం జరగగా దీనిపై చంద్ర అనుచరుడైన మిట్టపల్లె వాస్తవ్యుడు శ్రీనివాసులు జోక్యం చేసుకున్నారు. దీంతో సుబ్బారెడ్డి ఆగ్రహించి కులం పేరుతో దూషించినట్టు బాధితుడు శ్రీనివాసులు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో సుబ్బారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామన్నారు. ఈ రెండింటిపై గురువారం రాజంపేట డీఎస్పీ, ఆర్డీవో మాధవరం-1 గ్రామానికి విచ్చేసి ఇరువురిని, గ్రామపెద్దలను సమగ్రంగా విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు.

వెబ్‌సైట్‌లో సీనియారిటీ జాబితా

కడప విద్య, న్యూస్‌టుడే : జిల్లాలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారుల సీనియారిటీ జాబితాను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కేపీడీఎపీపీఏడీఈవో.ఐఎన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి శైలజ ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు వారి అభ్యంతరాలను జనవరి 5, 6 తేదీలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటలకు స్వీకరించనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు సంబంధిత పత్రాలను, సర్వీస్ రిజిష్టర్ వెంట తీసుకునిరావాలన్నారు. గడువు తరువాత ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించబోమని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే, మేయర్ సహా పలువురిపై కేసు నమోదు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప ఒకటో పట్టణ ఠాణా పరిధిలో గాంధీ విగ్రహం వద్ద అనుమతి లేకుండా నిరసన వ్యక్తం చేసిన పలువురు వైకాపా నాయకులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. పులివెందులలో ఈ నెల 3వతేదీ జరిగిన జన్మభూమి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపీ అవినాష్‌రెడ్డిని అవమాన పరిచారంటూ గాంధీ విగ్రహం వద్ద కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషా, రవీంద్రనాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, కార్పొరేటర్ చల్లా రాజశేఖర్, నిత్యానందరెడ్డితో పాటు పలువురిపై 188, 343 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. 30 పోలీసు యాక్టుకు వ్యతిరేకంగా వ్యవహరించడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

మార్చిలోగా జిల్లాలో కొత్త ఏటీఎంలు ప్రారంభం

ఏపీజీబీ ప్రాంతీయ మేనేజర్ ప్రసాద్ వెల్లడి

వేంపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మార్చిలోగా కొత్త ఏపీజీబీ ఏటీఎంలను ప్రారంభిస్తామని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ వీసీకే ప్రసాద్ తెలిపారు. తమ బ్యాంకుల ఆధ్వర్యంలో ప్రజల నుంచి ఇప్పటివరకు రూ.2 వేల కోట్లను డిపాజిట్లుగా సేకరించినట్టు ఆయన వెల్లడించారు. వేంపల్లెలో గురువారం నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఏపీజీబీ ప్రధానశాఖ, శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు, మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాంతీయ మేనేజర్ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని సింహాద్రిపురం, ముద్దనూరు, ప్రొద్దుటూరులలో మార్చి ఆఖరులోగా కొత్త ఏటీఎంలను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే ప్రొద్దుటూరులోని వైఎంఆర్ కాలనీలో మార్చి 31లోగా కొత్త బ్యాంకు శాఖను ప్రారంభిస్తామని తెలియజేశారు. తమ బ్యాంకుల ద్వారా అన్నివర్గాల వారికి డిసెంబరు ఆఖరు నాటికి రూ. 1315 కోట్లు రుణాలుగా ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించగా రూ.1322 కోట్లు ఇచ్చామని తెలిపారు. ఎఫ్ఆర్‌డీఏ బిల్లుపై అపోహలను విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీనియర్ మేనేజర్ ఎంవీ సుబ్బారెడ్డి, మేనేజర్ మంజులాదేవి, సహాయ మేనేజర్లు నీలావతి, శాంతి ప్రియాంక, శివకుమార్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ముగ్గుల పోటీల విజేతలతో ఏపీజీబీ ప్రాంతీయ మేనేజర్ వీసీకే ప్రసాద్

ముగ్గుల విజేతలకు బహుమతుల పంపిణీ

వేంపల్లెలో గురువారం నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు ఏపీజీబీ ప్రాంతీయ మేనేజర్ ప్రసాద్ బహుమతులను పంపిణీ చేశారు. సీనియర్ల విభాగంలో మాధవి, మల్లేశ్వరి, మౌనిక, జూనియర్ల విభాగంలో అనూష, మహిత, శివమల్లికలు మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ఆర్ఎం బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం.. ఎంతెంత దూరం

- గ్రామసభల్లో హక్కు పత్రాలు ఇవ్వరేంటి
- పట్టాలు పంపిణీ వాయిదాపై లబ్ధిదారుల అసహనం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు పూర్తయినా నేటికీ ఎంతోమందికి సొంత గూడు లేదు. రెక్కల కష్టంతో జీవనం సాగించే బడుగు జీవులు ప్రభుత్వంపైనే ఆశలు పెట్టుకొన్నారు. అందుకే జన్మభూమి కార్యక్రమం వస్తే చాలు జాగా వస్తుందని కొండంత ఆశతో గ్రామసభల చెంతకు పరుగు తీస్తున్నారు. అక్కడికి వెళ్తితే కాసేపు ఆగండి ఇస్తామని అధికారులు చెబుతున్నారు. సమావేశం ముగింపు సమయంలో హడావుడిగా పత్రాలను కొంతమందికి పంపిణీ చేసినట్లు ఫొటోలు తీసుకొంటున్నారు. మిగతావారికి మొండిచెయ్యే చూపుతున్నారు. దీంతో లబ్ధిదారులు తీవ్ర నిర్వేదానికి గురవుతున్నారు.

★ ఒంటిమిట్ట మండలంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని రాబడి శాఖ అధికారులు ఏడాది నుంచి కసరత్తు చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేశారు. ఇప్పటికే గ్రామసభలను నిర్వహించి లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. అభ్యంతరాలను పరిగణలోనకి తీసుకొన్నారు. మండల పరిధిలోని మృకుండాశ్రమం సమీపంలో ఖాళీగా ఉన్న భూమిని ఎంపిక చేశారు. తొలుత ఒక్కొక్కరికి రెండు సెంట్లు ఇవ్వాలని నిర్ణయించారు. తర్వాత ఒకటిన్నర సెంటుకు పరిమితం చేశారు. ఇప్పటికే మూడు, నాలుగు దఫాలుగా పంపిణీ ముహూర్తాన్ని మార్పు చేస్తూ వచ్చారు. జన్మభూమిలో ఇస్తారని తాజాగా సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో పేదల్లో ఆశలు చిగురించాయి. బుధవారం పులివెందులలో ముఖ్యమంత్రి చేతులమీదుగా ఇస్తారని, అక్కడికి రావాలని కబురు పంపించారు. పేదలు గంపెడు ఆశతో అక్కడికి వెళ్లారు. ఈరోజు వీలు కాదని గ్రామసభల్లో అధికారిక పట్టాల పత్రాలను అందజేస్తామని నమ్మించారు. మండలంలో 223 మందికి మంజూరు చేశారు. వీరిలో కొత్తమాధవరం పంచాయతీలో 66 మందిని ఎంపిక చేశారు. వీరందరికీ ఇంటి స్థలాలు ఇచ్చేందుకు అనుమతిచ్చారు. గురువారం జన్మభూమి సమావేశం జరుగుతుందని తెలిసి పేదలు తమ పనులను పక్కనపెట్టి గ్రామసభకు వచ్చారు. అధికారుల ప్రసంగాలు ముగిసినా తరువాత అయిదుగురికి అందజేశారు. మాకెందుకు ఇవ్వరని మిగతా వారంతా గట్టిగా ప్రశ్నించారు. భోజనం చేసి రండి. మధ్యాహ్నం ఇస్తామని చెప్పడంతో ఇంటికెళ్లి తిరిగి మళ్లీ వచ్చారు. తొలుత ఇచ్చిన వారి నుంచి పట్టాలను మళ్లీ వెనక్కి తీసుకొన్నారు. ఇదేమని అడిగితే సంతకాలు చేసి తర్వాత అందజేస్తామని తెలిపారు. చాలా ఏళ్లుగా ఎదురుచూసిన తర్వాత పట్టాలు చేతికి అందుతాయని ఆశించిన వారికి నిర్వేదమే మిగిలింది. చేసేదేం లేక వచ్చిన వారంతా నిరాశతో ఇంటిముఖం పట్టారు.


పేదలకు ఇచ్చేందుకు ఎంపిక చేసిన స్థలం

★ కొండమాచుపల్లి పంచాయతీలో 27 మందికి స్థలాలు మంజూరు చేశారు. వారిలో గురువారం మధ్యాహ్నం భోజనానికి ముందు ఇద్దరికి మాత్రమే పట్టాలు అందించారు. మిగిలిన 25 మందికి కూడా ఇస్తామని లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. వీరందరికీ మధ్యాహ్నం తర్వాత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ముందస్తుగా సమాచారం ఇవ్వడంతో వారంతా గ్రామసభ వద్దకు పరుగు తీశారు. ఏమైందోగానీ పంపిణీ చేయకుండానే వాయిదా వేశారు. ఇందులో కొంతమంది నాయకులు తెరవెనుక నుంచి మంత్రాంగం నడిపినట్లు తెలిసింది. రాజకీయ జోక్యంతో పత్రాలు ఇవ్వకుండా నిలిపివేశారని ప్రచారం జరుగుతోంది. పేదలను పిలిచి అవమానించారని అక్కడే ఉన్న ఒకరిద్దరు నేతలు అధికారుల తీరును గట్టిగా ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. కొత్తమాధవరం, కొండమాచుపల్లిలో ఎక్కువగా చేనేత కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. మగ్గంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కనీసం మూడు సెంట్లు ఇస్తే మగ్గం, రాట్నం పనులను సవ్యంగా చేసుకోవచ్చు. ఒకటిన్నర సెంటు ఇవ్వడమేంటని పెదవివిరిచారు.

డబ్బులు వసూళ్లు?

మండలంలో 223 మందికి ఇంటి స్థలాలు ఇవ్వాలని నిర్ణయించారు. కొంతమంది మధ్యవర్తులు దీన్ని అక్రమ సంపాదనకు అవకాశంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు యత్నిస్తున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.2 వేల నుంచి రూ.4 వేలు ఇవ్వాలని ఇప్పటికే ఒత్తిడి చేసినట్లు తెలిసింది. డబ్బు ఇవ్వకుంటే పట్టాను రద్దు చేయించి ఇతరులకు పంపిణీ చేయిస్తామని పరోక్షంగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. రెక్కల కష్టంతో బతకడమే కష్టంగా ఉంటే లంచం ఎలాగివ్వాలని పేదలు ప్రశ్నిస్తున్నారు.

ఎవరికీ పైసా ఇవ్వొద్దు

నిబంధనలను అనుసరించి పేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేస్తున్నాం. ఎవరైనా డబ్బులు అడిగితే లబ్ధిదారులు పైసా ఇవ్వొద్దు. ఎక్కడైనా అక్రమంగా వసూలు చేస్తుంటే మా దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇందులో ఎవరున్నా ఉపేక్షించం. జన్మభూమిలో పట్టాలు ఇస్తే కొంత గందరగోళంగా ఉంటుంది. అందుకే ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంపిణీ చేస్తాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన పన్లేదు.

- వి.వీరబ్రహ్మం, ఆర్డీవో, రాజంపేట



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?

Writer: ANS Sankara Rao, Subject Expert



States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2} nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{\pi M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of CO_2 = 30.98°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

Z = 1. $Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume, T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2 H_2O_2 \rightarrow 2 H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O_2}$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2 N_2$

$N_1 = \frac{V_2 N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: Δ G° = –2.303 RTlog K_c

= –2.303 × 8.314 × 300 × log 10

= –2.303 × 8.314 × 300 × 1 = –5.744 K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\,CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\,H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

= [3 × (–393) + 81] – [9.7 + 3(–110)]

= –778 K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2 (g) + 3\,H_2 (g) \rightleftharpoons 2\,NH_3 (g)$

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3 (s) \rightleftharpoons CaO (s) + CO_2 (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HCl aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H^+]

pH = –log [5×10^{-2}] = –[log 5 + log 10^{-2}]

= –[0.6990 – 2] = 1.3010

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7} (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH = –log[OH^-]= –log[1.1×10^{-7}] = 6.96

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

pOH = –log[OH^-] = –log[10^{-1}] = –(–1) = 1

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration

pH = –log [H^+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS

REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

సత్తా చాటితే మీరే జవాన్


ఆర్మీ ఎంపికల్లో సత్తాచాటాలని అభ్యర్థులకు సూచిస్తున్నా జేసీ-2 శివారెడ్డి

- కడపలో ఆర్మీ ఎంపికలు జరగడం అభ్యర్థులకు వరం
- జిల్లా సైనిక నియామక ర్యాలీలో జేసీ-2 శివారెడ్డి
- రెండో రోజు కడప, చిత్తూరు జిల్లాల అభ్యర్థులకు పోటీలు
- 4560 మంది ఎంపికలకు హాజరు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న సైనిక నియామక ర్యాలీలో గురువారం కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన అభ్యర్థులు సోల్జర్ జనరల్ డ్యూటీ ఉద్యోగాలకు పోటీపడ్డారు. ఆన్‌లైన్‌లో ఈ రెండు జిల్లాల నుంచి 5082 మంది దరఖాస్తు చేసుకోగా.. 4560 మంది హాజరయ్యారు. 522 మంది ఆర్మీ ఎంపికలకు రెండవ రోజు గైర్హాజరయ్యారు. రెండవ రోజు జరిగిన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఎంత మంది అర్హత సాధించారనే విషయాన్ని ఆర్మీ అధికారులు గోప్యంగా ఉంచారు. అర్ధరాత్రి నుంచే ఎంపికలు ప్రారంభం అయ్యాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా ముందుగా మున్సిపల్ ఉర్దూ పాఠశాలలో బస ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఎంపికలకు వారిని కడప మున్సిపల్ స్టేడియం వద్దకు పంపిస్తున్నారు. ఎత్తు, బరువు, ఛాతి కొలతలను చూసిన తర్వాత అభ్యర్థులకు పరుగు పందెంకు పంపిస్తున్నారు. ఒక్కోసారి పరుగు పందెంకు 300 మంది ట్రాక్‌లోకి వస్తుండగా.. అందులో సుమారు 30 నుంచి 35 మంది మాత్రమే అర్హత సాధిస్తున్నారు. అనంతరం వారికి పుల్‌అప్స్, 9 అడుగుల కందకం దూకుట, జిగ్‌జాగ్ బ్యాలెన్సింగ్ నడక తదితర పరీక్షలను నిర్వహిస్తున్నారు. అందులో సత్తాచాటిన వారికి ఆర్మీ అధికారులు సూచించిన మేర మార్కులను వేస్తున్నారు.

● రెండవ రోజు జరిగిన సైనిక నియామక ర్యాలీని పరిశీలించేందుకు జేసీ-2 శివారెడ్డి, స్టెప్ సీఈవో మమత, జిల్లా సైనిక సంక్షేమాధికారి డాక్టర్ ఎం.రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు సైనిక నియామక ర్యాలీని పర్యవేక్షించారు. అభ్యర్థులను ఉద్దేశించి జేసీ-2 శివారెడ్డి మాట్లాడుతూ... ఆర్మీ ఎంపికలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయన్నారు. సత్తాచాటిన వారే ఎంపిక అవుతారని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని అభ్యర్థులకు సూచించారు. కడపలో ఆర్మీ ఎంపికలు జరుగుతుండడం జిల్లావాసులు చేసుకున్న అదృష్టమన్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లావాసులు ఎక్కువ మంది ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి డా.ఎం.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కడపలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించాలని జిల్లా కలెక్టరు గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ సంస్థను కోరడం జరిగిందన్నారు. కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలకు చెందిన అభ్యర్థులకు సోల్జర్ జనరల్ డ్యూటి, సోల్జర్ టెక్నికల్, సోల్జర్ ట్రేడ్స్‌మెన్ ఉద్యోగాలకు ఎంపికలను చేపట్టడం జరుగుతోందన్నారు. కలెక్టరు ఆదేశాల మేరకు కడప జిల్లా అభ్యర్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కడప నుంచి ఎక్కువ మంది ఆర్మీకి ఎంపికై సత్తాచాటాలని ఆయన కోరారు. స్టెప్ సీఈవో మమత కడప జిల్లాకు చెందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పరుగు పందెంలో చతికిలబడుతున్న అభ్యర్థులు

1.6 కిలోమీటర్లు... 5.30 సెకన్ల సమయం అంటే.. ప్రతి నిమిషానికి 291 మీటర్లు పరుగు తీయాల్సి వస్తోంది. మొత్తం మీద ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పరుగు పందెంలో పోటీపడలేక చాలామంది అభ్యర్థులు నిరుత్సాహంగా వెనుదిరుగుతున్నారు. సత్తాలేని వారు ఒక కిలోమీటరు పరిగెత్తేలోపు పరుగుపందెం నుంచి వెనుదిరుగుతున్నారు. పరుగుపందెంలో 10 నుంచి 15 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధిస్తున్నారు. మొత్తం మీద పరుగు పందెంలో అభ్యర్థులు సత్తాచాటలేకపోతున్నారు. చాలా మంది అభ్యర్థులు పరుగెత్తలేక స్పృహ కోల్పోతున్నారు. అలాంటి వారికి తక్షణమే 108 వాహనంలో వైద్యసేవలను అందిస్తున్నారు. గురువారం జరిగిన ఎంపికల్లో కూడా పలువురు అభ్యర్థులు స్పృహ కోల్పోయారు.

మీడియాకు తప్పని ఇబ్బందులు

జిల్లా సైనిక నియామక ర్యాలీ కవరేజ్ చేసుకోవచ్చని కల్నల్ కలాండే తెలిపారు. అయితే కొంతమంది ఆర్మీ సిబ్బంది అడుగడుగునా మీడియాకు ఇబ్బందులు సృష్టిస్తున్నారు. ప్రతిరోజూ కల్నల్ అనుమతి తీసుకునే కవరేజ్ చేయాలంటూ చెబుతున్నారు. కల్నల్ అనుమతి లేకుండా వెళ్లవద్దంటున్నారు. దీంతో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అధికారులు కలగజేసుకుని మీడియా సోదరులకు కవరేజ్ చేసుకునేందుకు పాస్‌లు మంజూరు చేసేలా చూడాల్సి ఉంది.


విజయమే లక్ష్యంగా పరుగు తీస్తున్న అభ్యర్థులు


జిగ్‌జాగ్ వాక్ చేస్తున్న అభ్యర్థులు

వైకాపా నేతలది ఓర్వలేనితనం


మంత్రి ఆదినారాయణరెడ్డి, వైకాపా నేతల మధ్య వాగ్వాదం

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: 'వైకాపా నేతలకు ఏమీ చేతకాదు.. అవ్వ ..బువ్వకాదు..మీ ధర్నాలు, బోడీ అరుపులు చెల్లవు. ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేక పోవడం.. తెదేపాకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనని సభలను చెడగొట్టాలనుకోవడం తగద'ని రాష్ట్ర గిడ్డంగులు, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి సి.ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు పురపాలిక పరిధిలోని శ్రీరాముల పేట కాన్పుల ఆసుపత్రి ఆవరణలో గురువారం 11, 12వ వార్డులకు చెందిన 'జన్మభూమి-మా ఊరు' సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఆదినారాయణరెడ్డి హాజరయ్యారు. మంత్రి ప్రసంగం ముగిసే సమయంలో వైకాపా నాయకురాలు, మాజీ కౌన్సిలరు గరిశపాటి లక్ష్మీదేవి ప్రొద్దుటూరు తాగునీటి, చేనేత పింఛన్ల సమస్యలపై మంత్రిని ప్రశ్నించారు. 'మైలవరం జలాశయం నుంచి నీరు తెప్పిస్తాం, చేనేత పింఛన్లు ఇస్తున్నామని, చిన్న విషయాన్ని రాద్ధాంతం చేయొద్ద'ని వారు ఆమెకు చెప్పారు. దీనిపై ఆమె ససేమిరా అనడంతో మహిళా కానిస్టేబుల్ వచ్చి ఆమెను బయటికి నెట్టివేశారు. ఆ తరువాత వైకాపా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు షేక్షావలి సభలోకి వచ్చి గృహనిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులతో డిపాజిట్ రూ.50 వేలు, రూ. లక్ష కట్టించుకోవడం అన్యాయమని, ఇళ్లు నిర్మించుకోవడానికి ఎవరూ ముందుకు రావటంలేదని మంత్రి ఆది దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి ఆది పక్కనే ఉన్న తెదేపా నియోజక వర్గ బాధ్యుడు వరదరాజులురెడ్డి జోక్యం చేసుకుంటూ 4 వేల మంది ఇళ్లు నిర్మించుకోవడానికి అంగీకరించారని తెలిపారు. సభలోకి వచ్చి అనవసరమైన పేలాపన చేయడం తగదన్నారు. నీకు ఇష్టం లేకపోతే కట్టించుకోవద్దని వరదరాజులురెడ్డి సూచించారు. అయినా షేక్షావలి కేకలు వేస్తుండటంతో పోలీసులు ఆయన్ను బయటకు తోసుకెళ్లారు. వైకాపా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి బావమరిది బంగారురెడ్డి, కౌన్సిల్ విపక్షనేత మురళీధర్‌రెడ్డి జోక్యం చేసుకుని సభలోకి దూసుకొచ్చారు. అర్హులైన పేదల ఇళ్ల విషయమై అడిగితే పోలీసులతో బయటికి నెట్టివేయిస్తారా అంటూ మంత్రిని నిలదీశారు. 'సీఎం చంద్రబాబునాయుడు పేదలకు 3సెంట్ల స్థలంలో ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఇప్పుడు బ్యాంకుల్లో వడ్డీలకు రుణాలిప్పించి, డిపాజిట్ రూపంలో పేదలతో రూ.లక్షలు కట్టించుకుని ఇళ్లు నిర్మిస్తామడం ఉచితమ'ంటారా అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం వ్యాపారం చేస్తోందని ఆరోపించారు. దీనిపై మంత్రి ఆది జోక్యం చేసుకుంటూ గృహ నిర్మాణ పథకం గురించి మీకు తెలియదు. దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో కంటే ఈ ప్రభుత్వంలోనే గృహ లబ్ధిదారుడికి ప్రయోజనం అధికంగా ఉందన్నారు. తామే ఉచితంగా ఇస్తున్నామన్నారు. మీకు అవగాహన లేదు. గృహనిర్మాణ శాఖ పీడీ రాజశేఖర్‌తో జీ+3 గృహ నిర్మాణ పథకం విధి, విధానాలను మంత్రి చెప్పించారు. తాగేనీళ్లల్లో బురద కాళ్లు కడిగే రకం మీరు..బాగ జరుగుతున్న సభను జరగనీయకుండా చేయాలని వచ్చారు. మీరెంత చేసినా ప్రజలకు తాము మేలే చేస్తామన్నారు. అర్బన్ సీఐ సదాశివయ్య, ఎస్.ఐ. కృష్ణంరాజునాయక్, పోలీసులు వచ్చి వారిని బయటికి లాకెళ్లారు. దీంతో అంతవరకు ఉద్రిక్తంగా ఉన్న సభ చల్లబడింది.

పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలను, అలాగే రెండు విడతల డీఏలను వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 పీఆర్సీ బకాయిలు, రెండు విడతల డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2018 పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నల్లబల్లి శ్రీనివాసులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.రవీంద్ర, హెచ్‌సీ శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ వి. సురేష్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు జయమ్మ, రామతులశమ్మ, శ్యామలాదేవి, సూర్యుడునాయక్, లక్ష్మీపతి, రామాంజినేయులు, జయరాములు, వెంకటకృష్ణయ్య, కృష్ణమూర్తినాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెటరన్ క్రికెట్ పోటీల్లో కడప జట్టు విజయం


మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుతో భరత్‌రెడ్డి

కడప క్రీడలు, న్యూస్‌టుడే: గోవా రాష్ట్రంలో జరుగుతున్న వాస్కో వెటరన్ క్రికెట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించిన కడప జట్టు విజయం సాధించింది. వాస్కో క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో గురువారం నిర్వహించిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న గోవా రాష్ట్రానికి చెందిన పాండా వెటరన్ నిర్ణీత 20 ఓవర్లలో 114 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కడప బౌలర్లు భరత్‌రెడ్డి ఐదు వికెట్లు తీసి ప్రత్యర్థిని కుప్పకూల్చాడు. జట్టులో అశ్విన్ రెండు వికెట్లు, రమేష్ రెండు వికెట్లు తీశారు. అనంతరం 115 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కడప మాస్టర్స్ జట్టు ఘన విజయం సాధించింది. జట్టులో బ్యాట్స్‌మెన్లు శ్రీకాంత్ 37 పరుగులు, రమేష్ 35 పరుగులు, మునికుమార్‌రెడ్డి 15 పరుగులు, మహేంద్ర 13 పరుగులు చేసి జట్టు విజయానికి బాటలు వేశారు. జట్టులో ఐదు వికెట్లు తీసిన కడప బౌలర్లు భరత్‌రెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బద్వేలు

6వతేదీన రైతు సదస్సు

బద్వేలు గ్రామీణ: బద్వేలులో బిజివేముల వీరారెడ్డి వ్యవసాయ కళాశాల ఆవరణలో ఈనెల 6వ తేదీన కళాశాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ గిడ్డారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కె. రాజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ, శాస్త్రవేత్తలు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ

మైదుకూరు, న్యూస్‌టుడే : కుట్టు శిక్షణ పొందిన ముస్లిం మైనార్టీ మహిళలకు గురువారం మైదుకూరులోని బాలాజీనగర్‌లో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ముబీన్ మహిళా మండలి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వంద మంది మహిళలకు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నౌమాన్, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ పంపిణీ చేశారు. మరో 300 మందికి కుట్టులో శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లను అందజేయాలని మైనార్టీ కార్పొరేషన్ అధికారులను పుట్టా కోరారు.

మరుగుదొడ్లను ఉపయోగించండి



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు వీరజయలక్ష్మి

గోపవరం, న్యూస్‌టుడే: మరుగుదొడ్లను నిర్మించుకున్న వారు వాటిని ఉపయోగించుకోవాలని కాలువపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీరజయలక్ష్మి తెలిపారు. గురువారం పాఠశాల విద్యార్థులతో కలిసి కాలువపల్లె పంచాయతీలోని పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ రవాణా అడ్డుకోవడం బాధ్యత



ప్రసంగిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీఆర్వో దుర్గారాంప్రసాద్

వనిపెంట(మైదుకూరు), న్యూస్‌టుడే : ఎర్రచందనం వృక్ష సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎర్రచందనం అక్రమరవాణా నిరోధక కార్యదళం డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు సహకరించినప్పుడే పూర్తిస్థాయిలో నిరోధించవచ్చన్నారు. గురువారం మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె సుగాలితండాలో ఎర్రచందనం అక్రమ రవాణాతో తలెత్తే పరిణామాలపై అవగాహన కల్పించారు. లఘుచిత్రం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసే ప్రయత్నం చేశారు. డీఆర్వో మాట్లాడుతూ వందలాది మంది స్మగ్లర్లను అరెస్టు చేసి ఎర్రచందనం అక్రమరవాణాను అడ్డుకుంటున్నామన్నారు. వృక్షాలను నరకకుండానే అడ్డుకట్ట వేసేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఎక్కడైనా ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిస్తే 180042500425 నంబరు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. డీఆర్వో కె.దుర్గారాంప్రసాద్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఎస్.పాపారావు, సుబ్రహ్మణ్యం, రమేష్ పాల్గొన్నారు.

బద్వేలులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిరప	30
బెండకాయలు	24
కాకరకాయలు	36
మటిక్కాయలు	30
క్యాబేజీ	30
క్యారెట్	50
దొండకాయలు	30
చిక్కుడు	40
ఉర్లగడ్డ	30
బీరకాయలు	32
ఉల్లిపాయలు	50
వంకాయలు	24
బీట్‌రూట్	80
బంగాళదుంప	20
క్యాలీఫ్లవర్	50
అల్లం	50
కాకరకాయలు	32

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	400
చికెన్	120
100 గుడ్లు	400
డజను గుడ్లు	52
చేపలు	100

తెరపై ఈనాడు

శేఖర్ : ఒక్క క్షణం
కేజీఎన్ :హలో
నౌషాద్ : ఎంసీఏ(మిడిల్ క్లాస్‌అబ్బాయి)
పోరుమామిళ్ళ : శ్రీదేశాయి : ఎంసీఏ,
వెంకటేశ్వరా : హలో

చంద్రన్న బీమా.. పేదలకు వరం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బద్వేలు మండలంలోని అనంతరాజుపురం పంచాయతీలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు రైతులు బద్వేలు పెద్ద చెరువుకు బ్రహ్మంసాగర్ నీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, ప్రత్యేక అధికారి మురహరి రెడ్డి, సర్పంచు కుప్పాల రమణమ్మ, ఎంపీటీసీ జయరాములు, తహసీల్దారు మాధవ కృష్ణారెడ్డి, వెలుగు ఏపీఎం సుబ్బారెడ్డి, వైద్యాధికారి చంద్రహాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు: జిల్లాలో వృద్ధాప్య, వితంతు పింఛన్లకు సంబంధించి కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని, దీనిపై అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జయరాములు కోరారు. గురువారం మాడపూరులో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు మంజూరయ్యాయన్నారు. సర్పంచి యల్లయ్య ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దారు రాంభూపాల్‌రెడ్డి, ఎంపీడీవో రెడ్డయ్యనాయుడు గ్రామంలో జన్మభూమి కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి, పలువురు తెదేపా నాయకులు, మండలాధికారులు పాల్గొన్నారు.

గోపవరం: ప్రతిఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి బాటపట్టాలని జన్మభూమి - మా ఊరు రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మి తెలిపారు. గురువారం మండల పరిధిలోని రాచాయపేట పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పంచాయితీకి మంజూరైన నూతన రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. సమావేశంలో ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, నోడల్ అధికారి పద్మజ, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఏపీవో, ఏపీఎం, ఏవో, ఎంఈవో, పిఆర్ ఏఈ, డబ్ల్యు ఏఈ, నీటి పారుదల శాఖ ఏఈలతోపాటు అన్ని శాఖల మండలస్థాయి అధికారులు, సర్పంచులు వెంకటసుబ్బయ్య, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన: గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరించడమే జన్మభూమి మాఊరు లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి మద్దిలేటి తెలిపారు. గురువారం కోడిగుడ్లపాడు, ఆకులనారాయణపల్లె గ్రామాలోల జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఆకుల నారాయణపల్లె కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఏ జయరాములు పాల్గొన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెన్నుపల్లె (కలసపాడు): ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్ తెలిపారు. మండలంలోని చెన్నుపల్లె, రాజుపాళెంలో గురువారం సర్పంచులు డి.ఓబయ్య, పి.అమరావతి ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్, ఎంపీడీవో బి.మైథిలి, తహసీల్దారు రాజేంద్ర, ఏపీఎం గంగార్జున 96 మందికి చంద్రన్న బీమా ఉపకార వేతనాలు, 59 డ్వాక్రా సంఘాలకు రూ. 8.44 లక్షల వడ్డీలేని రుణాల పత్రాలు, 13 మందికి కొత్త బియ్యం పత్రాలు పంపిణీ చేశారు. వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, పశువైద్యాధికారి సి.చెన్నారెడ్డి ఉచిత వైద్య, పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేసి సేవలు అందించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ జాన్‌వెస్లీ, ఏపీవో గంగయ్య, వివిధశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

బద్వేలు: చంద్రన్న బీమా పేదలకు వరంలాంటిదని బద్వేలు పురపాలిక ఛైర్మన్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. స్థానిక ఫాతిమా పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన జన్మభూమి మాఊరు గ్రామసభల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మరుగుదొడ్ల విషయంలో అధికారులు కొలతల విషయంలో సడలింపులివ్వాలని కోరారు. అనంతరం విజయమ్మ గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం 9వ వార్డు కౌన్సిలర్, మున్ని, ఛైర్మన్ పార్థసారథి, విజయమ్మ చంద్రన్న బీమా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఈఈ సూర్యప్రకాష్, తెదేపా నాయకులు, మహమ్మద్, మునిరెడ్డి, కేవి సబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బి.కోడూరు (బద్వేలు గ్రామీణ): బి.కోడూరు మండలంలోని ప్రభలవీడు గ్రామంలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి. పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేసే కార్యక్రమాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. అనంతరం బియ్యం పత్రాలను, చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజలకు పంపిణీ చేశారు. జడ్పీటీసీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం వల్ల ప్రజలకు ఏమాత్రం మేలు జరగడం లేదని, గత జన్మభూమి సమావేశాల్లో ఇచ్చిన సమస్యలపై ఇంతవరకు పరిష్కారం చూపలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లన్న, తహసీల్దారు దుగ్గిరెడ్డి, ఏవో చంద్రమోహన్‌రెడ్డి, వైద్యాధికారి ప్రశాంతి, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



కలసపాడు: చంద్రన్న బీమా ఉపకార వేతనాల పత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు



చంద్రన్న బీమా పత్రాన్ని లబ్ధిదారుడికి అందజేస్తున్న విజయమ్మ తదితరులు

జన్మభూమి గ్రామసభలు



అట్లూరు: సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయరాములు



గోపవరం: జన్మభూమి-మాఊరు సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి



కాశినాయన: రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న ప్రత్యేక అదికారి మద్దిలేటి ఎంపీడీవో సుజన్‌కుమార్



బి.కోడూరు (బద్వేలు గ్రామీణ):సమావేశంలో మాట్లాడుతున్న బి.కోడూరు ఎంపీపీ బి పద్మావతి

స్వచ్ఛత సాధిద్దాం



ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థుల ర్యాలీ

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి తెలిపారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇల్లు, కళాశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు మహబూబ్‌బాషా, వేంకటేశ్వరప్రసాదు, రవీంద్రబాబు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత పై ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి గాంధీ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో..

బద్వేలు

అత్యవసర సేవల కోసం 108

గోడపత్రాల ఆవిష్కరణ

పోరుమామిళ్ల: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఈనెల 7వతేదీన ధవళేశ్వరం నుంచి చేపట్టే పాదయాత్రకు సంబంధించిన గోడపత్రాలను మాజీ ఎమ్మెల్యే కమలమ్మ గురువారం విడుదల చేశారు. ఆమె స్వగృహంలో గోడపత్రాలను ఆవిష్కరించారు. పోలవరం పనులు వెంటనే పూర్తిచేయాలని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఈ పాదయాత్రను చేపడతారని ఆమె తెలిపారు. పీసీసీ కార్యదర్శి ప్రభాకర్, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కమల్‌ప్రభాస్, పాల్గొన్నారు.

పాడైన గొట్టపుబావి

సమస్య: సుంకేసంపల్లెలో గొట్టపుబావి మరమ్మతులకు గురైంది. తాగునీటి కోసం గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఈ గొట్టపుబావికి మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకోండి. **- గుర్రయ్య, సుంకేసంపల్లె**



జవాబు: నీటి సమస్యలేకుండా చర్యలు తీసుకుంటాం. పాడైన గొట్టపుబావిని వినియోగంలోకి తీసుకువస్తాం.

- రాము, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పోరుమామిళ్ల.

రహదారి పక్కన తుమ్మచెట్లు

సమస్య: మండలంలోని కొత్రపాటిపల్లె నుంచి సిద్దనకిచ్చాయపల్లెకు వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా తుమ్మచెట్లున్నాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- రామసుబ్బయ్య, కొత్రపాటిపల్లె.



జవాబు: రహదారికి ఇరువైపులా తుమ్మచెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. ఆ గ్రామ పంచాయతీ సర్పంచికి సమస్యను తెలియజేస్తాం.

- రామకృష్ణయ్య, ఎంపీడీవో, పోరుమామిళ్ల.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' అవకాశం కల్పిస్తోంది. మీ చుట్టుపక్కలవారు, మీరు ఎదుర్కొంటున్న సమస్యను ఫొటో తీసి అక్కడి పరిస్థితి, ఎంతమంది ఆ సమస్యతో బాధపడుతున్నారు, దానికి పరిష్కారం ఏమిటి? క్లుప్తంగా రాసి మీ పేరుతో సహా వాట్సప్‌లో పంపండి. మీ సమస్యను అధికారుల దృష్టికి వెళ్లేలా చూస్తాం. -న్యూస్‌టుడే, పోరుమామిళ్ల

వాట్సప్ నెంబర్లు : బద్వేలు : 8008573492, బద్వేలు గ్రామీణ : 8008573493, గోపవరం : 9177505508, కలసపాడు : 8008573496 కాశినాయన : 9490252593, అట్లూరు : 8008573494, పోరుమామిళ్ల : 8008573497

ర్యాంపు ఏర్పాటు చేయాలి

సమస్య: మండలంలోని పుల్లివీడు ప్రాథమికోన్నత పాఠశాల భవనానికి ర్యాంపు నాసికరంగా కట్టడంతో ఇనుప చువ్వలు తేలాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- రమణయ్య, విద్యార్థిని తండ్రి, పుల్లివీడు.



జవాబు: ర్యాంపు ఏర్పాటు చేస్తే సమస్య తొలగిపోతుంది. పాఠశాల నిధులతో ర్యాంపు ఏర్పాటు చేయిస్తాం.

- రఘురాములరెడ్డి, ఎంఈవో, పోరుమామిళ్ల.

రహదారిపైనే వర్షపు నీరు

సమస్య: ముసల్‌రెడ్డిపల్లెలో రహదారిపైనే వర్షపు నీరు నిలుస్తోంది. ఈ నీరు నెలల తరబడి రహదారిపైనే ఉంటోంది. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దోమలవ్యాప్తి అధికంగా ఉంటుంది. నిల్వనీరు లేకుండా చర్యలు తీసుకోండి. **- రవికుమార్, ముసల్‌రెడ్డిపల్లె**



జవాబు: రహదారిపై నిల్వనీరు లేకుండా చర్యలు తీసుకుంటాం. సిమెంట్ రహదారి నిర్మాణ సమయంలో సరిగాలేక పోవడం వల్లే నిల్వనీరు చేరుతోంది.

- ముజఫర్ రహీం, ఈవోపీఆర్డీ

డిస్ట్రిబ్యూటరీ కాల్వకు మరమ్మతులు



అక్రమంగా తవ్విన కాల్వను యంత్రంతో పూడ్చిస్తున్న అధికారులు



గతంలో డిస్ట్రిబ్యూటరీ కాల్వను ధ్వంసం చేసి నీటి మళ్లింపు

స్పందనకు వందనం

మహానందిపల్లె (కలసపాడు), న్యూస్‌టుడే : మండలంలోని సిద్ధమూర్తిపల్లె-మహానందిపల్లె వద్ద ధ్వంసమైన తెలుగుగంగ డిస్ట్రిబ్యూటరీ కాల్వకు అధికారులు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. గత నెల 22వతేదీన 'తెలుగుగంగ డిస్ట్రిబ్యూటరీ కాల్వ ధ్వంసం' అనే శీర్షిక కింద 'ఈనాడు' కథనాన్ని ప్రచురించింది. దీనికి 'గంగ' జేఈ రవి చంద్రకుమార్ స్పందించారు. కాల్వకు మరమ్మతులు చేయించడంతోపాటు నీటి మళ్లింపు కోసం అక్రమంగా తవ్విన కాల్వను యంత్రాన్ని ఏర్పాటు చేసి పూడ్పించారు.

రాత్రి సందర్శనతో ఉత్తమ ఫలితాలు

ఎగువరామాపురం (కలసపాడు), న్యూస్‌టుడే : ఉత్తమ ఫలితాలు సాధించేందుకే నైట్‌విజన్ కార్యక్రమం నిర్వహించామని ప్రధానోపాధ్యాయుడు ఎస్.మస్తాన్‌వలి తెలిపారు. బుధవారం రాత్రి ఎగువరామాపురంలో నైట్‌విజన్‌లో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో పర్యటించారు. విద్యార్థులు, తల్లిదండ్రులను కలుసుకున్నారు. విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా ప్రణాళిక ప్రకారం చదువుకునేలా చూడాలన్నారు. టీవీలకు దూరంగా ఉంచాలన్నారు. సమయపాలన పాటిస్తూ ప్రణాళిక ప్రకారం చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలఅంకిరెడ్డి, ఎం.వి. రమణ, వి.వెంకటరమణ పాల్గొన్నారు.



నైట్‌విజన్ కార్యక్రమంలో మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు

పంట రుణాలకు ప్రాధాన్యం

కలసపాడు: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రైతు పంట రుణాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చామని ఆ బ్యాంకు ఛైర్మన్ ఎ.వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఆయన కలసపాడు ఏపీజీబీ బ్యాంకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు ఐద జిల్లాల్లోని 541 ఏపీజీబీ బ్యాంకుల్లో రూ. 24,548 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. ఇందులో రూ. 13,172 కోట్ల డిపాజిట్లు ఉన్నాయన్నారు. రూ. 11,376 కోట్ల రుణాలు పంపిణీ చేశారన్నారు. రైతులకు రూ. 10,600 కోట్లు రుణాలు అందించామన్నారు. ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, ఈకామర్స్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త సంవత్సర కానుకగా ఎలాంటి రుసుం లేకుండా గృహ రుణాలు అందజేస్తున్నామన్నారు. స్థానిక మేనేజరు ప్రసాదరావు, క్షేత్రాధికారి రామాంజనేయులు, ఉప మేనేజరు రాజమ్మ, నగదు అధికారి మహమ్మద్ నజీర్ పాల్గొన్నారు.



కలసపాడు: మాట్లాడుతున్న ఏపీజీబీ ఛైర్మన్ వెంకటరెడ్డి

ఉపాధ్యాయినులకు ఘన సన్మానం

గోపవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో చెన్నయ్య, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీరజయలక్ష్మి, సత్యనారాయణమూర్తి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. గోపవరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్యలక్ష్మీదేవి, పూసలవాడ జానకమ్మ, రామాంజనేయనగర్ రోజీ పార్వతమ్మ, శ్రీదేవిలను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీయూ అధ్యక్ష, ఆర్థిక, ప్రధాన కార్యదర్శులు చెన్నకృష్ణయ్య, తిరుపాల్‌రెడ్డి, రాయుడు, నూర్ అహమ్మద్, రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, ఓబయ్య, రెడ్డివరప్రసాద్, మునెయ్య, కృష్ణారెడ్డి, ఆవుల వెంకట్ పాల్గొన్నారు.

బద్వేలు గ్రామీణ: ఉపాధ్యాయినులు సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులకు విద్య అందించాలని పూసలవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా పూసలవాడ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు జానకమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వై.రమణయ్య, మహేశ్వరమ్మ, ఎం.చెన్నరాయుడు, వెంకటయ్య, బాలయ్య, శైలజ, గంగయ్య, అయవార్‌రెడ్డి, అగస్టీన్ బాబు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు



మాట్లాడుతున్న కలెక్టర్ బాబురావునాయుడు

అవినీతిపై ఫిర్యాదు చేయండి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల అమలులో ఎక్కడైనా అవినీతి చోటుచేసుకుంటే 1100కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు ప్రజలకు సూచించారు. మండలంలోని చిన్నయరసాల, తిమ్మారెడ్డిపల్లె గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి -మా ఊరు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ దేశాయి శారదమ్మ, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీవో రామకృష్ణయ్య, తహసీల్దారు శేషారామ్‌సింగ్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా జనసేవాదళ్

గోపవరం: తుపాన్లు, వరదలు, అగ్ని, రైలు ప్రమాదాలు, అంటువ్యాధులు తదితర విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా తాము నిలుస్తామని జనసేవాదళ్ జిల్లా కన్వీనర్ మద్దిలేటి తెలిపారు. గురువారం స్థానిక మొల్ల హరిత రెస్టారెంట్‌లో జనసేవాదళ్ జిల్లా స్థాయి శిక్షణా తరగతులపై సమావేశం నిర్వహించారు. మాట్లాడారు. ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌ఛార్జి చంద్రశేఖర్, నాయకులు జకరయ్య, రాజు, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అనిల్, పెంచలయ్య, శివరాం, మహేంద్ర పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న మద్దిలేటి తదితరులు

పేదలకు దుస్తుల పంపిణీ

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు మండలంలోని తిరువెంగళాపురం దళితవాడలో గురువారం న్యూలైఫ్ ఫౌండేషన్ నిర్వాహకురాలు సుజాత ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మాట్లాడుతూ పేదలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్న న్యూలైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు యల్లారెడ్డి, మునిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, మోహన్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, గురునాథం, ప్రజలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు

దొమ్మరనంద్యాల పీడీకి డాక్టరేట్


హేమాంబరరెడ్డి

దొమ్మరనంద్యాల(జమ్మలమడుగు), న్యూస్‌టుడే: మైలవరం మండలం దొమ్మరనంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరక్టర్‌గా పనిచేస్తున్న బి. హేమాంబరరెడ్డికి తమిళనాడు వ్యాయామ విశ్వవిద్యాలయం వ్యాయామ విద్యలో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. 'నేలమీద, నీటిలో విద్యార్థుల కసరత్తులు, శారీరక పటుత్వంపై ప్రభావం' అనే అంశంపై పరిశోధన చేసినట్లు పీడీ హేమాంబరరెడ్డి తెలిపారు. పరిశోధన పర్యవేక్షకులుగా ఆచార్యులు డా. డి. మణిఆజాగు వ్యవహరించారని చెప్పారు. హేమాంబరరెడ్డిని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కె. శివ శంకర్‌రెడ్డి, కార్యదర్శి సి. ప్రవీణ్‌కుమార్ అభినందించారు.

ప్రభుత్వ ఫలాలు అందకుంటే నిలదీయండి


లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేస్తున్న మంత్రి ఆది

జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. ఆ పథకాలన్నీ అర్హులకే అందాలి, అది వారి హక్కు కూడా... వారికి సంక్షేమ ఫలాలు అందనప్పుడు అధికారులను నిలదీసైనా పొందవచ్చని మంత్రి ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి స్థానిక ఆర్డీవో సభా భవనంలో అర్హులైన వారికి ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. బుధవారం సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఇవ్వాల్సిన ఇంటి స్థలాలు అక్కడ ఆలస్యం కావడంతో ఇవ్వలేకపోయామని వివరించారు. తమ పట్టాలు తమకు ఇవ్వనందుకు బాధితులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గొడవకు దిగినవారిని అభినందించారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందకుండా ఉంటే ప్రజలు అధికారులపై, రాజకీయనాయకులపై గొడవపడైనా రాబట్టుకోవాలని చెప్పారు. మండలంలో 384 పట్టాలు మంజూరు చేయాల్సి ఉండగా 254 మందికి పంపిణీ చేశారు. మిగిలిన వారికి జన్మభూమి కార్యక్రమంలో ఇస్తామని అధికారులు తెలిపారు. జనవరి 21, 22, 23వ తేదీల్లో నిర్వహించే గండికోట ఉత్సవాలకు ఉచిత బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తామన్నారు. పర్యటక కేంద్రంగా రూపుదిద్దుకుంటున్న గండికోటలో రోప్ వే కోసం కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో నాగన్న, మున్సిపల్ ఛైర్మన్ తులసమ్మ, తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ అరుణ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

ముద్దనూరు(ఎర్రగుంట్ల), న్యూస్‌టుడే: ముద్దనూరు మండలంలోని మంగపట్నం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని గురువారం రాత్రి ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. ముద్దనూరు నుంచి తాడిపత్రివైపు ద్విచక్రవాహనంలో వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరి తలలకు తీవ్రగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారు సురేంద్ర, సుబ్రమణ్యంలని తెలిసింది. క్షతగాత్రులను వెంటనే 108 వాహనం ద్వారా తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరు యువకులు అనంతపురం జిల్లాకు చెందిన వారుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

ఎంపీ ప్రసంగాన్ని అడ్డుకోవడం అనైతికం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పులివెందులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రసంగాన్ని ముఖ్యమంత్రి అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని వైకాపా పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎర్రగుడి మహబూబ్ బాషా ప్రశ్నించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

గ్రామీణులకు చేరువలో బ్యాంకు సేవలు

ఇంటి వద్దకే నగదు జమ, చెల్లింపు

ఆదరణ పొందుతున్న బ్యాంకు మిత్రలు



ఖాతాదారుల సేవా కేంద్రం పలకం


ఖాతాదారులకు సేవలు అందిస్తున్న బ్యాంకుమిత్ర

బ్యాంకు.. నగదు జమచేయడం.. తీసుకోవడం.. ఈ రోజుల్లో ఈ పదాలు తెలియని వారెవ్వరూ లేరు. వారంలో ఒకసారైనా బ్యాంకు వెళ్లనిదే జీవితం గడవని పరిస్థితి. వీటి సేవల కోసం మండల కేంద్రంలోనో, పట్టణంలోనో ఉన్న బ్రాంచికి వెళ్లాలి. అక్కడ గంటల తరబడి వేచి ఉండి లావాదేవీల పని చేసుకోవాలి. దీనికి రోజంతా వృథా... ప్రయాణ ఇతర ఖర్చులు అదనం...కొన్నిసార్లు పని జరగదు. మళ్లీ వెళ్లాల్సి ఉంటుంది. ఖాతాదారులు పడే ఇలాంటి అవస్థలకు మంగళం పాడింది..బ్యాంకు మిత్రల వ్యవస్థ. మన దగ్గర సొమ్ము తీసుకెళ్లి బ్యాంకులో జమ చేస్తారు. సెలవు లేదు. పని గంటలు, గడువు లేదు. దీంతో బ్యాంకు మిత్ర సేవలు గ్రామీణ ప్రాంతాల్లో క్రమేణా ఆదరణ పొందుతున్నాయి. కొండాపురం మండల పరిధిలో వివిధ బ్యాంకులకు సంబంధించి సుమారు 10 మంది బిజినెస్ కరస్పాండెంట్లు విధులు నిర్వహిస్తున్నారు.

కొండాపురం, న్యూస్‌టుడే: బ్యాంకు మిత్ర సేవలు గ్రామీణ ప్రాంతాల్లో క్రమేణా ఆదరణ పొందుతున్నాయి. గ్రామీణులకు వ్యయ భారం లేకుండా అన్ని అవసరాలు తీర్చిపెడుతున్నారు. తాజాగా ప్రభుత్వం ప్రతి పథకాన్ని బ్యాంకు ఖాతాతో ముడిపెడుతోంది. నగదు లావాదేవీలు, విద్యార్థుల ఉపకార వేతనాలు, ఉపాధి కూలీలు, పింఛన్లు, స్వయం సహాయక సంఘాల, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు ఇలా ప్రతి వర్గానికి బ్యాంకు ఖాతా తప్పనిసరి అయ్యింది. వీరికి సేవలందించడానికి సరిపడా బ్రాంచులు అందుబాటులో లేకపోవడం, ఉన్నవి మండల కేంద్రాల్లో, పట్టణాలకు పరిమితం కావడం.. సిబ్బంది కొరత తదితర సమస్యలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం బ్యాంకు మిత్ర సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రామాల్లో మినీ ఏటీఎంలను నిర్వహిస్తూ అవసరం ఉన్నవారికి నగదు అక్కడికక్కడే అందజేస్తున్నారు. అందరికి ఉపయోగకరంగా బ్యాంకు మిత్రలు సేవలు అందిస్తున్నారు.

రాత్రి ఎనిమిది గంటల వరకు సేవలు...

ప్రతి ఒక్కరికీ నిత్యం బ్యాంకింగ్ సేవలు అవసరంగా మారాయి. మహిళల్లో పొదుపును ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాలు బ్యాంకుల ద్వారానే ఆర్థిక లావాదేవీలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఖాతాదారులు సేవా కేంద్రాలను గ్రామాల్లోనే ఏర్పాటు చేయడం వల్ల స్వయం సహాయక సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా పొదుపు, రుణ ఖాతాలను నిర్వహించుకుంటున్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు బిజినెస్ కరస్పాండెంట్లు సేవలు అందిస్తున్నారు. ఏటీఎంలో నగదు పరిమితి కంటే ఎక్కువసార్లు కార్డును వినియోగిస్తే రుసుము కింద అదనంగా నగదు వసూలు చేస్తారు. సీఎస్‌సీ కేంద్రాల్లో ఈ సమస్య ఉండదు. గ్రామాల్లో ఉండటం, వెళ్లిన వెంటనే పని పూర్తవుతుండటంతో ఏటీఎంలపైన ఖాతాదారులు ఎక్కువగా ఆధారపడుతున్నారు. బ్యాంకులకు వెళ్లి సేవలు పొందాలంటే అక్కడ అవసరమైన పత్రాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా నిరక్షరాస్యులు చాలా ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం బ్యాంకులు ఏర్పాటు చేసిన ఖాతాదారుల సేవా కేంద్రాల వల్ల వారి ఇబ్బందులు తొలగిపోనున్నాయి. గ్రామాల్లోనే సేవలు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో పని చేసేవారు స్థానికులే కావడంతో సేవలు పొందడం మరింత సులువుగా మారింది.

ప్రయోజనాలు ఇలా...

- బ్యాంకు ఖాతాలు తెరచుకోవచ్చు.
- రోజుకు రూ.20 వేల వరకు నగదు వేయడం, తీసుకోవటం, బదలాయింపులు చేయవచ్చు.
- పింఛను, రేషన్ తీసుకునేందుకు వీలుగా ఖాతాలు ప్రారంభించవచ్చు
- గ్రామంలో బిజినెస్ కరస్పాండెంట్ ఏ బ్యాంకుకు చెందిన వ్యక్తి అయినా, ఏ బ్యాంకు ఖాతాదారుడైనా ఆధార్ అనుసంధానంతో నగదు తీసుకోవచ్చు.
- విదేశాల్లో ఉండేవారు గ్రామంలోని తల్లిదండ్రులకు, ఇతరులకు నగదు వేయడం, బదలాయించడం చేయవచ్చు.

అవస్థలు తప్పాయి..



బ్యాంకులకు వెళ్లాలంటే రోజులో సగం సమయం వృథా అయ్యేది. పని వదులుకొని వెళ్లి ఇబ్బందులు పడేవాళ్లం. ఇటువంటి సమయంలో బిజినెస్ కరస్పాండెంట్ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నాం. కూలి డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుండటంతో బయటకు వెళ్లకుండా గ్రామంలోనే తీసుకునే అవకాశం ఉంది. అన్ని గ్రామాల్లో ఇలా ఏర్పాటు చేస్తే ప్రజలకు బ్యాంకు సేవలు మరింత చేరువవుతాయి.

- మాలాద్రిరెడ్డి, కొండాపురం

పెరుగుతున్న అవగాహన...

బ్యాంకు ఖాతాదారుల సేవా కేంద్రాలపై గతం కంటే అవగాహన పెరిగింది. రోజురోజుకు వినియోగించుకునే వారి సంఖ్య పెరుగుతుంది. ఉపాధి కూలీలు ప్రభుత్వం తమ ఖాతాలో జమచేసిన మొత్తాన్ని ఇంటి వద్దే సులభంగా తీసుకోవడానికి, డ్వాక్రా సంఘాల సభ్యులు రుణ వాయిదాలు చెల్లించడానికి మేం నిత్యం అందుబాటులో ఉంటున్నాం. రోజుకు రూ. 20 వేల వరకు బ్యాంకు లావాదేవీలు జరపవచ్చు.

- భారతి, బ్యాంకు మిత్ర, కొండాపురం.

జమ్మలమడుగులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	08
పచ్చిమిరప	25
బెండకాయలు	30
మటిక్కాయలు	35
వంకాయలు	20
బీట్‌రూట్	40
బంగాళదుంప	20
కాకర	30
దొండకాయలు	35
అల్లం	50
చిక్కుడు	30
క్యారెట్	60
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	30
బీరకాయలు	50
బీన్స్	60
ముల్లంగి	30

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	400
చికెన్	200
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

సాయిరాం : హలో
టి.పి.ఆర్ : 2 కంట్రీస్
టి.ఎన్.ఆర్ : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
ఎర్రగుంట్ల : హేమ: ఎం.సి.ఎ.
వెంకటేశ్వర: 2 కంట్రీస్

నూతన భవనాల కోసం నిధుల మంజూరుకు కృషి

పెద్దపసుపుల(జమ్మలమడుగు), న్యూస్‌టుడే: పెద్దముడియం మండలం పెద్దపసుపుల ఉన్నత పాఠశాలలో చాలా భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని నూతన భవనాల కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం పెద్దముడియం మండలం పెద్దపసుపుల పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్సీని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో ఆరోగ్య కార్డులు, ఏటా వేసవిలో బదిలీలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఎద్దపసుపుల ఉన్నత పాఠశాలలో కత్తి నరసింహారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అపరిశుభ్రతతో అందరికీ అనర్థాలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల అనేక రోగాలు ప్రబలే ప్రమాదముందని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పాతబస్టాండ్ కూడలిలో చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకుని స్వచ్ఛభారత్‌కు సహకరించాలని కోరారు. అపరిశుభ్ర వాతావరణం వల్ల ప్రాణాంతక రోగాలు వచ్చే ప్రమాదముందని ప్రజలంతా ఇది గమనించాలని చెప్పారు. ఇళ్లల్లో మురుగునీరు నిల్వ చేసుకోకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తులసమ్మ, కమిషనర్ లక్ష్మీరాజ్యం, ఐసీడీఎస్ సీడీపీవో ముంతాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పురపాలిక కమిషనరు విజయసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని జాతీయసేవ పథకం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే వ్యాధులు వ్యాప్తి చెందవని తెలిపారు. పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ..కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీ చేపట్టారు. కళాశాల నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పురపాలిక ఛైర్మన్ ముసలయ్య, ప్రిన్సిపల్ రమ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి ఓబుళరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు


ర్యాలీలో ప్రిన్సిపల్ రమ, ఛైర్మన్ ముసలయ్య, కమిషనరు విజయసింహారెడ్డి

జమ్మలమడుగు

ప్రాణ రక్షణ కోసం నిరసన

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీరాములపేటలోని తనకు సొంత అన్న నుంచి ప్రాణహాని ఉందని రాజశేఖర్ అనే వ్యక్తి ఆరోపించారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద బైఠాయించి తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఆస్తి తగాదాలున్నందున తనపై దాడులకుపాల్పడ్డారని, దీనిపై 3వ పోలీసు ఠాణాకు ఫిర్యాదు చేశామన్నారు.



ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి


జమ్మలమడుగు గ్రామీణ : జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి


మైలవరం :చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు భూపేష్


కొండాపురం : చంద్రన్న సంక్రాంతి కానుకలను అందిస్తున్న ఎంపీడీవో అమర్‌నాథరెడ్డి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెడుతున్న పథకాలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మోరగుడి గ్రామ పంచాయతీలో 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని, ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది లబ్ధిపొందడం లేదన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద పేద ప్రజలు ఉచితంగా రూ.2.50 లక్షల వరకు ఆసుపత్రుల్లో చికిత్స పొందవచ్చని, ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎం సహాయనిధి కింద ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏడాదికి రూ.15 చొప్పున చంద్రన్న బీమా కడితే కుటుంబంలో ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు, సాధారణంగా మరణిస్తే రూ.2 లక్షలు ఇచ్చి అంత్యక్రియలకు రూ.5 వేలు ఇస్తూ ప్రభుత్వం వారి కుటుంబానికి ఆసరా ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే రేషన్‌కార్డు తప్పనిసరని అర్హులైనవారు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గూడెంచెరువు గ్రామ పంచాయతీలో నిర్వహించిన 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో స్వచ్ఛ కడప, నా ఆత్మగౌరం, నా ఊరు గౌరవం కోసం అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రేషన్‌కార్డులు, పింఛనులు, పక్కాగృహాలను, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేటట్లు అధికారులు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జంభాపురం రమణారెడ్డి కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్వేయర్ హరి, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మైలవరం : పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రమణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దొడియం, రామచంద్రాయపల్లె గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందడమే చంద్రబాబు ముఖ్య ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి ప్రజాశ్రేయస్సు కోసం కష్టపడుతుంటే కేసుల విముక్తి కోసమే పాదయాత్ర చేస్తున్న ప్రతిపక్ష నేత జగన్ చంద్రబాబును విమర్శించడం తగదన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్వహించి రాయలసీమకు నీళ్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణరెడ్డి, ప్రత్యేకాధికారి అనిత, తహసీల్దార్ షేక్ మోహిద్దీన్, సర్పంచి పుల్లారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు భూపేష్, ఐసీడీయస్ పర్యవేక్షకులు సైరాభాను, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కొండాపురం : సమస్యల పరిష్కారానికే సర్కారు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంపీపీ అనురాధ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దొబ్బుడుపల్లె, కోడూరు, కొత్తపల్లె గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో అమర్ నాథరెడి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సభలో ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేద ప్రజలు పండుగను సంతోషంగా చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సరకులు ఉచితంగా పంపిణీ చేస్తోందని తెలిపారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు ప్రభాకర్‌రెడ్డి, ఎంఈవో ఓబులేసు, వ్యవసాయాధికారి చెన్నారెడ్డి, వెలుగు ఏపీయం మంజునాథ, ఆర్ఐ రాజేశ్వరమ్మ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


ఎర్రగుంట్ల : విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి

నిడిజువ్వి(ఎర్రగుంట్ల) : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కాకుండా ప్రచార ఆర్భాటానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు ఎం.సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నిడిజువ్వి గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి ప్రజలకు ఉత్తమాటలు చెప్పి పక్కదారి పట్టిస్తున్నారని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులు, ఇంటిస్థలాలు, పింఛన్లు ఇంతవరకు ఇవ్వలేదని తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వసుంధరాదేవి, ప్రత్యేకాధికారి మధుసూధన్‌రెడ్డి, ఎంపీడీవో కె.శివకుమారి, డిప్యూటి తహసీల్దారు అలీఖాన్, ఏపీఎం అపర్ణ, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు కళావతి తదితరులు పాల్గొన్నారు.

వలసపల్లె(ఎర్రగుంట్ల) : గతంలో జరిగిన నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలు ఇచ్చిన వినతులు పరిష్కరించినట్టు తహసీల్దారు బి.మహేశ్వరరెడ్డి తెలిపారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇంటిస్థలాలకు ఇచ్చిన దరఖాస్తుల్లో అర్హులైన వారందరికీ వాటిని అందజేసినట్టు ఆయన చెప్పారు. గ్రామంలో విద్యార్థులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. చెక్కభజన, పాటలపోటీలు, రంగోలీ, నృత్యప్రదర్శన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి మహేశ్వరి, ఎంఈవో బాలశౌరమ్మ, పర్యవేక్షకుడు సూర్యనారాయణరెడ్డి, వ్యవసాయాధికారి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలు సద్వినియోగం చేసుకోవాలని పురపాలిక అధ్యక్షుడు ముసలయ్య పేర్కొన్నారు. స్థానిక రెండోవార్డులో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కమిషనరు విజయసింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాతిరెడ్డి తులసమ్మ కోరారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించి స్వచ్ఛ జమ్మలమడుగుకు కోసం పాటుపడాలన్నారు. గురువారం జమ్మలమడుగు నగర పంచాయతీలోని 5, 6 వార్డులకు సంబంధించి నాగలకట్ట వీధిలోని అంబేడ్కర్ భవన్‌లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జన్మభూమి గ్రామసభలకు అందరూ తప్పకుండా హాజరై తమ వార్డుల్లోని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య ఎక్కడా లేదని, తాగునీరు వదిలినపుడు జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఆహార ప్రదర్శనశాల ఆకట్టుకుంది. కార్యక్రమంలో నోడల అధికారి నీటి పారుదల శాఖ సీఈ వరదరాజులు, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీరాజ్యం, తాతిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


జమ్మలమడుగు : అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆహార వస్తువుల ప్రదర్శన

ఒప్పంద ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మైలవరం, న్యూస్‌టుడే: ఎన్నో సంవత్సరాలుగా అరకొర వేతనాలతో పనిచేస్తున్న ఒప్పంద ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని శాసనమండలి సభ్యుడు కత్తి నరసింహారెడ్డి అన్నారు. గురువారం మైలవరంలోని ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. 9వ పీఆర్సీ కమిటీ ప్రకారం మినిమం టైం స్కేల్‌ను చెల్లించారని, 10వ పీఆర్సీ 50 శాతం పెంపుదల సరైంది కాదన్నారు. ఒప్పంద ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీయూ కార్యదర్శి గురుకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ రంగేశ్వర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఒప్పంద ఉద్యోగులు ఎమ్మెల్సీకి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

మైలవరంలో ఓడీఎఫ్ ర్యాలీ

మైలవరం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన మైలవరంలో ఓడీఎఫ్ ర్యాలీ నిర్వహించారు. గురువారం ఉన్నత పాఠశాల నుంచి మైలవరం కూడలీ వరకు ర్యాలీ నిర్వహించారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఉషారాణి మాట్లాడుతూ.. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి మరుగుదొడ్డి నిర్మించుకోని పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వీఆర్‌వో శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గండికోటకు చేరని కృష్ణాజలాలు

కొండాపురం, న్యూస్‌టుడే: అవుకు జలాశయం నుంచి గండికోట ప్రాజెక్టుకు వస్తున్న కృష్ణాజలాలు నిలిచిపోవడంతో జలాశయంలో నీటి మట్టం తగ్గింది. గురువారం గండికోట జలాశయంనకు అవుకు నుంచి వచ్చే జలాలు నిలిచిపోయినట్లు జలవనరులశాఖ ఎస్సీ మధుసూధన్‌రెడ్డి తెలిపారు. ఆయన 'న్యూస్‌టుడే'తో చరవాణి ద్వారా మాట్లాడుతూ.. అవుకు జలాలు నిలిచిపోవడంతో జలాశయంలో ప్రస్తుతం నీటిమట్టం 7.6 టీఎంసీల నీరు ఉందన్నారు. గండికోట ప్రాజెక్టు నుంచి గండికోట ఎత్తిపోతల పథకం (ఎల్-1) ద్వారా 1500 క్యూసెక్కుల చొప్పున నీటిని సీబీఆర్‌కు పంపింగ్ చేస్తున్నామన్నారు. గండికోట జలాశయం నుంచి జీఎన్ఎస్ఎస్ ప్రధాన కాల్వ ద్వారా సర్వరాయసాగర్‌కు 180 క్యూసెక్కుల నీటిని పంపుతున్నట్లు ఎస్సీ వివరించారు.


గండికోట జలాశయంలో తగ్గిన నీటిమట్టం

కడప

నేటి నుంచి ఉచిత యోగా తరగతులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: కడప నగరం పటేల్ రోడ్డులో ఉన్న విశ్వాత్మ పిరమిడ్ యోగాధ్యాన కేంద్రంలో నేటి నుంచి ఉచిత యోగా, ధ్యాన తరగతులు ప్రారంభమవుతాయని సదరు ధ్యాన కేంద్ర నిర్వాహకులు జీవీఎస్‌రెడ్డి, ఊర్మిళాదేవిలు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 94404 24322, 80748 26819 లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

తెరపై ఈనాడు

రవి - హలో, **ప్రతాప్** - 2 కంట్రీస్
రాజా (రహత్) - ప్రాజెక్ట్ **మురళి** - ఒక్క క్షణం,
సుధ-మరణశాసనం, **తాహర్** - సప్తగిరి ఎల్‌ఎల్‌బి,
అమీర్ - అడ్వెంచర్ , **రమేష్ :** మళ్లీరావా, **అప్సర** -
జ్యుమంజి **ఎస్‌ఆర్ సాయిబాబా** - ఎంసీఏ



మాట్లాడుతున్న కడప విద్యాధికారి పాలెం నారాయణ

మరుగుదొడ్డి వాడకం తప్పనిసరి

కడప విద్య: బహిరంగ మల విసర్జనను వదిలి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్డి వాడాలని కడప ఉప విద్యాధికారి జిలానీబాషా, మండల విద్యాధికారి పాలెం నారాయణ పేర్కొన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. గురువారం స్థానిక నగరపాలక ఉన్నత పాఠశాల, నాగరాజుపేట, ఉర్దూ బాలికల, బాలుర, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఆయా పాఠశాలల నుంచి ర్యాలీలు నిర్వహించారు. ఏడురోడ్ల కూడలి వద్దకు చేరుకున్నారు. 'వద్దు.. వద్దు.. బహిరంగ మల మూత్ర విసర్జన వద్దు' అంటూ విద్యార్థులు నినదించారు. ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఇందిర, వ్యాయామ ఉపాధ్యాయులు సాజిద్, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఇలియాస్‌బాషా, తిరుపాల్, చంద్రమౌళి, జబివుల్లా, మైనుద్దీన్, సిద్దారెడ్డి, రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో విద్యార్థుల ర్యాలీ

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం కో-ఆపరేటివ్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు గురువారం ప్రజలకు స్వచ్ఛత వల్ల కలిగే ప్రయోజనాలు తెలిసే విధంగా నగరంలోని ప్రధాన కూడళ్ల మీదుగా ర్యాలీ నిర్వహించారు. 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మనకు ఆరోగ్యకరం', 'స్వచ్ఛభారత్ - స్వస్థ భారత్' జనసంకల్పం- నవ స్వచ్ఛభారత్ నిర్మాణం' అనే నినాదాలతో మరుగుదొడ్డి ఉపయోగాలను తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం రమణయ్య, ప్రధానోపాధ్యాయురాలు షర్మిల, వైస్ ప్రిన్సిపల్ నరేంద్ర, డీన్ మల్లికార్జున, సీ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లపై అవగాహన

కడప రిమ్స్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, ఆయుష్ శాఖల ఆదేశాల మేరకు హోమియోపతి వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం బహిరంగ మల విసర్జనపై స్థానిక కాలనీల్లో ప్రజలకు అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేంద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహిరంగ మల విసర్జన చేయడం వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని వాడాలని తెలియజేశారు. అల్లూరి సీతారామనగర్, రామరాజుపల్లె తదితర ప్రాంతాల్లో విద్యార్థులతో కలిసి సిబ్బంది ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆపితే ముక్కుపిండు ఆపకుంటే తిప్పలుండు

వేధిస్తున్న పార్కింగ్ స్థలాలు

కొత్తవాటిని గుర్తించని అధికారులు



చెన్నై రోడ్డు మధ్యలో పార్కింగ్ చేసిన వాహనాలు

'నెలన్నర క్రితం కర్నూలు రేంజి డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ నగరంలో పర్యటించారు. పర్యటన అనంతరం ఆయన పోలీసులతో కడపలో ట్రాఫిక్ సమస్య ఉంది. పార్కింగ్ స్థలాలు లేవన్నారు. ప్రభుత్వ స్థలాలు ఎక్కడా లేకపోవడంతో పార్కింగ్ స్థలాల ఏర్పాటు ఇబ్బందికరంగా ఉందని సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు లేకపోతే ప్రైవేటు స్థలాలను తీసుకుని అవసరమైతే పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతోందన్నారు. కొన్ని జిల్లాలో ఇలానే చేస్తున్నారంటూ సలహా ఇచ్చారు'

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప నగరం పెరగలేదు.. కానీ జనాభాతో పాటు వాహనాల సంఖ్య కూడా భారీగా పెరిగింది. సగటున ఏడాదికి 5 వేల వాహనాలు నగరంలో పెరుగుతున్నాయి. దీంతో వాహనాలను పార్కింగ్ చేసేందుకు స్థలాలు కరవయ్యాయి. ఈ మేరకు రోడ్లనే పార్కింగ్ స్థలాలుగా మార్చుకుని రోడ్ల మధ్యలో వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఇలా కొన్నేళ్ల నుంచి జరుగుతున్న ప్రక్రియ. కానీ ఇటీవల కాలంలో అధికారులందరు సమన్వయంతో నగరంలో పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు కంకణం కట్టుకున్నారు. కొద్ది వరకు సఫలీకృతులయ్యారు. కానీ ఇంకా కొన్ని కీలకమైన ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడున్న పార్కింగ్ స్థలాలు కాకుండా అధికారులు మరి కొన్ని పార్కింగ్ స్థలాలను గుర్తించాల్సిన ఆవశ్యకత ఉంది.

■ కడప నగర జనాభా సుమారు మూడున్నర లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ఉన్నారు. ఇందులో సుమారు 80 శాతం మందికి పలు రకాల వాహనాలున్నాయి. అందులోను ద్విచక్ర వాహనాలు లేని వారంటూ ఉండరు. బహుశా వాహనాలు లేని వారు పది శాతం వరకు ఉంటారు. మిగిలిన వారందరికీ ద్విచక్ర వాహనాలు, కార్లు ఇతరత్రా వాహనాలుంటాయి. కానీ కడప నగరంలో వాహనాలను పార్కింగ్ చేసేందుకు సరైన స్థలాలు లేకపోవడంతో దాదాపు ఏడెనిమిదేళ్ల క్రితం నడి రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఎస్ఎఫ్ఎస్, చెన్నై రోడ్ల మధ్యలో వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. వీటి వల్ల ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినప్పటికీ తప్పడం లేదు. అధికారులు నగరంలో ఇటీవల కాలంలో కూడళ్లు, డివైడర్లు ఆధునీకరణ చేస్తున్నారు. కానీ పార్కింగ్ స్థలాల సమస్య మాత్రం అలానే ఉంది. దీంతో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయడం వల్ల ఈ-చలానా వేయడంతో వాహనదారులందరు ఆవేదన వ్యక్తం చేశారు. పార్కింగ్ స్థలాలు చూపించకుండా జరిమానాలు ఎలా వేస్తారంటూ పోలీసులను ప్రశ్నించారు. దీంతో ప్రస్తుతమున్న ఎస్పీ బాబూజీ, అప్పటి ట్రాఫిక్ డీఎస్పీ భక్తవత్సలం పార్కింగ్ స్థలాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వాహనదారుల సమస్య కూడా సమంజసమని భావించిన పోలీసులు, నగరపాలక సిబ్బంది నగరంలోని కొన్ని ప్రాంతాలను పార్కింగ్ స్థలాలుగా కేటాయించారు.



పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో కొత్తగా ఏర్పాటు చేసిన నాలుగు చక్రాల పార్కింగ్ స్థలం

■ వాహనదారుల కోసం నగరంలో పాత బస్టాండు, ఆవధూతేంద్రస్వామి ఆలయం, కళాక్షేత్రం, ఒకటో పట్టణ ఠాణా, పాత మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణాల్లో పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ఈ ప్రాంతాల్లో ఉచితంగానే వాహనాలను పార్కింగ్ చేసుకోవచ్చును. డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. దీని వల్ల కొద్ది మేరకు పార్కింగ్ సమస్య తీరినట్లే. పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికీ ఎస్ఎఫ్ఎస్ వీధి, చెన్నై రోడ్ల మధ్యలో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. చెన్నై రోడ్డులో అయితే మధ్యాహ్నం అయితే చాలా ఏకంగా నాలుగు చక్రాల వాహనాలను కూడా పార్కింగ్ చేస్తున్నారు. అప్పుడు ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

■ ఇప్పుడున్న పార్కింగ్ స్థలాలు కాకుండా నగరంలో కొన్ని ప్రాంతాల్లో ప్రైవేటు స్థలాలు ఖాళీగా ఉన్నాయి. అక్కడ పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అలానే పాత తాలుకా ఠాణా ప్రాంతాన్ని శుభ్రం చేస్తే అక్కడ పెద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవచ్చు. అలానే పాత కలెక్టరేట్ ఆవరణాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు. అధికారులు వీటిపై దృష్టి సారిస్తే పార్కింగ్ స్థల సమస్యను పరిష్కరించవచ్చును.

పరిష్కారం...

నగరంలో పెద్ద పెద్ద ప్రైవేటు కార్యాలయాలు, ఆసుపత్రులు, వివిధ భవనాల సముదాయాలను నిర్మించారు. కానీ ఏ ఒక్కరు పార్కింగ్ స్థలాలను కేటాయించకపోవడంతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. గతాన్ని వదిలేసి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇక నుంచి ప్రభుత్వ, ప్రైవేటు, ఆసుపత్రులు, వివిధ వ్యాపార సముదాయాలకు సంబంధించి భవనాల నిర్మాణం జరిగితే పార్కింగ్ స్థలాలను చూపించిన తరువాత అధికారులు భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తే బాగుంటుంది. లేదంటే పార్కింగ్ సమస్య అలానే కొనసాగుతోంది.

స్థలాలను అన్వేషిస్తున్నాం...



కడపలో పార్కింగ్ స్థలాల విషయం మా దృష్టికి వచ్చింది. ఇప్పుడున్న పార్కింగ్ స్థలాలు కాకుండా మరి కొన్ని స్థలాల కోసం అన్వేషిస్తున్నాం. నగర పరిధి చిన్నది కావడంతో, వాహనాల సంఖ్య పెరిగింది. దీంతో పార్కింగ్ సమస్య కనిపిస్తోంది. త్వరలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళ్తాం.

-మాసుంబాషా, ట్రాఫిక్ ఇన్‌ఛార్జి డీఎస్పీ, కడప

లైంగిక దాడి నిందితులకు అధికారుల అండ

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడప నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా, వారిని పోలీసు అధికారులు కాపాడుతున్నారని డీజీహెచ్‌పీఎస్, రావియుస నాయకులు రాజు, సుబ్బరాయుడులు అన్నారు. గురువారం కడపలోని రాకపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై డిసెంబరు 5వ తేదీన అదే కళాశాలలో పనిచేస్తున్న రామకృష్ణారెడ్డి, లైబ్రేరియన్ క్రిష్ణవేణి, ఆర్ఐవో రవి లైంగిక వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. విద్యార్థి, ప్రజా సంఘాల ఆందోళనలతో రామకృష్ణారెడ్డిని మాత్రమే అరెస్టు చేసి, మిగిలిన వారిని వదిలేశారని అన్నారు. చిన్నచౌకు ఎస్.ఐ విద్యార్థినిని, ఆమె తల్లిని హైదరాబాదులో విచారణకు హాజరుకావాలని బలవంతంగా తీసుకెళ్లారని ఆరోపించారు. బాధితులను బెదిరిస్తున్నారని, నిందితులను కాపాడడానికి పోలీసులు శ్రమిస్తున్నారని చెప్పారు. నిందితులను శిక్షించకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రావియుస రాష్ట్ర అధ్యక్షులు శంకర్, నరసింహులు, మహేష్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీజీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రాజు

జన్మభూమిలో యోవేవి విద్యార్థులు

యోవేవి (కడప), న్యూస్‌టుడే: ఆరోగ్య ప్రణాళికను సక్రమంగా పాటించినప్పుడే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని యోవేవి భూగర్భశాస్త్ర విభాగ సహాయాచార్యులు డాక్టర్ శ్రీనివాసులు జన్మభూమి కార్యక్రమంలో అన్నారు. గురువారం యోగి వేమన విశ్వవిద్యాలయ పలు విభాగ విద్యార్థులు, అధ్యాపకులు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పెండ్లిమర్రి మండలం, వెల్లటూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు బహిరంగ మలవిసర్జన, శీతాకాలంలో వ్యాపించే వ్యాధుల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. యోవేవి జాతీయ సేవా పథకం తొమ్మిదో యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉస్మాన్‌భాషా మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చింది, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అందించే ఓడీఎఫ్ పథకాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న భూగర్భశాస్త్ర విభాగం, జన్యుశాస్త్ర విభాగం విద్యార్థులను జాసేప కో-ఆర్డినేటర్ ఆచార్య టి.రాంప్రసాద్‌రెడ్డి, యోవేవి ప్రిన్సిపాల్ ఆచార్య కె.సత్యనారాయణరెడ్డి అభినందించారు.



వెల్లటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న యోవేవి విద్యార్థులు

మార్కెట్ ధరలు



కడప రైతు బజారులో కూరగాయల ధరలు (నిన్నటివి).. చికెన్, గుడ్లు, మటన్, చేప ధరలు బయట మార్కెట్‌లో పలికిన ధరలు కూడా అదే రోజువి.
- న్యూస్‌టుడే, కడప వ్యవసాయం

కూరగాయలు	కిలోకు ధర రూపాయల్లో...		
టమోటా	08	దోస	20
వంకాయ	14	సొర	15
బెండ	20	చిక్కుడు	24
మిరప	20	బీట్‌రూట్	26
కాకర	20	బీన్సు	30
బీర	20	ముల్లంగి	18
కాలిఫ్లవర్	32	అల్లం	48
క్యాబేజి	18		
క్యారెట్	66		
దొండ	26		
బంగాళదుంప	18		
ఉల్లిపాయ	40		
మటిక	20		



మాంసం ధరలు..

చికెన్ మామూలు	150
చికెన్ స్కిన్‌లెస్	170
గుడ్లు డజను	48
మటన్	480
చేప	80 నుంచి 140

కడప

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషా పిలుపునిచ్చారు. స్థానిక పాలెం పాపయ్య వీధిలోని యాఫియా కేర్ ఫిజియోథెరపీ కేర్‌లో గురువారం జనవికాస్ సేవా సమితి, యాఫియా కేర్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలను చేశారు. అనంతరం అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఉచితంగా పరీక్షలు మందులను పంపిణీ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో షఫీ, జిలాన్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే జన్మభూమి



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న అధికారులు



రేషన్‌కార్డులు అందిస్తున్న తెదేపా నాయకులు

కడప నగరపాలిక: కడప నగరంలోని అయిదు వార్డుల్లో గురువారం జన్మభూమి - మాఊరు మూడో రోజున కార్యక్రమాలు నగరపాలిక ఆధ్వర్యంలో అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమం వార్డుల వారిగా ప్రతిరోజూ నిర్వహించడం జరుగుతుందని నగరపాలిక అధికారులు తెలిపారు. వార్డుల్లోని ప్రజలు జనవరి 11వ తేదీ వరకు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా వృద్ధులకు, వితంతువులకు పింఛను, రేషన్‌కార్డులు, ఇంటి నివేశ స్థలం, ఇతర సమస్యలను అధికారులకు తెలియజేశారు. వార్డుల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. నగరపాలక అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నగరంలో నేడు జన్మభూమి

శుక్రవారం 4వ వార్డు బుడ్డాయపల్లె ఎంపీపీ పాఠశాలలో, 15వ వార్డు పుట్లంపల్లె ఎంపీపీ పాఠశాలలో, 24వ వార్డు మున్సిపల్ ఉర్దూ బాలుర పాఠశాలలో, 34వ వార్డు బళ్లారి రోడ్డులోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో, 44వ వార్డు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పంచాయతీ కార్యాలయం వద్ద చెమ్ముమియాపేటలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు జరుగుతాయని నగరపాలక అధికారులు తెలిపారు.

అరవిందనగర్ (కడప): తల్లీ, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పది మంది ఆశీర్వాదంతో పాటుగా పౌష్టికాహారం చాలా అవసరమని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సుశీలమ్మ అన్నారు. నగరంలోని ప్రకాశ్‌నగర్‌లో గురువారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో పలువురు గర్భిణులకు ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రేణుకతో కలిసి డిప్యూటీ కమిషనర్ సుశీల సీమంతాలు నిర్వహించగా.. పలువురు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారాన్ని తల్లీ, బిడ్డ తీసుకుని నిరంతరం వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు పండ్లు, కుంకుమ, పూలు అందించి ఆశీర్వదించారు. కార్పొరేటర్ బాబు, తెదేపా నాయకులు గోవర్ధన్ రెడ్డి, పోలుదాసు కృష్ణమూర్తి, పీరయ్య, జయరాం, 14వ డివిజన్ బాధ్యులు విజయకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు అరుణకుమారి, కౌసల్య, ఎలిజబెత్, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

అరవిందనగర్ (కడప): పేదల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేశారని దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని 14, 23వ డివిజన్‌లలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పోలుదాసు కృష్ణమూర్తి, హరిప్రసాద్, పీరయ్య, జయరాం, గన్నెపాటి మల్లేష్ తదితర నేతలు మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవాలన్న సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రూ. 30 పింఛను అందించారని, ఆయన స్ఫూర్తితో నేటి ముఖ్యమంత్రి పింఛను నురూ. 1000లు చేశారని ఆయన మీకు చేస్తున్న సేవలను గుర్తించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సుశీలమ్మ, 14వ డివిజన్ కార్పొరేటర్ బాబు, డీఈ తులసీకుమార్, శ్రీనివాసులు అంగన్వాడీ పర్యవేక్షకులు రేణుక, డాక్టర్ వెంకటరమణ, తెదేపా డివిజన్ బాధ్యులు విజయకుమారి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

జిల్లా పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 7న పాత కలెక్టరేట్ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అందరికీ స్ఫూర్తి లూయీ

కడప ఏడురోడ్లు, అరవిందనగర్ (కడప): లూయీ బ్రెయిలీ సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకమని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అన్నారు. నగరంలోని శంకరాపురంలోని అంధుల పాఠశాలలో ఉన్న లూయీ బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని విగ్రహానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి పూలమాల వేసి అంజలి ఘటించారు. అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ అని, ఆయన తనకున్న అంధత్వంతో ఎన్నో శిఖరాలు అధిరోహించి ప్రపంచానికి మార్గదర్శకుడయ్యాడని శ్లాఘించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్న సుబ్బయ్య, బీఎన్‌బాబు, వీరారెడ్డి, చంద్రాయుడు పాల్గొన్నారు.

పోలీసు సేవల కొరకు
100

కమలాపురం

గంగిరెడ్డిపల్లె పాఠశాల విద్యార్థిని ప్రతిభ



సుకృతానంద స్వామీజీ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న విద్యార్థిని జయలక్ష్మి

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఎర్రగుంట్లలో వివేకానందుని చరిత్రపై నిర్వహించిన ప్రతిభా పరీక్షలో మండలంలోని గంగిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థిని జయలక్ష్మి ద్వితీయ స్థానం పొందింది. కడప రామకృష్ణ మఠం అధ్యక్షుడు సుకృతానంద స్వామిజీ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 24 పాఠశాలలకు చెందిన 240 మంది విద్యార్థులకు ఎర్రగుంట్ల వివేకానంద ఆశ్రమంలో పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థిని జయలక్ష్మి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు.


ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వం



గోడపత్రాలను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

చెన్నూరు, న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వం ప్రజాసమస్యలను విస్మరిస్తోందని సీపీఐ జిల్లా నాయకడు కొమ్మద్ది ఈశ్వరయ్య విమర్శించారు. గురువారం చెన్నూరు గ్రామంలో సీపీఐ 26వ రాష్ట్ర మహాసభల గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని, విదేశీ పర్యటనలపై మక్కువ చూపుతున్నారన్నారని ఆరోపించారు. ఉక్కు కర్మాగారం కోసం ఆందోళనలు చేస్తున్నా ఇంతవరకు అధికారిక ప్రకటన చేయలేదన్నారు. కడపలో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ నాయకులు చంద్రశేఖర్, ఓబులేసు, సుధీర్, గంగాధర్ పాల్గొన్నారు.

కమలాపురంలో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
మటిక	26
టమోటా	10
బీన్స్	40
దొండకాయలు	28
క్యారెట్	50
కాలీఫ్లవర్(ఒకటి)	12
కాకరకారయలు	30
పచ్చిమిర్చి	26
వంకాయలు	28
బెండకాయలు	26
ఉర్లగడ్డలు	26
చిక్కుడు	28
బీట్రూట్	40
అల్లం(పాతది)	60
అల్లం(కొత్తది)	50
ముల్లంగి	28
బీరకాయలు	32
అలసంద	28
ఎర్రగడ్డలు	50
మునగకాయలు (నాలుగు)	12
నిమ్మకాయలు (డజను)	10
అనప	30
కరివేపాకు(కట్ట)	10
కొత్తిమీర(కట్ట)	10

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	440
చికెన్	160
చికెన్ స్కిన్‌లెస్	180
నాటుకోడి స్కిన్	350
గుడ్లు(డజను)	60
చేపలు	150

తెరపై ఈనాడు

కమలాపురం : ప్రదీప్ : ఎంసీఏ
చెన్నూరు : కృష్ణ : అదిరింది
కడపలో.. రవి - హలో, **ప్రతాప్ -** 2 కంట్రీస్, **రాజా (రహత్) -** ప్రాజెక్ట్, **మురళి -** ఒక్క క్షణం, **సుధ -** ఆక్సిజన్, **తాహర్ -** సప్తగిరి ఎల్‌ఎల్‌బి, **అమీర్ -** టైగర్ జిందాహై, **రమేష్ :** ఎంసీఏ, **అప్సర -** రాజుగారి గది-2, **ఎస్‌ఆర్ సాయిబాబా -** ఎంసీఏ

గర్భిణులకు సీమంతాలు

వీరపునాయునిపల్లె : అలిదెన, ఇందుకూరు గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పౌష్టికాహార కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు వివరించారు. అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు భారతి, ప్రేమకుమారి తదితరులు గర్భిణులకు పూలు, పండ్లు, ఇతర సామగ్రి అందజేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

పెద్దపుత్త(వల్లూరు), న్యూస్‌టుడే : రాష్ట్రంలో చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని శాసనమండలి సభ్యుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం పెద్దపుత్తలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉన్నత పాఠశాలకు ప్రహరీ అవసరమని ఉపాధ్యాయులు కోరగా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బియ్యం పత్రాలు, పింఛన్లు, సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందించారు. తహసీల్దారు మహాలక్ష్మి, ఎంపీడీవో సాంబశివారెడ్డి, ఏవో పద్మజ, ఎంఈవో లిల్లమ్మ, ఏపీఎం శైలజ, తెదేపా మండలశాఖ బాధ్యుడు నాగేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

❐ **పెండ్లిమర్రి :** అరోగ్యం అన్నింటికన్నా ముఖ్యమని యోవేవి ఉపకులపతి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం రంపతాడులో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి మాట్లాడుతూ స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు. ఆరుబయట మల మూత్ర విసర్జన ద్వారా పలు వ్యాధులు వ్యాపిస్తాయని, ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని వినియోగించాలన్నారు. ఎంపీడీవో మల్‌రెడ్డి, యోవేవి ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త విజయభారతి. సర్పంచి పుల్లమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పర్వతరెడ్డి, ఏవో నాగార్చున, ఎంఈవో సుజాత, ఈవోపీఆర్డీ రఘునాథరెడ్డి, ఏపీవో వసుధ పాల్గొన్నారు.

❐ **వెల్లటూరు(పెండ్లిమర్రి) :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమ నిర్వహిస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి అన్నారు. గురువారం వెల్లటూరులో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే, ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సర్పంచి రామకృష్ణారెడ్డి, తహసీల్దారు ఆంజనేయులు, ఏఈలు సోమశేఖర్‌రెడ్డి, గురుమోహన్ పాల్గొన్నారు. వెల్లటూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

❐ **వీరపునాయునిపల్లె :** ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. గురువారం అలిదెన గ్రామంలో జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పుత్తా మాట్లాడుతూ పంచాయతీలను అభివృద్ధి చేయడానికి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. వీరపునాయునిపల్లె మండలానికి రూ.14 కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులతో అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. సర్వరాయసాగర్ పనులు పూర్తిచేసి ఉంటే 2 టీఎంసీ నీరు నిలువ చేయడానికి అవకాశం ఉండేదని, 20 వేల ఎకరాలకు సాగునీరు అందేదన్నారు. ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం వ్యక్తి గత మరుగుదొడ్డిని నిర్మించుకుని స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు సహకరించాలన్నారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణానాయక్, ఏవో అరవిందనాయక్, ఎస్సై వరప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుర్రంపాడు(చెన్నూరు): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం గుర్రంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మరుగుదొడ్డి మంజూరు చేసి రూ.15 వేల నిధులు అందిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికి పింఛన్లు, బియ్యం కార్డులు మంజూరు చేస్తున్నారన్నారు. ఇళ్ల స్థలాలు, బియ్యంకార్డులు, పింఛన్లు, గ్యాస్‌కనెక్షన్ల కోసం 70 వినతులు అందాయి. పుత్తా నరసింహారెడ్డి, తహసీల్దారు సత్యానందం, ఈవోపీఆర్డీ పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

❐ **కమలాపురం :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రామమోహన్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. గురువారం లేటపల్లె, పొడదుర్తి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లు, చంద్రన్న కానుకలు అందజేశారు. పీహెచ్‌సీల వైద్యులు వైద్యశిబిరం ఏర్పాటు చేసి రోగులకు వైద్యసేవలు అందించారు. ఐసీడీఎస్ అధికారులు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. అనంతరం చెంబు సంస్కృతిని వదిలేయండి, ఆత్మగౌరవాన్ని బతికించండి అంటూ నినాదాలు చేస్తూ గ్రామాల్లో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ప్రత్యేకాధికారి సోమసుందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, ఏపీవో శైలజ పాల్గొన్నారు.

❐ **పడిగెలపల్లె(చింతకొమ్మదిన్నె) :** సమస్యల పరిష్కారానికే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఇన్‌ఛార్జి జేసీ నాగేశ్వరావు అన్నారు. గురువారం పడిగెలపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతు ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండ సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం బియ్యంకార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. సర్పంచి మహీంద్రరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, ఎంఈవో నాగమునిరెడ్డి, ఏపీవో రామాంజనేయులు, ఏపీవో యామిని పూర్ణిమ, వైద్యాధికారి శ్రీనివాసులు, పశువైద్యాధికారి ఉత్తయ్య, పీఆర్ ఏఈ నరసింహారెడ్డి, తెదేపా నాయకులు హరి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



పెండ్లిమర్రి : మాట్లాడుతున్న యోవేవి ఉపకులపతి రామచంద్రారెడ్డి



చెన్నూరు : సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్



కమలాపురం : గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి వివరిస్తున్న తహసీల్దార్ రామమోహన్



వీరపునాయునిపల్లె : సమావేశంలో మాట్లాడుతున్న పుత్తా నరసింహారెడ్డి



వల్లూరు : లేబాకలో ముగ్గుల పోటీలు



పెండ్లిమర్రి : వెల్లటూరు ఉన్నతపాఠశాలలో కబడ్డీ పోటీలు



కమలాపురం : పొడదుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



వీరపునాయునిపల్లె :ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు

పెండ్లిమర్రి : బహిరంగ మల విసర్జన వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెండ్లిమర్రిలో జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ నాగన్న మాట్లాడుతూ బహిరంగ మల మూత్ర విసర్జన వల్ల అంటువ్యాధులు వ్యాపిస్తాయన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, బహిరంగ మల మూత్ర విసర్జన మానాలని నినాదాలు చేశారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని వీఆర్‌ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా సంస్థ విభాగం అధికారులు శ్రీనివాసులు, బాబాఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతపట్టుకుని నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. సంగమేశ్వర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి, అధ్యాపకులు పాల్గొన్నారు.



పెండ్లిమర్రిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

మైదుకూరు

పులివెందులకు నీరిచ్చిన ఘనత చంద్రబాబుదే

ఖాజీపేట, న్యూస్‌టుడే : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సొంత నియోజకర్గ ప్రజలకు, రైతులకు ప్రయోజనం చేకూరే పనులు ఏవీ చేయలేదని, సాగునీరు కూడా ఇవ్వలేకపోయారని తెదేపా రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు. పులివెందులకు సాగునీరిచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. గురువారం ఖాజీపేటలో తెదేపా నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పం కంటే ముందుగా పులివెందులకు నీరు ఇస్తుంటే ప్రతిపక్ష నాయకుడు జగన్ ఓర్వలేక పోతున్నారన్నారు. చంద్రబాబును లస్కర్ అని మాట్లాడటం సరి కాదన్నారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధియే ఎజెండాగా జన్మభూమి కార్యక్రమం జరుగుతుంటే, ఆ సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గండికోట ముంపు వాసులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించినందునే మొదటిసారి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 5 టీఎంసీల నీటిని నిల్వచేసే అవకాశం వచ్చిందన్నారు. మరో 2, 3 టీఎంసీల నీరు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. వైఎస్ జగన్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. తెదేపా నాయకులు బండి వెంకటేష్, జలీల్ అహ్మద్, రఘురామిరెడ్డి, ఫరూఖ్ అహ్మద్, పిచ్చినాయుడు, గౌస్, కిషోర్‌కుమార్‌రెడ్డి. నంద్యాల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

నేటి నుంచి వాలీబాల్ పోటీలు

మైదుకూరు, న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మైదుకూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం నుంచి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ నేషనల్ డైరెక్టర్ రమేష్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్టుకు రూ. 8 వేలు, రూ. 5వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు.

ఉపాధి కూలీలకు దక్కని కనీస వేతనం

రూ.165 సాధన దిశగా యంత్రాంగం చర్యలు



ఉపాధి పనుల్లో కూలీలు

మైదుకూరు, న్యూస్‌టుడే

జీవనోపాధి భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి వంద రోజుల ఉపాధి కల్పించడంతో పాటు రోజువారీ కనీస వేతనం రూ. 197 చెల్లించేలా నిర్దేశించింది. ఆ మొత్తానికి కూలీలు చేరుకోలేక పోతున్నారు. పథకాన్ని అమలు చేస్తున్న నీటియాజమాన్య సంస్థలో అంచెలంచెల వ్యవస్థ కలిగిన సిబ్బంది ఉన్నా కూలీలకు కనీస వేతనం దక్కేలా చేయడంలో వెనుకబడి పోతున్నారు. నియోజకవర్గంలో కూలీలు కనీస వేతనంలో రూ. 54.56 కోల్పోతున్నారు. ఇటీవల గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్షించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారాలోకేష్ కూలీలకు చెల్లిస్తున్న రాష్ట్ర సగటు వేతనం రూ. 141 ఉండగా, రూ. 165కు పెంచేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంత్రి ప్రకటించిన విధంగా రూ. 165 కూలికి చేరుకోవాలంటే నియోజకవర్గ సగటుకు అదనంగా రూ. 22. 56 సమకూరాల్సి ఉంది. ఫిబ్రవరి నుంచి ఉపాధి హామీ పథకం పనులు నియోజకవర్గంలో ఊపందుకునే అవకాశాలు ఉన్నాయి. మంత్రి ప్రకటన మేరకు రూ. 165 కూలి అందేలా చేసేందుకు యంత్రాంగం పక్కా ప్రణాళికతో అడుగులు వేయాల్సి ఉంది.

ఉపాధి కూలీలకు నిర్దేశించిన కనీస వేతనం	:	రూ.197
చెల్లింపులో జిల్లా సగటు వేతనం	:	రూ. 153.68
నియోజకవర్గ సగటు వేతనం	:	రూ. 142.44

నియోజకవర్గంలో మండలాల వారీగా ఇప్పటి వరకు చేసిన వ్యయం, కూలీలకు దక్కిన కూలి మొత్తం వివరాలు ఇలా..

మండలం	ఖర్చు చేసిన మొత్తం (రూ.కోట్లలో)	దక్కిన రోజువారీ కూలి (రూపాయల్లో)
మైదుకూరు	2.98	136.18
దువ్వూరు	3.52	160.52
ఖాజీపేట	3.12	142.22
బి.మఠం	3.83	149.36
చాపాడు	2.01	123.94

కూలీలు అర్థం చేసుకోవాలి



26 గ్రూపుల్లోని కూలీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అందులో 11 గ్రూపులకు రూ. 190 కూలి దక్కుతోంది. కారణం వేసిన కొలతలకు అనుగుణంగా లోతు, వెడల్పుతో కూలీలు పనిచేయడం వల్ల ఎక్కువ మొత్తంలో కూలి పొందే అవకాశం ఏర్పడింది. మిగిలిన గ్రూపులకు ఇదే విషయాన్ని చెబుతున్నాం. చిన్నపిల్లలు కలిగిన వారు, పాడిపరిశ్రమ ఉన్న వారు వేసిన కొలతల ప్రకారం పనులు చేయక పోవడం వల్లే తక్కువ కూలి పడుతోంది. ఆదర్శంగా పనిచేస్తున్న గ్రూపుల్లానే మిగిలిన గ్రూపుల కూలీలను చైతన్యవంతులను చేసి ఎక్కువ కూలి దక్కేలా చూస్తాను. **- నందకిషోర్, క్షేత్ర సహాయ అధికారి, శివపురం**

అవగాహన కల్పిస్తున్నాం



ఎక్కువ మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశించిన కనీస వేతనం దక్కేలా ప్రయత్నాలు చేస్తున్నాం. సిబ్బందికి, మేట్లకు శిక్షణలు ఇప్పిస్తాం. పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాం. క్షేత్ర పర్యటన ద్వారా కూలీలతో చర్చిస్తున్నాం. తక్కువ మొత్తం కూలి పడటానికి కారణం ఏమిటో కూలీలను ప్రశ్నించడం ద్వారా వారితోనే సమాధానం చెప్పిస్తున్నాం. చేస్తున్న పనికి మరో అరగంట అదనంగా చేస్తే రూ. 190 తగ్గకుండా కూలి దక్కుతుంది. చాపాడు, ప్రొద్దుటూరు మండలాల్లోని కూలీలు సక్రమంగా పనిచేయక పోవడం వల్ల సగటు వేతనం విషయంలో వెనుకబడ్డాం. ప్రత్యేక దృష్టిసారించి నియోజకవర్గంలో సగటు కనీస వేతనం రూ. 165 దక్కేలా చర్యలు తీసుకుంటాం.

- రాఘవేంద్రావు, క్లస్టర్ ఏపీడీ, మైదుకూరు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

మైదుకూరు, న్యూస్‌టుడే : కుట్టు శిక్షణ పొందిన ముస్లిం మైనార్టీ మహిళలకు గురువారం మైదుకూరులోని బాలాజీనగర్‌లో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ముబీన్ మహిళా మండలి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వంద మంది మహిళలకు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నౌమాన్, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ పంపిణీ చేశారు. మరో 300 మందికి కుట్టులో శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లను అందజేయాలని మైనార్టీ కార్పొరేషన్ అధికారులను పుట్టా కోరారు. తెదేపా నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, అమీర్‌బాబు, సుభలక్షుమ్మ, పురపాలిక ఛైర్మన్ రంగసింహ, వార్డు సభ్యురాలు సీఎన్ భారతీదేవి పాల్గొన్నారు.



శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న సుధాకర్‌యాదవ్, మైనార్టీ కార్పొరేషన్ నాయకులు

ఎర్రచందనం అక్రమ రవాణా అడ్డుకోవడం బాధ్యత

వనిపెంట(మైదుకూరు), న్యూస్‌టుడే : ఎర్రచందనం వృక్షసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎర్రచందనం అక్రమరవాణా నిరోధక కార్యదళం డిప్యూటీ రేంజ్ అధికారి ఎం. శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు సహకరించినప్పుడే పూర్తిస్థాయిలో నిరోధించవచ్చన్నారు. గురువారం మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె సుగాలి తండాలో ఎర్రచందనం అక్రమ రవాణాతో తలెత్తే పరిణామాలపై అవగాహన కల్పించారు. లఘుచిత్రం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసే ప్రయత్నం చేశారు. డీఆర్వో మాట్లాడుతూ వందలాది మంది స్మగ్లర్లను అరెస్టు చేసి ఎర్రచందనం అక్రమరవాణాను అడ్డుకుంటున్నామన్నారు. వృక్షాలను నరకకుండానే అడ్డుకట్ట వేసేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఎక్కడైనా ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిస్తే 180042500425 నంబరు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. డీఆర్వో కె. దుర్గారాం ప్రసాద్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఎస్. పాపారావు, సుబ్రహ్మణ్యం, రమేష్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీఆర్వో దుర్గారాంప్రసాద్

ఒరుగుతున్న ప్రమాదం

పట్టణంలోని గాంధీనగర్‌వీధి ప్రవేశ మార్గంలో విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారింది. మరుగు కాల్వలో ఏర్పాటు చేసిన స్తంభానికి సిమెంటు పెచ్చులు ఊడి ఊచలు బయటికి కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఒకవైపు ఒరిగింది. గాలులు వీస్తే నేల కూలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగక మునుపే దెబ్బతిన్న స్తంభాన్ని తొలగించి మరొక స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- మైదుకూరు, న్యూస్‌టుడే



ఒరిగిన స్తంభం (అంతర్‌చిత్రంలో కనిపిస్తున్న ఊచలు)

మైదుకూరులో మార్కెట్ ధరలు

(నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిరప	20
బెండకాయలు	30
మటిక్కాయలు	30
వంకాయలు	25
బీట్‌రూట్	25
బంగాళదుంప	30
కాకర	50
క్యాలీఫ్లవర్	40
అల్లం	70
చిక్కుడు	60
క్యారెట్	40
ఎర్రగడ్డలు	60
క్యాబేజీ	50
మునక్కాయలు	120
బీన్స్	30
దొండ	30
ముల్లంగి	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	440
చికెన్	140
100 గుడ్లు	410
డజను	55
చేపలు	100

తెరపై ఈనాడు

విజయ్ : ఎంసీఏ,
భారత్ : హలో
ఖాజీపేట :
రాజ్: ఆక్సిజన్

మేల్కొంటేనే ప్రమాదాలు దూరం







ప్రమాదకరంగా వాహనంలో తరలిస్తున్న ఇనుపగొట్టాలు..ప్రమాదకంరగా అప్పీ ఆటోలో తరలిస్తున్న ఊచలు.. తరలిస్తున్న ఇనుప గొట్టాలపై కూర్చున్న కూలీలు

వరుస ప్రమాదాలు భయపెడుతున్నాయి. రోడ్డెక్కాలంటనే ఆలోచించాల్సిన రోజులివి. నిబంధనలు పాటించక పోవడం.. వాహనాలు నడపడంలో నిర్లక్ష్యం.. అజాగ్రత్తగా వ్యవహరించడం వంటి కారణాలతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. తను ఒక ప్రయాణికుడినే అన్న విషయాన్ని వాహన చోదకులు గుర్తించాలి. ప్రమాదంతో కుటుంబాలు రోడ్డున పడతాయని గుర్తించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది. కొందరు వాహనదారులు ప్రమాదకర రీతిలో ఇనుప ఊచలు, గొట్టాలను తరలించడం కనిపిస్తోంది. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం చేస్తే కోరి ప్రమాదాన్ని తెచ్చుకున్నట్లే! మైదుకూరులో జీపు వెనుకభాగంలో ఇనుపగొట్టాలు వేసుకుని తరలించడం కనిపించింది. అలా తరలించడం వెనుకనే వస్తున్న వాహనదారులకు ప్రమాదకరం. ట్రాఫిక్‌లో అకస్మాత్తుగా వాహనం ఆగితే గొట్టాలు ముందుకు దూసుకొచ్చే అవకాశం ఉంది. వాహనదారులే కనీస జాగ్రత్తలు తీసుకోవాలి.

- మైదుకూరు, న్యూస్‌టుడే

మైదుకూరు

పుర చైర్మన్‌కు సత్కారం

మైదుకూరు, న్యూస్‌టుడే : కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా ఎంపికైన మైదుకూరు పురపాలిక ఛైర్మన్ సి.ఎన్.రంగసింహను గురువారం నాయకులు సత్కరించారు. 9వ వార్డులో జరిగిన గ్రామసభలో తెదేపా నాయకులు పుట్టా సుధాకర్‌యాదవ్, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి రంగసింహకు శాలువా కప్పి సత్కరించారు. ముస్లిం మైనార్టీ నాయకుడు షౌకత్‌అలి, దళిత విభాగ నాయకులు సుందరం, శాంతినగర్ ప్రసాద్ పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- కలెక్టర్ బాబూరావునాయుడు


బ్రహ్మంగారిమఠం : ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు...


ఖాజీపేట : ఆంజనేయకొట్టాలులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


చాపాడు : గ్రామసభలో వాగ్వాదం చేయొద్దని నచ్చజెబుతున్న ఏఎస్ఐ

బ్రహ్మంగారిమఠం(మైదుకూరు), న్యూస్‌టుడే : అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని జిల్లా కలెక్టరు బాబూరావునాయుడు అధికారులకు ఆదేశించారు. అనర్హులకు దక్కితే వారిపై చర్యలు తప్పవన్నారు. గురువారం బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లె గ్రామంలో సర్పంచి పెంచలయ్య అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రోజుకు ఓ అంశంపై గ్రామసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తప్పనిసరిగా ఆన్‌లైన్ చేయాలన్నారు. నోడల్ అధికారి ద్వారా వంద మందికి అక్కడికక్కడే పింఛన్లు, రేషన్‌కార్డులు జారీ చేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. మండలంలో ప్రతి పంచాయతీని బహిరంగ మల విసర్జన లేని గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కృష్ణయ్య, తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ చక్రవర్తి, సహకార సంఘం అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాపాడులో వాగ్వాదం

చాపాడు : మండల కేంద్రమైన చాపాడులో గురువారం జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు. అర్హులకు ఇళ్లస్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయడంలేదని స్థానిక మహిళలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పక్కనే ఉన్న పోలీసులు చరవాణులతో ఫొటోలు, వీడియోలు తీస్తుండగా జడ్పీటీసీ సభ్యుడు బాలనరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడం కూడా తప్పేనా అని ప్రశ్నించారు. ఇళ్లస్థలాల విషయమై స్థానిక నాయకుడు అక్బర్ సమాధానమిస్తుండగా నీవెవరు సభలో జవాబు చెప్పడానికి, రెవెన్యూ అధికారులున్నారు కదా అని జడ్పీటీసీ సభ్యుడు నిలదీశారు. ఏఎస్ రమణయ్య జోక్యం చేసుకుని ఎలాంటి వివాదాలు లేకుండా సభ జరుపుకోవాలని సర్దిచెప్పారు. ఆర్ఐ సుదర్శన్ స్పందించి ఇంటి స్థలం కావాలన్న మహిళ అర్జీ స్వీకరించామని, ఉన్నతాధికారులకు పంపామన్నారు. మండల ఉపాధ్యక్షుడు సానా నరసింహారెడ్డి మాట్లాడుతూ జన్మభూమి కమిటీ సభ్యుల్లో కొందరు అర్హులకు పథకాలు అందకుండా చూస్తున్నారని విమర్శించారు. ఎంపీపీ వెంకటలక్షుమ్మ, సర్పంచి షర్వీన్, ఎంపీటీసీ సభ్యురాలు భారతి పాల్గొన్నారు. మడూరు గ్రామసభలో తహసీల్దారు పుల్లారెడ్డి పాల్గొన్నారు. స్థానిక నాయకులు ప్రతాప్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకారవేతనాల మంజూరు పత్రాలను అందించారు.

మైదుకూరు : అర్హులందరికీ బియ్యంకార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ సూచించారు. గురువారం పురపాలికలోని 9వ వార్డులో వార్డుసభ్యురాలు సీఎన్ భారతీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుధాకర్‌యాదవ మాట్లాడుతూ పురపాలికకు 500 పక్కాగృహాలు మంజూరు చేయిస్తే 262 మంది మాత్రమే నిర్మించుకున్నారన్నారు. గృహాలు నిర్మించుకున్న వారికి రూ.4.62 కోట్లు అందించినట్లు చెప్పారు. సిమెంట్‌రోడ్లు, మురుగుకాలువలు, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. పురపాలిక అభివృద్ధికి రూ.55 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. నిధులు మంజూరైతే సిమెంటురోడ్లు, మురుగుకాలువలు లేని వీధులు ఉండవన్నారు. మైదుకూరులో నాలుగు చెరువులు, దువ్వూరులో ఒక చెరువును ఏటా తెలుగుగంగ ద్వారా నీరు నింపుకునేందుకు ప్రభుత్వం నుంచి శాశ్వత ఉత్తర్వులు తెప్పించానని వెల్లడించారు. అనంతరం బియ్యంకార్డులు, పింఛన్లు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, ఉప తహసీల్దారు నజీర్‌అహ్మద్, పురపాలిక ఛైర్మన్ రంగసింహ, నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, బీపీ సుధాకర్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసులు, దాసరిబాబు, దండు సుబ్బయ్య, భూమిరెడ్డి గంగన్న, నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

ఖాజీపేట : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు పార్వతి, ఎంపీడీవో వెంకటరమణ సూచించారు. మండలంలోని ఆంజనేయకొట్టాలు, కొత్తపేట గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలను అవగాహన కల్పిస్తూ ర్యాలీలు చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఎంఈవో ప్రసాద్, ఏపీవో ఓబులమ్మ, పశువైద్యాధికారులు సురేష్‌రెడ్డి, వైద్యాధికారిని సెల్వియా సాల్మోన్ పాల్గొన్నారు.

దువ్వూరు : పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే చంద్రబాబునాయుడి లక్ష్యమని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్, రాష్ట్ర పౌర సరఫరాలశాఖ ఛైర్మన్ మల్లేల లింగారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దజొన్నవరం, వెంకుపల్లె, జిల్లెళ్ల గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. వెంకుపల్లె గ్రామసభలో పుట్టా సుధాకర్ యాదవ్, మల్లేల లింగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. జలసంరక్షణకు పెద్దపీట వేస్తున్నారని, ప్రతి ఎకరాకు సాగునీటిని అందించాలనే ఆశయంతో ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని, నదుల అనుసంధానం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం పక్కాగృహాల పత్రాలు, ఉపకారవేతనాలు, సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీవో ఎ.వి.రమణారెడ్డి, గృహనిర్మాణశాఖ డీఈ రామ్మోహన్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు రవిశంకర్‌రెడ్డి, అన్నీ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


మైదుకూరు : గ్రామసభలో ప్రసంగిస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్


చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న రాష్ట్ర పౌరసరఫరాలశాఖ ఛైర్మన్ లింగారెడ్డి, పుట్టా, రెడ్యం

కాలమానిని ఆవిష్కరణ

దువ్వూరు, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) మండలశాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానిని, దైనందనిని గురువారం ఎమ్మార్సీలో ఎంఈవో సుబ్బరాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేసి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు జె.సుబ్బారెడ్డి, ప్రధానకార్యదర్శి ఎల్.కె.సుబహాని, జిల్లా ఉపాధ్యక్షుడు ఐ.రమేష్‌రెడ్డి, సంఘ నాయకులు ఖాదర్‌బాషా, పుల్లారెడ్డి, మధుసూదన్, భాస్కర్‌బాబు పాల్గొన్నారు.

చెంబుకు శవయాత్ర


మడూరులో చెంబుకు శవయాత్ర చేస్తున్న తహసీల్దారు, గ్రామస్థులు

చాపాడు, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని వినియోగించి ఆరోగ్యకరమైన సమాజాన్ని భావితరాలకు అందిద్దామని తహసీల్దారు పుల్లారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మడూరు గ్రామంలో అధికారులు, గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు చెంబుకు శవయాత్ర చేశారు. గ్రామవీధుల్లో ప్రదర్శనగా వెళ్తూ నినాదాలు చేశారు. అనంతరం కుందూనదిలో నిమజ్జనం చేశారు. మరుగుదొడ్ల వినియోగంపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇలా చేశామని చెప్పారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

చాపాడు, న్యూస్‌టుడే : అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలోని ఖాదర్‌పల్లెకు చెందిన సుకన్య(17) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు. మానసిక స్థితి బాగులేని సుకన్యకు తరచూ మందులు వాడుతుండేది. గత కొద్ది సంవత్సరాలుగా ఫిట్స్ వస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. ఈనెల 2న కట్టెల పొయ్యిమీద నీళ్లు కాచుతుండగా ఫిట్స్ రావడంతో దుస్తులకు నిప్పంటుకుని తీవ్రగాయలైనట్లు పేర్కొన్నారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత


బ్రహ్మంగారిమఠంలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థినులు

ఖాజీపేట, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని ఆర్ఈఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉషారాణి అన్నారు. మండలంలోని సిద్ధాంతిపురం, బుడ్డాయపల్లె గ్రామాల్లో గురువారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం(మైదుకూరు) : బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని గురువారం బ్రహ్మంగారిమఠం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఐదురోడ్ల కూడలిలో మానవహారం చేశారు. బహిరంగ మల విసర్జన చేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. ప్రధానోపాధ్యాయుడు సిద్ధయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైదుకూరు : గిరిజన గురుకుల విద్యాలయ విద్యార్థులు గురువారం మైదుకూరు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. విద్యాలయం నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ప్లకార్డులు పట్టుకుని ఇంటింటికి మరుదొడ్డిని నిర్మించుకుని రోగాలకు అడ్డుకట్ట వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వర్లు నాయక్, సంరక్షకుడు శ్యాంసన్‌సేత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మైదుకూరు : ప్రదర్శనలో పాల్గొన్న గిరిజన పాఠశాల విద్యార్థులు

ప్రొద్దుటూరు

సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే

కామనూరు (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పింఛను పథకం (సీపీఎస్)ను రద్దుపరచాలని కామనూరు ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది కోరారు. దీని వలన పదవీ విరమణ తరువాత ఆర్థిక ప్రయోజనాలకు దూరవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని కామనూరులో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో నోడల్ అధికారి అజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. 2004 సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైన వారు పదవీ వివరణ తరువాత ఆర్థిక భద్రత కోల్పోతున్నట్లు తెలిపారు. గత 13 ఏళ్ల నుంచి 280 మంది సిబ్బంది మృతిచెందినా బాధిత కుటుంబాలకు ఆధారం లేకపోవడం బాధాకరమన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానం అమల్లోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు తాలుకా ఏపీ నాన్-గెజెటడ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సోము వెంకటరమణ, వైద్యురాలు శ్రీకల్పన, సిబ్బంది మధుసుధాకర్ రావు, కవిత, రమాదేవి పాల్గొన్నారు.

పేదలకు చంద్రన్న కానుకలు

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగకు పేదలందరికీ చంద్రన్న కానుకలను ఉచితంగా ఇవ్వడం శుభపరిణామమేనని విపక్ష నేత మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైఎంఆర్‌కాలనీలోని 5వ వార్డుకు చెందిన బియ్యం పత్రాల దారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. అర్హులైన పేదలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీలరు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

ఊరంతా సంక్రాంతి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: సక్రాంతి పండుగను పురస్కరించుకుని ఊరంతా సంక్రాంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల పిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సంప్రదాయ పద్ధతిలో శనివారం ముగ్గులు, సోలో, బృంద నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఇలాంటి తెలుగు సంప్రదాయ పండుగకు తెలంగాణకు చెందిన యూబీఐ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ విజయ భాస్కర్ రెడ్డి సాన్సరర్‌గా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఔత్సాహికులైన విద్యార్థులు కళాశాల ఏవో జగదీశ్వరెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

నేటి నుంచి వాలీబాల్ పోటీలు

మైదుకూరు : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మైదుకూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం నుంచి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ నేషనల్ డైరెక్టర్ రమేష్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్టుకు రూ.8 వేలు, రూ.5వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు.

సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి : ఆది





జన్మభూమికి హాజరైనవారు చేనేత పింఛన్‌దారులకు నగదు అందజేస్తున్న మంత్రి ఆది, వరద, లింగారెడ్డి

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: 'ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, సంక్షేమ పథకాలు అందలేదని ఎవరూ దిగులు చెందాల్సిన అవసరం లేదు. జన్మభూమి- మా ఊరు పేరుతో ప్రభుత్వమే మీ చెంతకొస్తోంది. దీన్ని సద్వినియోగం చేసుకోవాల'ని రాష్ట్ర గిడ్డంగులు, మార్కెటింగు, పశుసంవర్ధక శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు పురపాలక 9, 10, 11, 12 వార్డుల కౌన్సిలర్లు రాగుల శాంతి, జయశంకర్, సావిత్రమ్మ, వి.ఎస్.ముక్తియారు అధ్యక్షతన, పుర ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం 'జన్మభూమి-మా ఊరు' సభలు జరిగాయి. శ్రీరాముల పేట కాన్పుల ఆసుపత్రిలో జరిగిన సభకు ముఖ్యఅతిథిగా మంత్రి ఆది హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బియ్యం పత్రం, పింఛన్లు, ఇంటి రుణాలు, సీసీదారులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, విద్యుత్తు, గ్యాస్, వీధిదీపాలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం సమకూర్చనుందని మంత్రి తెలిపారు. 50 ఏళ్లున్న చేనేత, బీడీ కార్మికులకు పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర జనాభా 5 కోట్లని సుమారు 50 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. ప్రొద్దుటూరుకు బీఎల్‌సీ కింద 1,250 ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ పురపాలికలో రూ.70 కోట్ల నిధులున్నా అధికారుల కొరత కారణంగా అభివృద్ధి చేయలేక పోతున్నామన్నారు. వరద కాల్వను రూ.182 కోట్లతో, మైలవరం డ్యాం నుంచి నీటి గొట్టాల పనులు రూ.130 కోట్లతో చేపట్టనున్నామన్నారు. ఇవి పూర్తయితే పట్టణ ప్రజలకు 24 గంటల పాటు తాగునీరు సరఫరా చేస్తామన్నారు. అనంతరం కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు నేర్చుకున్న 40 మంది మహిళలకు మిషన్లు, ఉపకార వేతనాలు, 226 మంది చేనేత పింఛన్‌దారుల్లో 77 మందికి మూడు నెలల నగదు, 149 మందికి నెల నగదును మంత్రి ఆది, మాజీ ఎమ్మెల్యే వరద, పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ లింగారెడ్డి, నీటి పారుదల సంస్థ డైరెక్టరు చెమికల పురుషోత్తమరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ అహమ్మద్‌హుస్సేన్, పుర ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన్మభూమి సభ ప్రత్యేకాధికారి వై.మధుసూదన్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ ఈడీ సరస్వతి, పుర కమిషనరు బండి శేషన్న, హౌసింగు శాఖ ఈఈ కృష్ణయ్య, మాజీ ఛైర్మన్ ఉండేల గుర్విరెడ్డి, సహకార గృహనిర్మాణ సంఘం ఛైర్మన్ కామిశెట్టిబాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్ బండి భాస్కర్‌రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈవీ.సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఘంటసాల వేంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కోనేటి సునంద, పిట్ట శ్రీనివాసులు, ఆనంద్, తలారి పుల్లయ్య, సీతారామిరెడ్డి, అంజి నూరి, ఫరీద్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కంకణం



గాదెగూడురులో మాట్లాడుతున్న ఎంపీపీ మెట్టుపల్లె దివ్య అనుజ్ఞ



కూలూరులో ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

గాదెగూడురు (రాజుపాళెం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని ఎంపీపీ మెట్టుపల్లె దివ్యఅనుజ్ఞ తెలిపారు. మండలంలోని గాదెగూడురు, కూలూరు గ్రామాల్లో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమాలు జరిగాయి. గాదెగూడురు,కూలూరు సర్పంచులు కమలమ్మ మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ఏవో అమర్‌నాథరెడ్డి మాట్లాడారు. చంద్రన్న కానుకలను ఎంపీపీ దివ్యఅనుజ్ఞ, జడ్పీటీసీ సభ్యులు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

● మండలంలోని కొర్రపాడు, రాజుపాళెం గ్రామాల సచివాలయాల్లో రోజూవారి జన్మభూమి మాఊరు కార్యక్రమాలను గురువారం జన్మభూమి పరిశీలకుడు మధుసూదనరెడ్డి తనిఖీ చేశారు.

ప్రొద్దుటూరు పురపాలిక : తెదేపా ప్రభుత్వం చేపట్టిన చంద్రన్న కానుకలు పేదల పాలిట పెన్నిధని తెదేపా రాష్ట్ర కార్యదర్శి, కౌన్సిలరు వి.ఎస్.ముక్తియారు పేర్కొన్నారు. గురువారం పురపాలిక పరిధిలోని 12వ వార్డులో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, మైనార్టీ కార్పొరేషన్ సంస్థ ఛైర్మన్లు మల్లేల లింగారెడ్డి, ఆర్. అహమ్మద్ హుస్సేన్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే పరిపాలన అని చంద్రబాబునాయుడు జన్మభూమి సభలను పెట్టారన్నారు. పుర ఛైర్మన్ ఆసం, కమిషనరు బండి శేషన్న, ఉండేల గుర్విరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ బియ్యం పత్రాలు

చెన్నమరాజుపల్లె (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంబంధించి అర్హులందరికీ బియ్యం పత్రాలు మంజూరు చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మల్లేల లింగారెడ్డి పునరుద్ఘాటించారు. జిల్లాకు అత్యధిక సంఖ్యలో కేటాయించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు తెలిపారు. గురువారం మండల పరిధిలోని చెన్నమరాజుపల్లెలో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన పదవి వల్ల బియ్యం పత్రాలు మంజూరుచేసేందుకు వీలైందన్నారు. చంద్రన్న సంక్రాంతి సరకులు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సరకులను అందజేశారు. సర్పంచి సుబ్బమ్మ, నోడల్ అధికారి అజయ్‌కుమార్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దారు వెంకటరెడ్డి, గృహనిర్మాణ ఏఈ వెంకటేశ్వర్లు, విద్యుత్తు ఏఈ రాజబాబు, ఈవో పీఆర్డీ హసీనా, వెలుగు ఏపీఎం సుజాత, ఉపాధిహామీ ఏపీవో జగదీష్‌రెడ్డి, సాక్షరభారత్ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


● మండల పరిధిలోని కామనూరులో జన్మభూమి సభ నిర్వహించారు. సర్పంచి కిరణ్‌కుమార్ యాదవ్, ఎంపీటీసీ అనురాధ గర్భిణులకు సీమంతం నిర్వహించారు. బియ్యం పత్రాలు, ఫించన్లు, పక్కా గృహాలు, ఇతర అవసరాల కోసం స్థానికుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ప్రొద్దుటూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
పచ్చిమిరప	30
టమోటాలు	10
బెండకాయలు	50
మటిక్కాయలు	42
వంకాయలు	30
బీట్‌రూట్	50
బంగాళదుంప	30
కాకర	50
క్యాలీఫ్లవర్ (ఒక పువ్వు)	50
అల్లం	70
చిక్కుడు	40
క్యారెట్	70
ఎర్రగడ్డలు (పాతవి)	50
ఎర్రగడ్డలు (కొత్తవి)	66
క్యాబేజీ	42
మునక్కాయలు	50
బీన్స్	120
దొండ	30

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	420
చికెన్	150
చికెన్ స్కిన్‌లెస్	160
నాటుకోడి మాంసం	320
100 గుడ్లు	500
చేపలు	130

తెరపై ఈనాడు

బీవీఎస్ : గరుడ వేగ, **వెంకటేశ్వర :** ఎంసీఏ **సుధ :** హలో **అర్చన :** జై లవకుశ **ఆరవేటి :** హంటర్ **శ్రీసాయిరాజేశ్వరి సినీహబ్ :** ఒక్క క్షణం, జ్యూమన్‌జి, 2 కంట్రీస్

అందుబాటులో ఎన్‌టీఆర్ వైద్యసేవలు



ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కౌంటర్లు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: తమ ఆసుపత్రి ద్వారా గురువారం నుంచి పట్టణ ప్రజలకు ఎన్‌టీఆర్ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చామని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని స్థానిక గాంధీరోడ్డులోని శ్రీమదన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన, ఎముకలు, కీళ్లవిభాగానికి చెందిన ఎండీ డాక్టర్.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం నూతనంగా స్థానిక ఆసుపత్రిలో ఎన్‌టీఆర్ వైద్యసేవలను ప్రారంభించారు. రోగులు ఇక నుంచి దూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా తమ ఆసుపత్రిలో ఎన్‌టీఆర్ వైద్య సేవలను అందిస్తామన్నారు. బియ్యం, ఆరోగ్యశ్రీ పత్రాలు కలిగిన వారికి ఉచితంగా వైద్యసేవలు అందిస్తామన్నారు. అత్యవసర, రోడ్డు ప్రమాదాల కేసులతోపాటు విరిగిన ఎముకలకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తామన్నారు. ఈహెచ్‌ఎస్ ద్వారా ఉద్యోగులు, పింఛనుదారులు వారి కుటుంబ సభ్యులు, వర్కింగు జర్నలిస్టులకు ఎన్‌టీఆర్ వైద్యసేవ (ఎముకలకు మోకాళ్ల కీళ్లమార్పిడి) శస్త్రచికిత్సలు చేస్తామని డాక్టర్.కిరణ్‌కుమార్‌రెడ్డి వివరించారు. తమ ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలూ అందుబాటులో ఉంటారన్నారు. ఆసుపత్రిలో ఎన్‌టీఆర్ వైద్యసేవలు వినియోగించుకోవడానికి సూచనలు, సలహాల కోసం ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేశామని వివరించారు.

చెమికలకు ఆత్మీయ సన్మానం



చెమికల పురుషోత్తంరెడ్డి ఆత్మీయ సన్మానంలో యువకులు

గాంధీరోడ్డు (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: పట్టణ శివారులోని పీడబ్ల్యూడీ కార్యాలయం వీధిలో రాష్ట్ర నీటిపారుదల సంస్థ (ఏపీఎస్ఐడీసీ) డైరెక్టర్ చెమికల పురుషోత్తంరెడ్డిని స్థానికులు ఘనంగా సన్మానించారు. గురువారం యువకులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెమికల పురుషోత్తంరెడ్డికి జ్ఞాపికను బహూకరించి దుశ్శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో చెమికల సోమశేఖర్ రెడ్డి, శ్రీనివాస, గోవిందస్వామి, చిరంజీవిరెడ్డి, చరణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం



పత్తి నిల్వను కాపాడుకుంటున్న రైతు జైపాల్

కొర్రపాడు (రాజుపాళెం), న్యూస్‌టుడే: మండలంలోని కొర్రపాడు గ్రామంలో గురువారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన జైపాల్ అనే రైతు నిల్వ చేసుకున్న పత్తి మండెకు విద్యుదాఘాతంతో నిప్పు అంటుకుంది. దీంతో పొగలు దట్టంగా రావడంతో కనుగొని మంటలను అదుపుచేసి పత్తి నిల్వలను కాపాడారు. దీంతో లక్షల విలువైన పత్తి నిల్వలు రైతుకు దక్కాయి. స్థానికులు అందరూ గుమికూడి ఇంటిలోని నిప్పు అంటుకున్న పత్తి నిల్వలను బయటికి తీసుకువచ్చారు.

ప్రొద్దుటూరు

కాలమానిని ఆవిష్కరణ

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ 2018 కాలమానిని గురువారం స్థానిక కార్యాలయంలో కమిషనరు బండి శేషన్న ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ ఎంటీఎఫ్ జిల్లా సమన్వయకర్త ఎస్ఎండీ రఫీఉద్దీన్, ప్రధాన కార్యదర్శి మురళీధర్, కార్యదర్శి వీరా శేఖర్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి అనుమతి అవసరం

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అనుమతిని ప్రభుత్వం నుంచి ఇప్పించాలని కోరుతూ ఆ శాఖ కమిటీ సభ్యుడు జింకా సుబ్రహ్మణ్యం గురువారం మంత్రి ఆదిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రంథాలయ భవనాన్ని నిర్మించడానికి పురపాలిక సంఘం స్థలం ఇవ్వడానికి కౌన్సిల్ తీర్మానించిందన్నారు. నిర్మాణ పనులకు అవసరమయ్యే నిధులు గ్రంథాలయ శాఖ రూ.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. కలెక్టరు అనుమతి కూడా ఇచ్చారని తెలిపారు. చివరిగా రాష్ట్ర పురపాలక సంఘం పరిపాలన విభాగం అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉందని మంత్రికి విన్నవించారు. మంత్రి స్పందిస్తూ ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు.



మంత్రికి వినతి పత్రానిస్తున్న జింకా సుబ్రహ్మణ్యం తదితరులు

శాంతియుత పోరాటంతోనే.. పింఛన్లు పంపిణీ

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: వైకాపా ఆధ్వర్యంలో శాంతి పోరాటాలు చేసినందు వల్లే చేనేత కార్మికులకు పింఛన్లు దక్కాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ధర్నాలు, ఆందోళనలు, దీక్షల్లో పాలుపంచుకున్న వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. అర్హులైన 77 మంది చేనేత పింఛన్ల పంపిణీ కోసం పురపాలక కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష గురువారం 8వ రోజుకు చేరింది. జన్మభూమి మా ఊరు సభలో 77 మందికి పింఛన్లను మంత్రి ఆది, తెదేపా నియోజక వర్గ బాధ్యుడు వరదరాజులురెడ్డి, పుర ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్ తీసుకున్న చేనేతల సమక్షంలో ఎమ్మెల్యే మధ్యాహ్నం దీక్ష విరమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు తాను సిఫార్సు చేయలేదనే విషయం తెలుసుకుని వీరి పింఛన్లు రద్దు చేయాలని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు వరదరాజుల రెడ్డి అధికారులపై ఒత్తిడి తెచ్చారన్నారు. వీరికి అర్హత లేదని ఆయన తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో మూడు నెలలుగా రాత్రింబవళ్లు నిరసన, భిక్షాటన, దీక్ష, వంటా వార్పు, రిలేనిరాహదీక్షలు చేయించి రోడ్డుకీడ్చారన్నారు. అయినా బెదిరిపోకుండా గాంధీ మహాత్ముడు, అమరజీవి పొట్టి శ్రీరాములు బాటలో శాంతియుత పోరాటాలు చేశామన్నారు. దాని ఫలితమే నేడు పింఛన్లు అందాయన్నారు. ఎంతటి సమస్య అయినా శాంతి పోరాటాలతోనే పరిష్కారమవుతుందని వరద తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే దీక్ష చేసి ఏం సాధిస్తారని అవహేళనగా మాట్లాడటం సరికాదని వరదకు సూచించారు. పరోక్షంగా న్యాయం, ధర్మం, పేదరికాన్ని హేళన చేసినట్లేనని వ్యాఖ్యానించారు. 77 మందికి సంక్రాంతి పండుగకు 10వ తేదీ ఉదయం పది గంటలకు కొత్త దుస్తులు కొనిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విపక్షనేత మురళీధర్‌రెడ్డి, పోసా భాస్కర్, చిప్పగిరి ప్రసాద్, కౌన్సిలర్లు, చేనేత పింఛన్‌దారులు పాల్గొన్నారు.



పింఛను లబ్ధిదారులతో ఎమ్మెల్యే రాచమల్లు

ప్రాణ రక్షణ కోసం ఆందోళన

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీరాములపేటకు చెందిన తనకు సొంత అన్న నుంచి ప్రాణహాని ఉందని రాజశేఖర్ అనే వ్యక్తి ఆరోపించారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద బైఠాయించి తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఆస్తి తగాదాలున్నందున తనపై దాడుల కుపాల్పడ్డారని, దీనిపై 3వ పోలీసు ఠాణాకు ఫిర్యాదు చేశామన్నారు. ఇంతవరకు కేసు నమోదుకాలేదని తెలిపారు. దీంతో ఇంటికి తాళాలు వేసి బయటకు పంపినట్లు చెప్పారు. దీనిపై ఉప తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి వివరణ కోరగా ఈ వ్యవహారం ఆస్తి తగాదాలకు సంబంధించినందున కోర్టుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు.



ప్రాణరక్షణ కోరుతున్న రాజశేఖర్

రక్తదానం మహాదానం



రక్తదానం చేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ హరినారాయణ

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: అన్నింటికంటే రక్తదానం మహాదానమని ఒంటేరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక లూయీ బ్రెయిల్ జయంతిని పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సంస్కృతీ స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా లూయీ బ్రెయిల్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డా॥ వరుణ్‌కుమార్‌రెడ్డి, రాయలసీమ వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డా॥ సూరాగోపాల్‌రెడ్డి మాట్లాడారు. శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హరినారాయణతో పాటు మరో 64 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీవీరామన్ సైన్సు క్లబ్ ఉపాధ్యక్షులు విజయమోహన్‌రెడ్డి, ఎన్నెసెస్ యూనిట్ అధికారి వేంకటేశ్వరరెడ్డి, తాత్కాలిక ప్రిన్సిపల్ శ్రీకాంత్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ స్ఫూర్తి లూయీ

కడప ఏడురోడ్లు, అరవిందనగర్ (కడప): లూయీ బ్రెయిలీ సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకమని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అన్నారు. నగరంలోని శంకరాపురంలోని అంధుల పాఠశాలలో ఉన్న లూయీ బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని విగ్రహానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి పూలమాల వేసి అంజలి ఘటించారు. అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ అని, ఆయన తనకున్న అంధత్వంతో ఎన్నో శిఖరాలు అధిరోహించి ప్రపంచానికి మార్గదర్శకుడయ్యాడని శ్లాఘించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్న సుబ్బయ్య, బీఎన్‌బాబు, వీరారెడ్డి, చంద్రాయుడు పాల్గొన్నారు.

ఆలోచన..రహదారిని పరిశుభ్రం చేసింది...

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: ఒక ఆలోచన..జీవితానే మార్చేస్తుందని భావించినట్లున్నారు దస్తగిరి పేటవాసులు. చిన్నపాటి ఆలోచనతో పరిసరాలను పరిశుభ్రం చేసుకున్నారు. వివరాలు పరిశీలిస్తే ప్రొద్దుటూరు దస్తగిరిపేట అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఈ పేట 15/160 సంఖ్య గల ఇంటి సందులో మురుగు కాల్వ పక్కన, విద్యుత్తు నియంత్రిక వద్ద బహిరంగంగా మూత్ర విసర్జన, చెత్తాచెదారం వేస్తున్నారు. ఈ సందు సీసీదారంతా దిబ్బలా మారుతోంది. దీంతో దుర్వాసన, దోమల దాడి, జిన్నారోడ్డులో నుంచి వచ్చే ఆకతాయిల సంచారం అధికమై స్థానికులకు పెద్ద తలనొప్పిగా మారింది. దీనిపై స్థానికులు పురపాలక సంఘం అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం. ఈ సమస్యకు పరిష్కారం లేదా అని స్థానికులు తెగ ఆలోచించే వారు. చెత్త వేయనీయకుండా ఒక వృద్ధురాలికి నెలకు రూ.3వేలు జీతం ఇచ్చి కాపలా పెట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. స్థానికుడైన గుర్రం వేంకటేశ్వర్లకు బుర్రలో ఓ ఆలోచన తట్టింది. అనుకున్నదే తడవుగా స్థానికులందరినీ కలిసి తనకొచ్చిన ఆలోచనను పంచారు. ఆపై ఆచరణలోకి తీసుకొచ్చారు. కాల్వ, విద్యుత్తు నియంత్రిక వద్ద పడేసిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించారు. సీసీదారిని పరిశుభ్రం చేయించారు. నీటితో కడిగించారు. ఆ తరువాత నాపరాయి బండలను తీసుకొచ్చి పసుపు, కుంకుమ బొట్లు పెట్టి పూజ చేశారు. ఆరోజు నుంచి నేటి వరకు మూత్ర విసర్జన, చెత్త వేసే వారు భయంతో పరుగు పెడుతున్నారు. గత నెల 25వ తేదీన ఈ పూజా కార్యక్రమాన్ని చేశామని స్థానికులు తెలిపారు. ఇప్పుడు మా వీధంతా శుభ్రంగా ఉండటంతో ఆరోగ్యంగా సంతోషంగా గడుపుతున్నాం. ఈ విషయాన్ని తెలుసుకున్న పురపాలిక అధికారులు ప్రశంసించి నియంత్రికకు ఒక ప్రకటన పత్రాన్ని కూడా అతికించి వెళ్లారు.





దస్తగిరిపేటలో మురుగు కాల్వ పక్కన పసుపు, కుంకుమ బొట్లు పెట్టిన రాళ్లు.. విద్యుత్తు నియంత్రిక వద్ద ఇలా..

ఎర్రచందనం అక్రమ రవాణా అడ్డుకోవడం బాధ్యత

వనిపెంట(మైదుకూరు), న్యూస్‌టుడే : ఎర్రచందనం వృక్షసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎర్రచందనం అక్రమరవాణా నిరోధక కార్యదళం డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు సహకరించినప్పుడే పూర్తిస్థాయిలో నిరోధించవచ్చన్నారు. గురువారం మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె సుగాలితండాలో ఎర్రచందనం అక్రమ రవాణాతో తలెత్తే పరిణామాలపై అవగాహన కల్పించారు. లఘుచిత్రం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసే ప్రయత్నం చేశారు. డీఆర్వో మాట్లాడుతూ వందలాది మంది స్మగ్లర్లను అరెస్టు చేసి ఎర్రచందనం అక్రమరవాణాను అడ్డుకుంటున్నామన్నారు. వృక్షాలను నరకకుండానే అడ్డుకట్ట వేసేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఎక్కడైనా ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిస్తే 180042500425 నంబరు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. డీఆర్వో కె.దుర్గారాంప్రసాద్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఎస్.పాపారావు, సుబ్రహ్మణ్యం, రమేష్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీఆర్వో దుర్గారాంప్రసాద్

మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ

మైదుకూరు, న్యూస్‌టుడే : కుట్టు శిక్షణ పొందిన ముస్లిం మైనార్టీ మహిళలకు గురువారం మైదుకూరులోని బాలాజీనగర్‌లో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ముబీన్ మహిళా మండలి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వంద మంది మహిళలకు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నౌమాన్, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ పంపిణీ చేశారు. మరో 300 మందికి కుట్టులో శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లను అందజేయాలని మైనార్టీ కార్పొరేషన్ అధికారులను పుట్టా కోరారు. తెదేపా నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, అమీర్‌బాబు, సుభలక్షుమ్మ, పురపాలిక ఛైర్మన్ రంగసింహ, వార్డు సభ్యురాలు సీఎన్ భారతీదేవి పాల్గొన్నారు.

పులివెందుల

ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు లేదా..?

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు లేదా అని వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్ ప్రశ్నించారు. స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ప్రజాసమస్యలపై ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడే క్రమంలో మైకును లాక్కోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రొటోకాల్ నిబంధనలను తుంగలో తొక్కేసి జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించిన సభావేదికపై పలువుర్ని కూర్చోబెట్టడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చంద్రమౌళి, బాబావలి, సంపత్, మాధవ్, పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే..

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: 'జన్మభూమి - మాఊరు' గ్రామసభల ద్వారా గ్రామాల్లోని సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపుతామని తహసీల్దార్ సుబ్బరామయ్య అన్నారు. గురువారం తెలికి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

ప్రమాదం సంభవించేవరకూ పట్టించుకోరా?





ఉలిమెల్ల రోడ్డు మార్గంలో సూచిక ఫలకానికి అల్లుకున్న పిచ్చిమొక్కలు.. ముళ్లపొదల్లో సూచికబోర్డు ఇలా.. రోడ్డు మార్జిన్లో పెరిగిన పిచ్చిమొక్కలు

పులివెందుల, న్యూస్‌టుడే: పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రోడ్డు మార్గాల్లో ఆర్‌అండ్‌బీ అధికారులు సూచిక ఫలకాలను ఏర్పాటుచేశారు. రహదారి ఏ ప్రాంతానికి వెళుతుందో. . ప్రమాదకర మలుపులు ఎక్కడ ఉన్నాయో.. నెమ్మదిగా వాహనాన్ని నడపాలి.. ఇలా పలు జాగ్రత్తలు తెలుపుతూ ఈ సూచిక ఫలకాలను ఏర్పాటుచేశారు. అయితే వీటి పరిస్థితి నేడు అధ్వానంగా మారింది. కొన్నేళ్ల క్రితం రహదారి పక్కన ఏర్పాటుచేసిన ఈ సూచిక ఫలకాల చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో వాహనచోదకులకు సూచికబోర్డులు కన్పించని పరిస్థితి ఏర్పడింది. ఈ బోర్డులు కన్పించకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు మార్గంలో రాత్రిపూట వెళుతున్న వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. కొన్ని సూచికబోర్డులు విరిగిపోయాయి. అధ్వాన స్థితికి చేరుకున్న వీటి నిర్వహణ సరిగా లేకపోవడంతోనే నేడు అవి కనమరుగవుతున్నాయని వాహనచోదకులు ఆరోపిస్తున్నారు. అలాగే రోడ్డుకు ఇరుపక్కల పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు కూడా పెరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

● పులివెందుల - వీరపునాయునిపల్లె, పులివెందుల - కదిరి, పులివెందుల - అంబకపల్లె తదితర రహదారి మార్గాల్లో ఏర్పాటుచేసిన సూచిక ఫలకాలు దెబ్బతిన్నాయి. ఈ మార్గాల్లో నిత్యం ప్రయాణించే వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మలుపుల వద్ద ఏర్పాటుచేసిన కొన్ని ఫలకాలు దెబ్బతినడంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

ముళ్లపొదలు తొలగిస్తాం...

రోడ్డు సూచికల పరిస్థితిని ఆర్‌అండ్‌బీ డీఈ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా.. దెబ్బతిన్న సూచికబోర్డులకు మరమ్మతు చేస్తామని, అవసరమైతే కొత్తవి ఏర్పాటుచేస్తామని, రహదార్లకు ఇరుపక్కల పెరిగిన ముళ్లపొదలను తొలగిస్తామని చెప్పారు.

పరిశుభ్రత ఆవశ్యకత తెలుసుకోవాలి



మానవహారంలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

తొండూరు, న్యూస్‌టుడే: మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇక్కడి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం తొండూరులో స్వచ్ఛాంధ్రపై విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే జీవితంలో లోటుపాట్లు ఉండవని వ్యాఖ్యానించారు. ప్రజలకు అవగాహన లేక ఎక్కడ పడితే అక్కడ చెత్తను గుట్టలు గుట్టలుగా వేస్తున్నారని, దీంతో అనేక రోగాలు జనబాహుళ్యంపై దాడిచేస్తున్నాయన్నారు. విద్యార్థులు పరిశుభ్రత ఆవశ్యకతను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంతోనే మహిళలకు ఆత్మగౌరవం

అంకాళమ్మగూడూరు (సింహాద్రిపురం), న్యూస్‌టుడే: గ్రామాల్లో మహిళల ఆత్మగౌరవం ఉండాలంటే ప్రతి ఇంట ఖచ్చితంగా మరుగుదొడ్డిని నిర్మించాలని సింహాద్రిపురం వైఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు, అంకాళమ్మగూడూరు జిల్లాపరిషత్తు విద్యార్థులు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. సింహాద్రిపురం కళాశాల వద్ద విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ భాస్కరరెడ్డి బహుమతులను అందించారు. అనంతరం గ్రామంలో ర్యాలీని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.



ర్యాలీ చేస్తున్న వైఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినులు

పులివెందులపై నిధుల వర్షం

ముఖ్యమంత్రి సభలో వైకాపా ఎంపీ తీరు సరికాదు ● శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: స్థానిక ధ్యాన్ చంద్ క్రీడామైదానంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పులివెందుల ప్రాంత అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలని శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి అన్నారు. స్థానిక సరస్వతి విద్యామందిర పాఠశాలలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పోతిరెడ్డిపాలెం నుంచి పైడిపాళెం ప్రాజెక్టు నిర్మాణాలకు 2004 నుంచి 2014 వరకు అప్పటి ప్రభుత్వాలు రూ. 4,500 కోట్లు వ్యయం చేస్తే తెదేపా ప్రభుత్వం గడిచిన మూడేళ్లల్లో రూ.2 వేల కోట్లు వ్యయం చేసినట్టు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో తెదేపా గెలవకపోయినా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల మాదిరిగానే అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని చెప్పారు. పులివెందుల పురపాలిక మరింత అభివృద్ధి చెందేందుకు సుమారు రూ.70 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గానికి కేటాయించిన 2 వేల కొత్త పింఛన్లతో పాటు అదనంగా మరో 1600 పింఛన్లు ఇవ్వాలని కోరగా.. వెనువెంటనే మంజూరుకు అనుమతి ఇచ్చారని చెప్పారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. హార్టీకల్చర్ హబ్, దిగుబడి అమ్మేందుకు మార్కెట్ వసతి కూడా ఏర్పాటుచేసేందుకు చర్యలు చేపడతానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సభలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తీరు సరిగా లేదన్నారు. ఎంపీ ప్రవర్తించిన మాదిరిగా తామూ ప్రవర్తిస్తే వైకాపా అధినేత జగన్ చేసే ప్రజాసంకల్పయాత్రకు అడుగడుగునా అడ్డంకులు ఏర్పడవా అని ప్రశ్నించారు. వైకాపా అధినేత పాదయాత్రలో అబద్ధాలు చెప్తూపోతున్నా ఏనాడూ తాము అడ్డగించలేదన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ తెదేపా నాయకత్వ శిక్షణ శిబిరం డైరెక్టర్ రాంగోపాల్‌రెడ్డి, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి మండలి కమిటీ ఛైర్మన్ నంద్యాల హేమాద్రిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, నాయకుడు అన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి

ఎల్‌సీ తీసుకోకుండా విద్యుత్తు స్తంభం ఎక్కి...

విద్యుదాఘాతంలో ఎడమ చేయి కోల్పోయిన కాపలాదారు



పూర్తిగా కాలిపోయిన పుష్పరాజు ఎడమచేయి

చక్రాయపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాను నిలిపివేయకుండానే విద్యుత్తు స్తంభం ఎక్కిన విద్యుత్తు శాఖ చిరుద్యోగి ఒకరు విద్యుదాఘాతానికి గురై తన ఎడమ చేతిని పూర్తిగా పోగొట్టుకున్న వైనం చక్రాయపేట మండలం కొండవాండ్లపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. చక్రాయపేట దళితవాడకు చెందిన పుష్పరాజు కొంతకాలంగా చక్రాయపేట ఏపీఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో కాపలాదారుగా పనిచేస్తున్నారు. స్థానిక మండలానికి సమీపంలో కొండవాండ్లపల్లె గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కొత్తగా విద్యుత్తు తీగలు బిగిస్తున్నారు. వారికి సహాయంగా వెళ్లిన పుష్పరాజు (39) ఎల్‌సీ తీసుకోకుండానే విద్యుత్తుస్తంభం ఎక్కి తీగను చేతితో పట్టుకున్నాడు. ఆ తీగలో విద్యుత్తు ప్రవహిస్తుండడంతో అతని ఎడమ చేయి పూర్తిగా కాలిపోయింది. అక్కడ ఉన్నవారు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన విద్యుత్తుశాఖ వర్గాల్లో ఆవేదనను నింపింది. ఏడీ శ్రీకాంత్, ఏఈ భరత్‌కుమార్‌రెడ్డి బాధితుడ్ని పరామర్శించారు. ప్రస్తుతం పుష్పరాజు ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ ఎడమచేయి మాత్రం తీసి వేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.

స్వచ్ఛభారత్ లక్ష్యాలను అధిగమించాలి

వేంపల్లె, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ లక్ష్యాలను అధిగమించాలని ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ వెంకటబసవరావు అన్నారు. మండలంలోని కుమ్మరాంపల్లెలో గురువారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్, స్వచ్ఛ భారత్ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి గంగయ్య, అకడమిక్ డీన్ హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కృష్ణయ్య, ఆర్థిక అధికారి సురేష్‌బాబు, ఓడీఎఫ్ ఆర్గనైజర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో విద్యార్థుల మానవహారం : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం అందరి బాధ్యత అని తెలియజేస్తూ వేంపల్లెలో గురువారం జూనియర్ కళాశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వాసవి, అక్షర, దేవి జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ రాయవరం సురేంద్ర, విజయభారతి, రామచంద్ర, శ్రీకాంత్‌రెడ్డి, పీడీ వేణుగోపాల్, అశోక్‌కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




వేంపల్లెలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

పులివెందులలో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోట	5
ఉల్లిగడ్డలు	40
బంగాళదుంపలు	20
బెండకాయలు	30
వంకాయలు	20
క్యారెట్	60
ముల్లంగి	30
మిరపకాయలు	30
కాకర	40
చిక్కుడు	40
బీన్స్	30
మటిక్కాయలు	40
బీట్రూట్	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	420
స్కిన్‌లెస్ (చికెన్)	180
100 గుడ్లు	380
డజను	54
చేపలు	100

తెరపై ఈనాడు

సుజాత : 2 కంట్రీస్
శ్రీనివాస: 2 కంట్రీస్ ,
లక్ష్మి : ఒక్కక్షణం
మారుతీ :ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
వేంపల్లె :
వేంకటేశ్వర- ఎంసిఎ,
తిరుమల - 2 కంట్రీస్,
నూర్జహాన్ - హలో

పులివెందుల

వంతెన నిర్మాణాలు సీఎం దృష్టికి..

పులివెందుల గ్రామీణ : నల్లపురెడ్డిపల్లె నుంచి పంచలింగాలకోనకు వెళ్లే దారి, గుండాలయకోనకు వెళ్లే దారుల్లో వంతెనలు నిర్మించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు మండల తెదేపా అధ్యక్షుడు సి.ఈశ్వర్‌రెడ్డి గురువారం తెలిపారు. పులివెందుల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ మేరకు అర్జీ ఇచ్చామని తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి



పులివెందుల: మాట్లాడుతున్న శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి



టి.వెలమవారిపల్లెలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రత్యేక అధికారి శ్రీనివాసులురెడ్డి తదితరులు



యర్రబొమ్మనపల్లె(చక్రాయపేట) : సర్పంచితో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



పులివెందుల గ్రామీణ: పిచ్చిమొక్కలను తొలగిస్తున్న విద్యార్థినులు



కొండ్రెడ్డిపల్లె (వేముల) : మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాసులు

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టినట్టు రాష్ట్ర శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి అన్నారు. స్థానిక సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో, బ్రాహ్మణపల్లె గ్రామంలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీబీఆర్ - గండికోట ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారని అన్నారు. వర్షాలు పడికపోయినా రెండేళ్ల పాటు తాగు, సాగునీటికి ఇబ్బంది లేని రీతిలో ప్రాజెక్టుల్లో కృష్ణా జలాలను నింపామని ఆయన చెప్పారు. ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి మండలి కమిటీ ఛైర్మన్ నంద్యాల హేమాద్రిరెడ్డి, పురపాలిక కమిషనర్ మధుసూదన్‌రెడ్డిలు కూడా మాట్లాడారు. అనంతరం వారు పింఛన్లు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు పుచ్చా ప్రసాద్‌రెడ్డి, రాయలసీమ తెదేపా నాయకత్వ శిక్షణ శిబిరం డైరెక్టర్ రాంగోపాల్‌రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

టి.వెలమవారిపల్లె(వేంపల్లె) : ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మండలంలోని టి.వెలమవారిపల్లె, నాగూరులలో జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. తహసీల్దారు ప్రభాకరరెడ్డి, ఎంపీడీవో వెంకటరమణయ్య, ఏవో జ్యోత్స్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

యర్రబొమ్మనపల్లె(చక్రాయపేట): ప్రజా సమస్యలను పరిష్కరించు కోవడానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఎంపీడీవో విజయమ్మ పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో విజయమ్మ యర్రబొమ్మనపల్లె గ్రామంలో, తహసీల్దారు కల్లూరుపల్లె గ్రామంలో అధ్యక్షత వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పింఛనుపత్రాలు, బియ్యంకార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రవీంద్రనాయక్, ఉప తహసీల్దారు రెడ్డెన్న, వ్యవసాయాధికారి సంజీవరెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ భరత్‌కుమార్‌రెడ్డి, పశువైద్యాధికారి జ్యోస్న తదితరులు పాల్గొన్నారు.

కొండ్రెడ్డిపల్లె (వేముల): జన్మభూమి కార్యక్రమంతోనే గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రత్యేకాధికారి శ్రీనివాసులు అన్నారు. కొండ్రెడ్డిపల్లె, నల్లచెరువుపల్లె గ్రామాల్లో సర్పంచులు నారాయణరెడ్డి, సుబ్బరాయుడు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను విడతలవారీగా పరిష్కరించేందుకు జన్మభూమి గ్రామసభలు చక్కగా దోహదపడుతున్నాయన్నారు. తహసీల్దార్ చిన్నయ్య, ఎంపీడీవో శివరాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇదో చక్కని అవకాశమన్నారు. మండల విద్యాధికారి రాంమోహన్‌రెడ్డి, వైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, వ్యవసాయాధికారి శ్రీవాణి, పశువైద్యాధికారి శ్రీవాణి, గృహనిర్మాణశాఖ ఏఈ శ్రీనివాసులు, ఉపాధిహామీ ఏపీవో గంగరాజు, వెలుగు ఏపీవో గురురాజ్ వారి శాఖల ప్రగతి వివరించారు. అనంతరం లబ్దిదారులకు చంద్రన్నకానులను, బియ్యంపత్రాలను పంపిణీచేశారు. వైద్యశిబిరం ఏర్పాటు చేసి రోగులకు చికిత్సలు చేశారు.

పులివెందుల గ్రామీణ : పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం అవుతాయని ప్రధానాచార్యులు ప్రసాద శాస్త్రి అన్నారు. పులివెందులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర సాధనపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణ, జయమ్మ కాలనీ సమీపంలోని పరిసరాల్లో పిచ్చిమొక్కలను తొలగించారు.

లింగాల : ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రజలకు అందించేలా ప్రతి ఒక్క అధికారి కృషిచేస్తారని మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం పేర్కొన్నారు. గురువారం బోనాల, కర్ణపాపాయపల్లె పంచాయతీల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారమే జన్మభూమి ఉద్దేశమన్నారు. రెండు పంచాయతీల నుంచి పింఛన్లు, బియ్యపుపత్రాలు మంజూరు చేయాలంటూ అధికారులకు వినతిపత్రాలు అందించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, బహిరంగ మలవిసర్జనకు అడ్డుకట్ట వేయాలని బోనాల విద్యార్థులు, ఇప్పట్ల ప్రతిభ విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు ఖాసిం, వ్యవసాయాధికారి నాగభూషణరెడ్డి హాజరయ్యారు.

జన్మభూమి సమావేశం రసాభాస

ఆర్.తుమ్మలపల్లె(పులివెందుల గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని ఆర్.తుమ్మలపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి మహేశ్వరరెడ్డి అధ్యక్షతన గురువారం జన్మభూమి-మాఊరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం తొలుత మామూలుగానే సాగగా చివరికి వచ్చే సరికి రసాభాసగా మారింది. ఎంపీడీవో అక్రమ్‌బాషా మాట్లాడుతూ సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నామని, ప్రజలు వారి వారి సమస్యలను అర్జీల రూపంలో రాసివ్వాలని కోరారు. ఆయా శాఖల అధికారులు వారి ద్వారా ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. గ్రామంలోని ఎయిడెడ్ పాఠశాలలో మరుగుదొడ్లు ఉపయోగించకుండా ఉపాధ్యాయులు తాళాలు వేయడంతో విద్యార్థులు రోడ్ల పక్కన మూత్రవిసర్జన చేస్తున్నారని, ఇలాగైతే స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర సాకారం ఎలా అవుతుందని ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి ప్రశ్నించారు. ఎంఈవో వీరారెడ్డి మాట్లాడుతూ పరిశీలించి మరుగుదొడ్లను వినియోగంలోకి తెస్తామని తెలిపారు. గ్రామంలో గృహనిర్మాణ శాఖకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికలోను, బిల్లుల మంజూరులోను అవకతవకలు జరిగాయని సర్పంచి మహేశ్వరరెడ్డి సమావేశం దృష్టికి తెచ్చారు. నాలుగు ఇళ్లు నిర్మించకున్నా బిల్లులు చేశారని, ఆ లబ్ధిదారుల పేర్లను చెప్పాలని గ్రామస్థులు కూడా పట్టుపట్టారు. హౌసింగ్ ఏఈ ఆజాద్ సమాధానం చెప్పలేకపోవడంతో ఇది వివాదాస్పదం అయింది. చివరికి ప్రత్యేకాధికారి నాగరాజు, ఇతర అధికారులు జోక్యం చేసుకుని సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది.



ఆర్.తుమ్మలపల్లె(పులివెందుల గ్రామీణ) : వివరాలు చెప్పాలని హౌసింగ్ ఏఈని అడుగుతున్న సర్పంచి, గ్రామస్థులు

నేడు మంత్రి రాక

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: హిమకుంట్లలో శుక్రవారం నిర్వహించే జన్మభూమి గ్రామసభకు మంత్రి ఆదినారాయణరెడ్డి రానున్నారని జడ్పీటీసీసభ్యుడు పోరెడ్డి ప్రభాకరరెడ్డి తెలిపారు. అలాగే గ్రామంలో సుమారుగా రూ.4.50 కోట్లతో నిర్మించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభిస్తారని, కార్యక్రమానికి తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సతీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రవీంద్రనాథరెడ్డిలు కూడా రానున్నారని ఆయన తెలియజేశారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

వేంపల్లె, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని మంగళివీధి, శ్రీరాంనగర్‌లలో ఆయన గురువారం పర్యటించారు. కాలనీకి చెందిన సి.ప్రసాదరావు కుటుంబికులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. అందుకోసం నియోజకవర్గానికి ప్రభుత్వం ఇచ్చే 2 వేల పింఛన్లకు తోడు అదనంగా 1600 పింఛన్లను మంజూరు చేయించామని తెలిపారు. పులివెందులపై సీఎం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు షబ్బీర్, నీటి సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ ఛైర్మన్ మునిరెడ్డి, వృషభాచలేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యుడు తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలపై తెదేపా, వైకాపాలది కపట ప్రేమ'

వేంపల్లె, న్యూస్‌టుడే: పులివెందుల ప్రజలపై తెదేపా, వైకాపాలది కపట ప్రేమ అని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గానికి మొదట సాగునీరందించింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో మాజీ మంత్రి బసిరెడ్డి పులివెందుల నియోజకవర్గంలో 60 వేల ఎకరాలకు సాగునీరందించే విధంగా తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ పథకంలో అంతర్భాగంగా పులివెందుల బ్రాంచి కాలువకు అనుమతి తెచ్చారన్నారు. 1972లో ఈ కాలువ పనులు చేపట్టి 1974లో పూర్తిచేశారని తెలిపారు.

దివ్యాంగులను కన్నబిడ్డల్లా చూడాలి

వేంపల్లె, న్యూస్‌టుడే: దివ్యాంగులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని ఎంఈవో ప్రభావతి అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో గురువారం లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా ప్రపంచ అంధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీపీపీకి చెందిన ఇంజినీరింగ్ చదువుతున్న అంధ విద్యార్థి నరసింహసాయి కేకును కత్తిరించి భవిత కేంద్రంలోని దివ్యాంగుల చిన్నారులకు అందించారు. భవిత కేంద్రం అభివృద్ధికి తమవంతు సాయం అందిస్తామని ఇంజినీరింగ్ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ యశోధ, రామాంజనేయరెడ్డి, ఇంజినీరింగ్ విద్యార్థులు జియా, జుబేర్, రమణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై గ్రామస్థుల మండిపాటు

మడూరు(తొండూరు) : సంక్షేమ పథకాలను జన్మభూమి కమిటీ సభ్యుల చేతుల్లో పెట్టారంటూ మడూరు గ్రామస్థులు అధికారులపై మండిపడ్డారు. గురువారం మండల పరిధిలోని గుండ్లమడుగు, మడూరు గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మడూరులో నిర్వహించిన కార్యక్రమాన్ని గ్రామస్థులు అడ్డుకున్నారు. తమ గ్రామ సమస్యలు అర్జీపత్రాలకే పరిమితమయ్యాయని, అర్హులైన వారి పింఛన్లను తిసేయడం, రుణ మాఫీ, ఫసల్ బీమా వంటి తదితరాలు అందలేదని వారు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం గుండ్లమడుగులో కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఎంపీడీవో మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో చైతన్య ర్యాలీలు జరిగాయి. తహసీల్దారు వెంకటసుబ్బయ్య, డీటి మహబూబ్ బాషా, ఆర్ఐ పద్మావతి పాల్గొన్నారు.



మడూరు(తొండూరు) : ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

రాజంపేట

టీఎన్ఎస్ఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేట తెదేపా కార్యాలయంలో గురువారం టీఎన్ఎస్ఎఫ్ కాలమానిని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ, విద్యార్థి సమస్యలపై పోరాటంతో పాటు ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించాలని టీఎన్ఎస్ఎఫ్ నాయకులకు ఆయన సూచించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ప్రతిపక్షం ఎంత అడ్డుకుంటున్నా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రజలు అండగా నిలిచేలా చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, తెదేపా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ, మౌలానా, వంశీ, భాస్కర్‌రావు, పార్టీ నాయకులు బాపనయ్యనాయుడు, నరసింహ పాల్గొన్నారు.

బూత్ కమిటీలతో పార్టీ బలోపేతం

వీరబల్లి, న్యూస్‌టుడే : భాజపా బలోపేతం కోసమే గ్రామస్థాయిలో బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఆ పార్టీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ విజయేంద్రనాయుడు తెలిపారు. వీరబల్లిలోని సానిపాయి, ఓదివీడు, ఎర్రంరాజుగారిపల్లి, తాటిగుంటపల్లి, గురప్పగారిపల్లి, ఈడిగపల్లి గ్రామాల్లో గురువారం కమిటీలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈసందర్భంగా ఈడిగపల్లిలో భాజపా మండల అధ్యక్షుడు వి.నరేంద్ర గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఇప్పటికే 80 శాతం గ్రామాల్లో ఈ కమిటీలు అధిష్ఠానం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో తిరిగి ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు చెప్పారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా ప్రతి నియోజకవర్గంలో అభ్యర్థులను నిలిపి పోటీ చేసి గెలుపొందేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అందిరాజు గుణశేకర్‌వర్మ, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు వీరశేఖర్‌రాజు, రాజంపేట యువమోర్చా అధ్యక్షుడు మహేశ్వర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం.. ఒకరు అరెస్టు

మాచిరెడ్డిగారిపల్లి (సుండుపల్లి) : మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి పెద్దబిడికిలో గురువారం మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి బద్దేనాయక్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

గ్రామీణ విద్యార్థులకు చేయూత అవసరం

నందలూరు, న్యూస్‌టుడే : నిరుపేద గ్రామీణ విద్యార్థులకు చేయూతనివ్వాలని కెనరా బ్యాంకు మేనేజరు రామచంద్రరాజు పిలుపునిచ్చారు. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు గురువారం ఆయన క్రీడాదుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారని, వారికి మెలకువలు నేర్పిస్తే ఉన్నత స్థానాలకు వెళ్లగలరని పాఠశాల పీఈటీలకు సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, కెనరా బ్యాంకు సిబ్బంది మదన్‌మోహన్, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రపై అవగాహన ర్యాలీలు

సుండుపల్లి, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. సుండుపల్లిలో అన్నంరెడ్డి కృష్ణారెడ్డి జూనియర్ కళాశాల, ఆంధ్రప్రదేశ్ బాలుర గిరిజన పాఠశాల విద్యార్థులు సుండుపల్లిలో ర్యాలీచేసి కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించాలని, బహిరంగ మలమూత్ర విసర్జనను విడనాడాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి, ఆరోగ్య వాతావరణాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. రాయవరంలో యర్రపురెడ్డి యర్రంరెడ్డి పాఠశాల విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు.



మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తున్న విద్యార్థులు

రోగులకు మెరుగైన సేవలందించాలి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి ఎన్.ఉమాసుందరి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని కొండమాచుపల్లి, కొత్తమాధవరంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరాలను డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పత్రాలిచ్చాం.. తప్పులు దిద్దుకోండి!

తప్పుల తడకలుగా కొత్త బియ్యంపత్రాలు

కుటుంబ సభ్యుల పేర్లు గల్లంతు

గత అనుభవాల నుంచి పాఠం నేర్వని యంత్రాంగం

ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరుకు చెందిన చందనాల వెంకటసుబ్బమ్మకు జేఏపీ 112900800140 పత్రాన్ని మంజూరు చేశారు. చిత్రంలో ఆమెతో పాటు భర్త, ఇద్దరు పిల్లలు కన్పిస్తున్నారు. పత్రంలో వెంకటసుబ్బమ్మ పేరు మాత్రమే ఉంది. మిగతా ముగ్గురి సమాచారం అందులో పొందుపరచలేదు. నలుగురి పేర్లుంటే చౌకదుకాణంలో నెలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న 20 కిలోలు బియ్యం వస్తాయి. అదే ఒక్కరే ఉంటే అయిదు కిలోలే వస్తాయి. పైగా ఇతర సంక్షేమ, రాయితీ పథకాలు కూడా అందవు.





చిత్రంలోని దంపతులు ఒంటిమిట్ట మండలం నరసన్నగారిపల్లి గ్రామానికి చెందిన కోదండగారి రాజ, గీతారాణి. వీరికి 2008 మార్చి 9న వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల కుమారుడు, 22 నెలల కుమార్తె ఉన్నారు. గత మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వీరికి కొత్త బియ్యంపత్రం (జేఏపీ 112900800144) ఇచ్చారు. అందులో పిల్లల పేర్లు నమోదు చేయలేదు. తిరిగి మీసేవలో నమోదు చేసుకోవాలని అధికారులు ఉచిత సలహా ఇచ్చిపంపారు.



ఇతని పేరు బొమ్మితొట్టి హరిబాబు. తప్పెటవారిపల్లి సొంతూరు. ఏడాదిన్నర కిందట వివాహమైంది. భార్యాభర్తలిద్దరు ఉన్న చిత్రం సమర్పించి రేషన్‌కార్డు కావాలని దరఖాస్తు చేశారు. మంగళవారం జన్మభూమిలో జేఏపీ112900800142 పత్రాన్ని అధికారులు అందజేశారు. అందులో భార్య పేరు లేదు. ఇదేమని అడిగితే ఆన్‌లైన్‌లో మీ ఆమె పేరు నమోదు చేయాలని మళ్లీ దరఖాస్తు చేసుకుంటే అదనంగా పేరు చేర్చుతామని సెలవిచ్చారు.

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు బియ్యం పత్రం ఉంటే కొండంత ఆసరా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, రాయితీ పథకాలకు అదే ప్రామాణిక పత్రం. పక్కాగృహం మంజూరు చేయాలన్నా, పింఛను రావాలన్నా, వాయుబండ పొందాలన్నా.. ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలన్నా.. ఉపకార వేతనంతో పాటు ప్రభుత్వం నుంచి ఏం లబ్ధి పొందాలన్నా బియ్యంపత్రం తప్పనిసరి చేశారు. ఇంతటి కీలకమైన కార్డు మంజూరులో అధికారులు తీవ్ర ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి లోపాలు లేకుండా, లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులకు ఇవేం పట్టలేదు. పేదలు దరఖాస్తు చేశారు. సమగ్ర సమాచారంతో ఏం పని. అసమగ్రంగా ఇస్తేమాత్రం ఎవరు అడుగుతారని భావించారు. అందుకే ఇష్టమొచ్చినట్లు ముద్రించి ఆర్భాటంగా లబ్ధిదారులకు అందజేస్తున్నారు. పత్రం చేతికందినా అందులో కుటుంబ సభ్యుల పేర్లు లేకపోవడంతో పేదల ముఖంలో ఆనందం కాకుండా ఆవేదన కనిపిస్తోంది.

● జిల్లాలో గత ఏడాది జనవరిలో జరిగిన జన్మభూమిలో, ఆ తరువాత దశలవారీగా సుమారు 60 వేలకు పైగా దరఖాస్తులు అందినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో అర్హతలపై పరిశీలన చేశారు. తహసీల్దారు కార్యాలయాల నుంచి 32,369 మంది అర్హులని ప్రతిపాదనలు అందాయి. అందులో 14,042 మందికి మాత్రమే కొత్తగా మంజూరు చేశారు. 2,127 దరఖాస్తులను తిరస్కరించారు. సుమారు 16,200 కుటుంబాలకు సంబంధించి విభజన చేయాలని అభ్యర్థించారు. వీరికి అనుమతిచ్చారు. ఇప్పుడేమో మీసేవ, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ఇస్తామని అధికారులు చెబుతున్నారు. ఏడాదిగా కార్డు కోసం ఎదురుచూసినా వారికి తీవ్ర నిర్వేదమే మిగిలింది.

ఇచ్చింది కొందరికే..

నియోజకవర్గంలో ఒంటిమిట్ట మండలంలో 138 మందికి, సిద్దవటం 168, రాజంపేట 590, నందలూరు 166, వీరబల్లి 110, సుండుపల్లి 119 మందికి కొత్త పత్రాలు కేటాయించారు. ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు పంచాయతీలో 63 మందికి రేషన్‌కార్డులు కావాలని దరఖాస్తు చేశారు. వీరిలో ఏడుగురికి మాత్రమే వచ్చినట్లు అధికారులు తెలిపారు. వాటిని మంగళవారం జన్మభూమి గ్రామసభలో పంపిణీ చేశారు. అందులోనూ చిత్రాలున్నా కుటుంబ సభ్యుల అందరి పేర్లు లేవు. అసంపూర్ణంగా, అసమగ్రంగా ఉన్న వాటిని ఇచ్చేసి చేతులు దులిపేసుకొన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఇచ్చిన పత్రాలను చూస్తే గత గుణపాఠాలను అసలు పరిగణనలోకి తీసుకోలేదని స్పష్టమవుతోంది. మరికొందరు దరఖాస్తు చేసినా ఎందుకు రాలేదని అధికారులను నిలదీశారు. గొల్లపల్లిలో ఏడుగురికి మంజూరు చేసినట్లు ప్రకటించినా ఒక్కరికి కూడా ఇవ్వలేదు. గంగపేరూరులో 28, కొత్తమాధవరంలో 50 మందికి అర్హత ఉన్నట్లు నిర్ధరించారు. అందులో సగం మందికి రాలేదని తెలిసింది. ఇక్కడే కాదు చాలా చోట్ల ఇదే పరిస్థితి.



నరసన్నగారిపల్లిలో నివసించే శ్రీరామ్ సురేష్‌కు జేఏపీ 112900800150 పత్రాన్ని మంజూరు చేశారు. ఆయన భార్య పేరు ముద్రించకుండా ఇచ్చేశారు. పైన పేర్కొన్న నాలుగు కుటుంబాలకే ఈ ఇబ్బందులు ఎదురయ్యాయేమో అనుకుంటే పొరపడినట్లే. కొత్తగా పంపిణీ చేసిన పత్రాల్లో చాలావరకు ఇదేవిధంగా అరకొర సమాచారంతో రావడం లబ్ధిదారులను ఆందోళనకు గురిచేస్తోంది.

అవన్నీ తహసీల్దార్లు చూసుకోవాలి

కొత్తగా బియ్యం పత్రాలు కావాలని చాలామంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. క్షేత్రస్థాయిలో అర్హత ఉందా లేదా అనేది పరిశీలన చేశారు. కుటుంబ సభ్యుల సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేయించాల్సిన బాధ్యత తహసీల్దార్లదే. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారం మేరకు ముద్రణ చేశారు. ఇదంతా మా తప్పిదం కాదు. మండలాల్లో సక్రమంగా అప్‌లోడ్ చేయకపోవడంతో ఇలా జరిగింది. జిల్లాలో కొత్తగా 14,042 బియ్యం పత్రాలను మంజూరు చేశాం. 2,127 మంది దరఖాస్తులను తిరస్కరించాం. 16,200 మందికి విభజన కావాలని అడిగారు. మీసేవలో దరఖాస్తు చేసుకుంటే అనుమతిస్తాం.

-విజయరాణి, జిల్లా పౌర సరఫరాల అధికారిణి, కడప

స్వచ్ఛ స్ఫూర్తి వెల్లివిరియాలి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరిలో స్వచ్ఛ స్ఫూర్తి వెల్లివిరియాలని మండల విద్యాశాఖాధికారి జె.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ఒంటిమిట్టలో గురువారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వీధుల్లో ఉన్న చెత్తచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకుంటే సంపూర్ణ పారిశుద్ధ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఇంట్లో ఉన్న వ్యర్థాలను రహదారులపై వేయరాదని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విల్సన్‌బాబు, కార్యదర్శి సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శిగా ఆదినారాయణ

రాజంపేట, న్యూస్‌టుడే : బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా రాజంపేటకు చెందిన ఆదినారాయణ నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బి.లింగమూర్తి చేతులమీదుగా గురువారం కడపలో ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, సంఘ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతానని ఈ సందర్భంగా ఆదినారాయణ చెప్పారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

రాజంపేట, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి వెలగచర్ల శివయ్యమాదిగ డిమాండ్ చేశారు. రాజంపేట పాతబస్టాండు కూడలిలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలేదీక్షలు గురువారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో తమ ఓట్ల కోసం వాగ్దానాలు చేస్తున్న నేతలు అధికారంలోకి రాగానే హామీలను గాలిలోకి వదిలేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ఇందుకు ముఖ్యమంత్రులు చంద్రబాబు, కేసీఆర్ సంపూర్ణంగా సహకరించాలన్నారు. వర్గీకరణ జరగకపోతే వచ్చే ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, బి.సుబ్బయ్య, బి.పెంచలయ్య, జడ మధు, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు

పాఠశాలకు బెంచీల వితరణ

సుండుపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు సుండుపల్లికి చెందిన ఆజం 14 ఇనుప బెంచీలను గురువారం వితరణగా అందజేశారు. వీటి విలువ సుమారు రూ.40 వేలు ఉంటుందని తెలిపారు. ఎస్సై నరసింహారెడ్డి పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని చూసి విద్యార్థినులకు తనవంతు సాయపడాలన్న ఆలోచనతోనే బెంచీలు ఇచ్చినట్లు ఆజం పేర్కొన్నారు. ఈసందర్భంగా దాత ఆజంను ఎస్సై నరసింహారెడ్డి, పాఠశాల ఎస్‌వో సిద్దేశ్వరమ్మ అభినందించారు.

రాజంపేట

నాటు సారా, మద్యం స్వాధీనం

సిద్దవటం, న్యూస్‌టుడే : నందలూరు మండలం చింతకాయలపల్లె గ్రామంలో బుధవారం రాత్రి నాటు సారా, మద్యం స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వరరావు తెలిపారు. నారాయణ, సుబ్బరాయుడును అదుపులోకి తీసుకుని సిద్దవటం న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి వారిని రిమాండుకు ఆదేశించారని ఆయన పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

నాగిరెడ్డిపల్లె (నందలూరు), న్యూస్‌టుడే : గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి సమక్షంలోనే పరిష్కరించాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి- మాఊరును ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ర.భ.శాఖ విశ్రాంతి భవనం ఆవరణలో నాగిరెడ్డిపల్లె సర్పంచి సమ్మెట శివప్రసాద్ అధ్యక్షతన గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేడా మాట్లాడుతూ ఈ జన్మభూమి కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల ముంగిటకే వచ్చి అక్కడికక్కడే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. రాష్ట్ర జన్మభూమి పరిశీలకుడు, ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ మేడా కోరిక మేరకు రాజంపేట నియోజకవర్గంలో 15 నీటిశుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం, ఎంపీపీ మేడా పద్మజ, సహకార సంఘం అధ్యక్షుడు మేడా విజయభాస్కరరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శివరామరాజు, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ బాషా, రాజంపేట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య, నోడల్ అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో మల్లీశ్వరి, తహసీల్దారు చంద్రశేఖర్ మాట్లాడారు. జిల్లా తెదేపా మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, ఎంపీటీసీ సభ్యులు తాటి లక్ష్మీదేవి, మాడపూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


నందలూరు : జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ మేడా వెంకటమల్లికార్జునరెడ్డి

అర్హులందరికీ ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి

కొత్తమాధవరం (ఒంటిమిట్ట) : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి కోరారు. మండల పరిధిలోని కొత్తమాధవరంలో సర్పంచి ఎ.సుబ్రమణ్యం అధ్యక్షతన గురువారం జన్మభూమి- మాఊరు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎ. వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పేదలకు సంక్రాంతి చంద్రన్న కానుక, ఇంటి స్థలాల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎంసీ కృష్ణయ్య, ఏవో కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఈలు గురివిరెడ్డి, వెంకటేశ్వరరావు, ఆర్ఐ అర్చన, ఏపీవో పార్థసారథి, ఏపీఎం వెంకటేష్, విస్తరణాధికారి నాగేశ్వరరావు, ఉప సర్పంచి కె.శివ నరసింహులు పాల్గొన్నారు.


ఒంటిమిట్ట : మాట్లాడుతున్న జడ్పీ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి

ఊటుకూరు (రాజంపేట) : ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి కాంక్షించారు. రాజంపేట మండలం ఊటుకూరులో గురువారం సర్పంచి లక్ష్మీనరసయ్య అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభ జరిగింది. జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు, ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ నుంచి వృద్ధుల వరకు అందరికీ ఉపయోగపడే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. ఆర్డీవో వి.వీరబ్రహ్మం మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో వచ్చే అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వాటిని వచ్చే జన్మభూమికి పరిష్కరించేలా అయాశాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవగుప్త, డీఎల్పీవో రమణ, డిప్యూటీ తహసీల్దారు యెద్దల విజయభాస్కర్, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చమర్తి సురేష్‌రాజు, ప్రభుత్వ న్యాయవాది వెంకటస్వామి, నీటి సంఘం అధ్యక్షుడు కృష్ణార్జునరెడ్డి, తెదేపా నాయకులు శవన వెంకటసుబ్బానాయుడు, సుధాకర్, బాపనయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.


రాజంపేట : గ్రామసభకు ఎద్దులబండిపై ఊరేగింపుగా వెళుతున్న ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి

అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

కొండమాచుపల్లి (ఒంటిమిట్ట) : ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి ఎంసీ కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం కొండమాచుపల్లిలో సర్పంచి పుత్తా యానాదయ్య అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభను నిర్వహించారు. తహసీల్దారు జె.శిరీష, ఏఈ విద్య, వైద్యాధికారి


వీరబల్లి : కొత్తగా మంజూరైన రేషన్‌కార్డును పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారి మురళీధర్‌రెడ్డి


మాట్లాడుతున్న జన్మభూమి నోడల్ అధికారి వెంకటసుబ్బారావు

రాజశేఖర్, పశువైద్యాధికారి వెంకటరమణ, సీహెచ్‌వో నాగరాజు రావు, నాయకులు నాగమల్లయ్య, శ్రీహరి, రమణ, పాల్గొన్నారు.

వీరబల్లి : మండలంలోని షికారుపాళెం, ఎర్రంరాజుగారిపల్లి గ్రామాల్లోని పాఠశాలల ఆవరణాల్లో గురువారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. సాయంత్రం ఓదివీడులో జరిగిన గ్రామసభకు ఆర్డీవో వీరబ్రహ్మం హాజరయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల ప్రత్యేకాధికారి మురళీధర్ రెడ్డి, తహసీల్దార్ ఎం.వి.నారాయణరెడ్డి, ఎంపీటీసీ రమణయ్య, తెదేపా నాయకుడు విజయసారధిరాజు పాల్గొన్నారు. షికారుపాళెంలో సర్పంచి ఎస్.పుష్పావతి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జనార్ధనరావు, ఏఈ సుబ్బారెడ్డి ఆయా శాఖల అధికారులు, తెదేపా నాయకులు సంజీవరెడ్డి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు పరిష్కారం

బోయనపల్లి (రాజంపేట) : జన్మభూమి- మాఊరు గ్రామసభల ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని పురపాలిక కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి తెలిపారు. రాజంపేట పట్టణం రాంనగర్‌లో గురువారం జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందాలన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి ఎస్.శేఖర్ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ, సాంఘిక సంక్షేమశాఖ ఏఎస్‌డబ్ల్యూవో రామయ్య తమ శాఖల పనితీరును వివరించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, పసిబిడ్డలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పురపాలిక డీఈ శ్రీనివాసులు, తెదేపా పట్టణాధ్యక్షుడు టి.సంజీవరావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కోసమే..

సిద్దవటం : పేదల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి మండల నోడల్ అధికారి వెంకటసుబ్బారావు కోరారు. మండలంలోని మూలపల్లి, నేకనాపురం గ్రామాల్లో గురువారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. సర్పంచులు రాజశేఖర్, చిన్నవెంకటసుబ్బారావు అధ్యక్షతన ఎంపీడీవో జయసింహ, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి ఆయా గ్రామాల్లో వేర్వేరుగా సభలు ఏర్పాటుచేశారు. ఈపభుత్వ పాఠశాలల విద్యార్థులు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దారు, ఈవోపీఆర్‌డీ, వ్యవసాయ, విద్య, వైద్యశాఖలు, ఐకేపీ, ఉపాధి, విద్యుత్తు, మరికొన్నిశాఖల అధికారులు వారి అభివృద్ధి పనులను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

గ్రామ సర్వతోముఖాభివృద్ధికి వేదిక

రాయవరం (సుండుపల్లి) : గ్రామ సర్వతోముఖాభివృద్ధికి జన్మభూమి- మాఊరు గ్రామసభలు వేదికలు కావాలని డ్వామా పీడీ హరిహరనాథ్ పేర్కొన్నారు. రాయవరంలో గురువారం జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య, పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఐసీడీఎస్ అధికారులు పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేశారు. నోడల్ అధికారి రంగయ్య, తహసీల్దార్ ఎం.వి.సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు టి.శివారెడ్డి, గ్రామ మాజీ సర్పంచి టి.వి.రమణయ్య తదితరులు ప్రసంగించారు.


సుండుపల్లి : ప్రసంగిస్తున్న డ్వామా పీడీ హరిహరనాథ్

విద్యాసాగర్‌రెడ్డికి ఘన నివాళి

రాజంపేట, న్యూస్‌టుడే : దివంగత విశ్రాంత సీఎండీ కాశిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి ఎంతో నిజాయతీపరుడు, నిరాడంబరుడని మాజీ ఎమ్మెల్యే కసిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో గురువారం విద్యాసాగర్‌రెడ్డి సంస్మరణ సభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన సీఎండీగా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో ఎన్నో విద్యుత్తు నియంత్రికల్ని ఏర్పాటు చేయించారని, ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించారని చెప్పారు. ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, కోయంబత్తూరు ఆదాయపన్నుశాఖ కమిషనర్ రవికుమార్‌రెడ్డి, మాజీ మంత్రి మైసూరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూమన్ శివశంకర్ రెడ్డి, విద్యుత్తుశాఖ ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డి, విద్యుత్తుశాఖకు చెందిన పలువురు అధికారులు విద్యాసాగర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రకటన

నా కక్షిదారులు 1) షేక్ రహమతున్నిసా, భర్త బురాన్ షరీఫ్ 2) షేక్ మొహమ్మద్ షరీఫ్, తండ్రి బురాన్ షరీఫ్ 3) షేక్ షంషీర్ షరీఫ్, తండ్రి బురాన్ షరీఫ్ 4) షేక్ సులేమాన్ షరీఫ్, తండ్రి బురాన్ షరీఫ్ 5) షేక్ షంషాద్ బేగం, తండ్రి బురాన్ షరీఫ్ మరియు 6) షేక్ జాఫర్ షరీఫ్, తండ్రి బురాన్ షరీఫ్ రాజంపేట వాస్తవ్యులు ఇచ్చిన సూచనల మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా.

క్రింద చూపబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై నా కక్షిదారులు తమ యొక్క హక్కును దృఢపరచమని కోరుచూ రాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో O.S.No. 288/2002 అను దావాను యర్రబల్లె గ్రామం, రాజంపేట టవున్, రాజంపేట మండల వాస్తవ్యులైన 1) షేక్ ఖాసీం సాహెబ్, తండ్రి మదార్‌సాహెబ్ మరియు 2) షేక్ మహబూబ్‌సాబ్, తండ్రి మదార్ సాహెబ్ అను వార్లపై దాఖలు చేసి డిక్రీ పొందినారు. సదరు డిక్రీ జడ్జిమెంటులపై పై తెలిపిన ఖాసీంసాహెబ్ మరియు మహబూబ్‌సాబ్ ఇరువురూ రాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో A.S.No. 12/2010 అను అప్పీలు వేసినారు. తరువాత రాజశ్రీ కోర్టు వారు O.S.No. 288/2002 దావాలో ఇచ్చిన డిక్రీ జడ్జిమెంట్‌ను రద్దు చేసి, నా కక్షిదారుల దావాను కొట్టివేసినారు. తరువాత నా కక్షిదారులు A.S. No. 12/2010 కేసులో ఇచ్చిన డిక్రీ, జడ్జిమెంటులపై గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో S.A.No. 438/2013 అను రెండవ అప్పీలును దాఖలు చేసియున్నారు. ఈ కేసు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నది. పై విషయాలన్నింటినీ మరుగుపరచి క్రింద చూపబడిన ఆస్తిని అమ్ముటకు ఖాసీంసాహెబ్ మరియు మహబూబ్‌సాబ్‌లు తీవ్రంగా కృషిచేయుచున్నారు. క్రింద చూపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి క్రయ విక్రయాలు జరుపకూడదని, అట్లు జరిపినా అవి చెల్లనేరవని మరియు అట్టివారిపై నా కక్షిదారులు తగిన సివిల్, క్రిమినల్ చర్యలు చట్టరీత్యా తీసుకోగలరని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE : Vacant site wherein foundation and dilapidated hut and zink sheet shed enclosed with cement compound wall bearing old Union No : 1368 situated in Yerraballe of Rajampeta Grama Panchayat (Now Nagara Panchayat) and Mandal, Kadapa District, AP.

Bounded by : East : Foundation belongs to Adi Lakshmamma and vacant site belongs to Lakshmamma, **West :** Sattemma Banda and Govt. Elementary School, **North :** Vacant site and building of Siddaiah, **South :** Panchayath Road

పి.ఆనంద్‌కుమార్, అడ్వకేట్, రాజంపేట.

రాయచోటి

అందరికీ స్ఫూర్తి లూయీ

కడప ఏడురోడ్లు, అరవిందనగర్ (కడప): లూయీ బ్రెయిలీ సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకమని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అన్నారు. నగరంలోని శంకరాపురంలోని అంధుల పాఠశాలలో ఉన్న లూయీ బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని విగ్రహానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి పూలమాల వేసి అంజలి ఘటించారు. అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ అని, ఆయన తనకున్న అంధత్వంతో ఎన్నో శిఖరాలు అధిరోహించి ప్రపంచానికి మార్గదర్శకుడయ్యాడని శ్లాఘించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్నసుబ్బయ్య, బీఎన్‌బాబు, వీరారెడ్డి, చంద్రాయుడు పాల్గొన్నారు.

పాడి రైతులకు దాణా పంపిణీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండలంలోని కేశాపురం దళితవాడలోని పాడి రైతులకు గురువారం సమీకృత దాణామృతాన్ని పంపిణీ చేశారు. గ్రామంలోని 12 మంది రైతులు తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి ప్రాంతంలో పాడి ఆవులను కొనుగోలు చేశారని పశువైద్యాధికారి నాగలింగేశ్వర్‌రెడ్డి తెలిపారు. పాల దిగుబడికి అవసరమైన సమీకృత దాణాను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. గ్రామానికి చెందిన రైతులకు 25 కిలోల బస్తాలు పది చొప్పున 12 మంది రైతులకు అందజేశామని ఆయన వివరించారు. గత విడతలో ఇదే గ్రామానికి ఏడు బస్తాల చొప్పున దాణా పంపిణీ చేశామన్నారు. పాడి దిగుబడి పెంచుకునేందుకు ఈ దాణా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.



దాణా పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి నాగలింగేశ్వర్‌రెడ్డి

విద్యాభివృద్ధికి దాతల చేయూత

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు దాతలు అందిస్తున్న సహకారం ఆదర్శనీయమన్నారు. చిన్నపాటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూడడం కంటే స్థానికంగా ఉండే విద్యావంతులు, ధనవంతులు పాఠశాలల అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. శాతకర్ణి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డి.మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులకు తమవంతు సహకారంగా రాత పుస్తకాలు, ఇతర విద్యాసామగ్రిని ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు అవసరమైన సామగ్రిని సమకూర్చారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు, విద్యసామాగ్రిని పంపిణీ చేశారు. దాత మల్లికార్జునను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. డైట్ అధ్యాపకులు రామకృష్ణయ్య, పరుశురాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌సీ తీసుకోకుండా విద్యుత్తు స్తంభం ఎక్కి..

❖ ఎడమచేయి కోల్పోయిన కాపలాదారు


పూర్తిగా కాలిపోయిన పుష్పరాజు ఎడమచేయి

చక్రాయపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాను నిలిపివేయకుండానే విద్యుత్తు స్తంభం ఎక్కిన విద్యుత్తుశాఖ చిరుద్యోగి ఒకరు విద్యుదాఘాతానికి గురై తన ఎడమ చేతిని పూర్తిగా పోగొట్టుకున్న వైనం చక్రాయపేట మండలం కొండవాండ్లపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. చక్రాయపేట దళితవాడకు చెందిన పుష్పరాజు కొంతకాలంగా చక్రాయపేట ఏపీఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో కాపలాదారుగా పనిచేస్తున్నారు. స్థానిక మండలానికి సమీపంలో కొండవాండ్లపల్లె గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కొత్తగా విద్యుత్తు తీగలు బిగిస్తున్నారు. వారికి సహాయంగా వెళ్లిన పుష్పరాజు (39) ఎల్‌సీ తీసుకోకుండానే విద్యుత్తుస్తంభం ఎక్కి తీగను చేతితో పట్టుకున్నాడు. ఆ తీగలో విద్యుత్తు ప్రవహిస్తుండడంతో అతని ఎడమ చేయి పూర్తిగా కాలిపోయింది. అక్కడ ఉన్నవారు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన విద్యుత్తుశాఖ వర్గాల్లో ఆవేదనను నింపింది. ఏడీ శ్రీకాంత్, ఏఈ భరత్‌కుమార్‌రెడ్డి బాధితుడ్ని పరామర్శించారు. ప్రస్తుతం పుష్పరాజు ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ ఎడమచేయి మాత్రం తీసివేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.

మద్యం స్వాధీనం.. ఒకరు అరెస్టు

మాచిరెడ్డిగారిపల్లి (సుండుపల్లి) : మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి పెద్దబిడికిలో గురువారం మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి బద్దేనాయక్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి


రామాపురం: మాట్లాడుతున్న ఆర్డీవో దేవేందర్‌రెడ్డి


రాయచోటి: మాట్లాడుతున్న రమేష్‌కుమార్‌రెడ్డి


లక్కిరెడ్డిపల్లె: రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రభుత్వ లక్ష్యాలను జన్మభూమి గ్రామ సభల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సభ నిర్వహణ తీరుపై నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం కొన్ని లక్ష్యాలు పెట్టుకుని అవి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే జన్మభూమికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్య రంగాలలో అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో నిలపాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. సభలో తొలుత శాఖల వారీగా లక్ష్యాలను ప్రజలకు వివరించాల్సి ఉన్నా ఆ దిశగా సాగడం లేదని ఆగ్రహించారు. కేవలం పింఛన్లు, పండగ కానుకలు ఇచ్చి వెళ్లిపోయే ధోరణి అధికారుల్లో కనిపిస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సభలు నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్న విషయాన్ని మరిపోకూడదన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. అర్బన్ హౌస్ కింద ఎలాంటి రుసుం వసూలు చేయకుండానే పేదలకు ఉచితంగా భవనాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. పురపాలిక అధికారుల నిర్లక్ష్యంతోనే పారిశుద్ధ్య సమస్యతో పాటు రహదారుల అభివృద్ధి పనులు సాగడం లేదన్నారు. పట్టణాన్ని పారిశుద్ధ్య రహితంగా తయారు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రతి వార్డులోని పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు రాజకీయాలకు అతీతంగా అందజేస్తామని తెదేపా నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాషా మాట్లాడారు. పురపాలికలో సమస్యల పరిష్కారానికి అధికారులు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పురపాలిక ఛైర్మన్ నసీబూన్‌ఖానం పేర్కొన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అధికార పార్టీ నేతలు, ఎమ్మెల్యే వేర్వేరుగా పంపిణీచేశారు. సభ ముగియగానే ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మహిళల చెంతకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో పురపాలిక కమిషనర్ బి.ప్రసాద్‌రాజు, కోఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్, కౌన్సిలర్లు మస్తాన్, వెంకట్రామిరెడ్డి, ఆనందరెడ్డి, డీఈ సుబ్రహ్మణ్యం, అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హసనాపురం(రామాపురం): అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం జన్మభూమి-మాఊరు గ్రామసభలు ఏర్పాటు చేసిందని కడప ఆర్డీవో దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హసనాపురంలో సర్పంచి రాజారెడ్డి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి జన్మభూమి సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దారు దేవాలానాయక్, ఎంపీడీవో అబ్దుల్ రహీం, మండల తెదేపా అధ్యక్షుడు యర్రబోలు శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

గరుగుపల్లి(గాలివీడు): జన్మభూమి-మాఊరు ఫలాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు పి.భవాని, వైద్యాధికారి సునీతారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గరుగుపల్లిలో గురువారం సర్పంచి చిన్నావుల చిన్నపరెడ్డి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. సభ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని నూలివీడు పీహెచ్‌సీ వైద్యాధికారి సునీతారెడ్డి తెలిపారు. అనంతరం వైద్యశాఖ అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను వివరించారు. ఎంపీపీ బండి చిన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పూలికుంట పార్థసారథిరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, ఏసీడీ శివప్రసాద్, తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో రవికుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని కుర్నూత్తల పంచాయతీలోని గ్రామ సచివాలయంలో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. వారు ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాచమ్మ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యాలయ అధికారి హైదర్‌వలి, వైద్యసిబ్బంది, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంబేపల్లె: మండలంలోని గున్నికుంట్ల, గురిగింజకుంట గ్రామాల్లో ఎంపీడీవో రమేష్‌బాబు, తహసీల్దారు చంద్రమ్మల ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. గున్నికుంట్లలో జరిగిన సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అర్హులైన అందరికీ రేషనుకార్డులు, గృహాలు, పింఛన్లు అందించాలని ప్రత్యేక అధికారి సావిత్రికి తెలిపారు. మరుగుదొడ్ల బిల్లులు అందలేదని కొంతమంది లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం జన్మభూమి పర్యవేక్షకుడు వినయ్‌చంద్ర మాట్లాడుతూ రేషన్‌కార్డుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని చెప్పారు. దిగువరాచపల్లెకు దారి సౌకర్యం లేదని అనసూయమ్మ అనే మహిళ ఫిర్యాదు చేయగా, వెంటనే అధికారులు కలుగజేసుకుని మరుగుదొడ్లు నిర్మించుకుంటేనే మీ గ్రామానికి దారి సౌకర్యం కల్పిస్తామని చెప్పడంతో ఆ గ్రామ ప్రజలు ఆవేదనకు గురయ్యారు. గురిగింజకుంట గ్రామసభలో పలువురు గత నాలుగు జన్మభూముల్లో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటూనే ఉన్నాం, ఇంతవరకు రేషన్‌కార్డులు అందలేదని నిరసన తెలిపారు. డీపీవో ఖాదర్‌బాషా, జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, సర్పంచి భూషణ్‌రెడ్డి, మాజీ సర్పంచి సిద్దారెడ్డి, నాయకులు దిన్నెపల్లె కొండారెడ్డి, ఆవుల సుబ్బయ్య, ఈవోఆర్డీ నరసింహులు, ఏవో రమేష్‌బాబురావ్, అధికారులు పాల్గొన్నారు.


రాయచోటి గ్రామీణ: జన్మభూమి సభకు హాజరైన ప్రజలు

చిన్నమండెం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి గుణశేఖర్ పిళ్లై పేర్కొన్నారు. మండలంలోని కేశాపురం, బోనమల గ్రామాలలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలలో ఆయన మాట్లాడారు. పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరైన వారికి గ్రామాల వారీగా పంపిణీ చేస్తామన్నారు. మరుగు దొడ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీడీవో రమణారెడ్డి, తహసీల్దారు మల్లికార్జున, అధికారులు పాల్గొన్నారు.

రాయచోటి గ్రామీణ: పేదల సంక్షేమం కోసం తెదేపా ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెమ్మాడపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమిలో ప్రజలు నుంచి స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలవారీగా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. మండల తెదేపా అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ నూతనంగా రేషన్ కార్డులు మంజూరయ్యాయని అర్హులకు అందిస్తామన్నారు. అనంతరం డ్వామా పీడీ హరిహరనాథన్ మాట్లాడుతూ కూలీలందరికీ ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. పెమ్మాడపల్లెలో రోడ్ల పనులు మంజూరు చేయిస్తామని, పనులు వివరాలు పంపాలని కోరారు. జిల్లా తెదేపా కోశాధికారి వెంకటసుబ్బయ్యనాయుడు, సర్పంచి బసయ్య, ప్రత్యేకాధికారి లక్ష్మీకాంతమ్మ, తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంఈవో రామకృష్ణమూర్తి, ఏపీవో పార్వతమ్మ, ఏపీఎం లక్ష్మీ, హెచ్‌వో వనితాబాయి, ఏఈలు వసంతరామిరెడ్డి, గంగరాజు, చెన్నకేశవరెడ్డి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివసుబ్బమ్మ, పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

❖ మలవిసర్జన ఆరుబయట చేయరాదని పెమ్మాడపల్లెలో చెంబుకు పాడికట్టి గ్రామంలో ఊరేగించి శివారులో పూడ్చిపెట్టారు. పలువురు కళాకారులు ప్రజల్లో చైతన్యం కలిగించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి రామచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వసంతరామిరెడ్డి, పెమ్మాడపల్లె సర్పంచి బసయ్య, అధికారులు పాల్గొన్నారు.


గాలివీడు: గరుగుపల్లిలో జన్మభూమి సభకు హాజరైన ప్రజలు


సంబేపల్లె: గున్నికుంట్లలో ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు

రాయచోటి

అందరికీ స్ఫూర్తి లూయీ

కడప ఏడురోడ్లు, అరవిందనగర్ (కడప): లూయీ బ్రెయిలీ సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకమని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అన్నారు. నగరంలోని శంకరాపురంలోని అంధుల పాఠశాలలో ఉన్న లూయీ బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని విగ్రహానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి పూలమాల వేసి అంజలి ఘటించారు. అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ అని, ఆయన తనకున్న అంధత్వంతో ఎన్నో శిఖరాలు అధిరోహించి ప్రపంచానికి మార్గదర్శకుడయ్యాడని శ్లాఘించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్నసుబ్బయ్య, బీఎన్‌బాబు, వీరారెడ్డి, చంద్రాయుడు పాల్గొన్నారు.

పాడి రైతులకు దాణా పంపిణీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండలంలోని కేశాపురం దళితవాడలోని పాడి రైతులకు గురువారం సమీకృత దాణామృతాన్ని పంపిణీ చేశారు. గ్రామంలోని 12 మంది రైతులు తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి ప్రాంతంలో పాడి ఆవులను కొనుగోలు చేశారని పశువైద్యాధికారి నాగలింగేశ్వర్‌రెడ్డి తెలిపారు. పాల దిగుబడికి అవసరమైన సమీకృత దాణాను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. గ్రామానికి చెందిన రైతులకు 25 కిలోల బస్తాలు పది చొప్పున 12 మంది రైతులకు అందజేశామని ఆయన వివరించారు. గత విడతలో ఇదే గ్రామానికి ఏడు బస్తాల చొప్పున దాణా పంపిణీ చేశామన్నారు. పాడి దిగుబడి పెంచుకునేందుకు ఈ దాణా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.




దాణా పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి నాగలింగేశ్వర్‌రెడ్డి

విద్యాభివృద్ధికి దాతల చేయూత

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు దాతలు అందిస్తున్న సహకారం ఆదర్శనీయమన్నారు. చిన్నపాటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూడడం కంటే స్థానికంగా ఉండే విద్యావంతులు, ధనవంతులు పాఠశాలల అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. శాతకర్ణి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డి.మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులకు తమవంతు సహకారంగా రాత పుస్తకాలు, ఇతర విద్యాసామగ్రిని ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు అవసరమైన సామగ్రిని సమకూర్చారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు, విద్యసామాగ్రిని పంపిణీ చేశారు. దాత మల్లికార్జునను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. డైట్ అధ్యాపకులు రామకృష్ణయ్య, పరుశురాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌సీ తీసుకోకుండా విద్యుత్తు స్తంభం ఎక్కి..

❖ ఎడమచేయి కోల్పోయిన కాపలాదారు



పూర్తిగా కాలిపోయిన పుష్పరాజు ఎడమచేయి

చక్రాయపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాను నిలిపివేయకుండానే విద్యుత్తు స్తంభం ఎక్కిన విద్యుత్తుశాఖ చిరుద్యోగి ఒకరు విద్యుదాఘాతానికి గురై తన ఎడమ చేతిని పూర్తిగా పోగొట్టుకున్న వైనం చక్రాయపేట మండలం కొండవాండ్లపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. చక్రాయపేట దళితవాడకు చెందిన పుష్పరాజు కొంతకాలంగా చక్రాయపేట ఏపీఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో కాపలాదారుగా పనిచేస్తున్నారు. స్థానిక మండలానికి సమీపంలో కొండవాండ్లపల్లె గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కొత్తగా విద్యుత్తు తీగలు బిగిస్తున్నారు. వారికి సహాయంగా వెళ్లిన పుష్పరాజు (39) ఎల్‌సీ తీసుకోకుండానే విద్యుత్తుస్తంభం ఎక్కి తీగను చేతితో పట్టుకున్నాడు. ఆ తీగలో విద్యుత్తు ప్రవహిస్తుండడంతో అతని ఎడమ చేయి పూర్తిగా కాలిపోయింది. అక్కడ ఉన్నవారు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన విద్యుత్తుశాఖ వర్గాల్లో ఆవేదనను నింపింది. ఏడీ శ్రీకాంత్, ఏఈ భరత్‌కుమార్‌రెడ్డి బాధితుడ్ని పరామర్శించారు. ప్రస్తుతం పుష్పరాజు ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ ఎడమచేయి మాత్రం తీసివేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.

మద్యం స్వాధీనం.. ఒకరు అరెస్టు

మాచిరెడ్డిగారిపల్లి (సుండుపల్లి) : మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి పెద్దబిడికిలో గురువారం మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి బద్దేనాయక్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



రామాపురం: మాట్లాడుతున్న ఆర్డీవో దేవేందర్‌రెడ్డి



రాయచోటి: మాట్లాడుతున్న రమేష్‌కుమార్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె: రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రభుత్వ లక్ష్యాలను జన్మభూమి గ్రామ సభల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సభ నిర్వహణ తీరుపై నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం కొన్ని లక్ష్యాలు పెట్టుకుని అవి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే జన్మభూమికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్య రంగాలలో అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో నిలపాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. సభలో తొలుత శాఖల వారీగా లక్ష్యాలను ప్రజలకు వివరించాల్సి ఉన్నా ఆ దిశగా సాగడం లేదని ఆగ్రహించారు. కేవలం పింఛన్లు, పండగ కానుకలు ఇచ్చి వెళ్లిపోయే ధోరణి అధికారుల్లో కనిపిస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సభలు నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్న విషయాన్ని మరిపోకూడదన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. అర్బన్ హౌస్ కింద ఎలాంటి రుసుం వసూలు చేయకుండానే పేదలకు ఉచితంగా భవనాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. పురపాలిక అధికారుల నిర్లక్ష్యంతోనే పారిశుద్ధ్య సమస్యతో పాటు రహదారుల అభివృద్ధి పనులు సాగడం లేదన్నారు. పట్టణాన్ని పారిశుద్ధ్య రహితంగా తయారు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రతి వార్డులోని పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు రాజకీయాలకు అతీతంగా అందజేస్తామని తెదేపా నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాషా మాట్లాడారు. పురపాలికలో సమస్యల పరిష్కారానికి అధికారులు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పురపాలిక ఛైర్మన్ నసీబూన్‌ఖానం పేర్కొన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అధికార పార్టీ నేతలు, ఎమ్మెల్యే వేర్వేరుగా పంపిణీచేశారు. సభ ముగియగానే ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మహిళల చెంతకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో పురపాలిక కమిషనర్ బి.ప్రసాద్‌రాజు, కోఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్, కౌన్సిలర్లు మస్తాన్, వెంకట్రామిరెడ్డి, ఆనందరెడ్డి, డీఈ సుబ్రహ్మణ్యం, అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హసనాపురం(రామాపురం): అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం జన్మభూమి-మాఊరు గ్రామసభలు ఏర్పాటు చేసిందని కడప ఆర్డీవో దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హసనాపురంలో సర్పంచి రాజారెడ్డి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి జన్మభూమి సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దారు దేవాలానాయక్, ఎంపీడీవో అబ్దుల్ రహీం, మండల తెదేపా అధ్యక్షుడు యర్రబోలు శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

గరుగుపల్లి(గాలివీడు): జన్మభూమి-మాఊరు ఫలాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు పి.భవాని, వైద్యాధికారి సునీతారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గురుగుపల్లిలో గురువారం సర్పంచి చిన్నావుల చిన్నపరెడ్డి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. సభ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని నూలివీడు పీహెచ్‌సీ వైద్యాధికారి సునీతారెడ్డి తెలిపారు. అనంతరం వైద్యశాఖ అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను వివరించారు. ఎంపీపీ బండి చిన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పూలికుంట పార్థసారథిరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, ఏసీడీ శివప్రసాద్, తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో రవికుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని కుర్నూత్తల పంచాయతీలోని గ్రామ సచివాలయంలో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. వారు ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాచమ్మ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యాలయ అధికారి హైదర్‌వలి, వైద్యసిబ్బంది, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంబేపల్లె: మండలంలోని గున్నికుంట్ల, గురిగింజకుంట గ్రామాల్లో ఎంపీడీవో రమేష్‌బాబు, తహసీల్దారు చంద్రమ్మల ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. గున్నికుంట్లలో జరిగిన సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అర్హులైన అందరికీ రేషనుకార్డులు, గృహాలు, పింఛన్లు అందించాలని ప్రత్యేక అధికారి సావిత్రికి తెలిపారు. మరుగుదొడ్ల బిల్లులు అందలేదని కొంతమంది లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం జన్మభూమి పర్యవేక్షకుడు వినయ్‌చంద్ర మాట్లాడుతూ రేషన్‌కార్డుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని చెప్పారు. దిగువరాచపల్లెకు దారి సౌకర్యం లేదని అనసూయమ్మ అనే మహిళ ఫిర్యాదు చేయగా, వెంటనే అధికారులు కలుగజేసుకుని మరుగుదొడ్లు నిర్మించుకుంటేనే మీ గ్రామానికి దారి సౌకర్యం కల్పిస్తామని చెప్పడంతో ఆ గ్రామ ప్రజలు ఆవేదనకు గురయ్యారు. గురిగింజకుంట గ్రామసభలో పలువురు గత నాలుగు జన్మభూముల్లో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటూనే ఉన్నాం, ఇంతవరకు రేషన్‌కార్డులు అందలేదని నిరసన తెలిపారు. డీపీవో ఖాదర్‌బాషా, జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, సర్పంచి భూషణ్‌రెడ్డి, మాజీ సర్పంచి సిద్దారెడ్డి, నాయకులు దిన్నెపల్లె కొండారెడ్డి, ఆవుల సుబ్బయ్య, ఈవోఆర్డీ నరసింహులు, ఎవో రమేష్‌బాబురావ్, అధికారులు పాల్గొన్నారు.



రాయచోటి గ్రామీణ: జన్మభూమి సభకు హాజరైన ప్రజలు

చిన్నమండెం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి గుణశేఖర్ పిళ్లై పేర్కొన్నారు. మండలంలోని కేశాపురం, బోనమల గ్రామాలలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలలో ఆయన మాట్లాడారు. పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరైన వారికి గ్రామాల వారీగా పంపిణీ చేస్తామన్నారు. మరుగు దొడ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీడీవో రమణారెడ్డి, తహసీల్దారు మల్లికార్జున, అధికారులు పాల్గొన్నారు.

రాయచోటి గ్రామీణ: పేదల సంక్షేమం కోసం తెదేపా ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెమ్మాడపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమిలో ప్రజలు నుంచి స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలవారీగా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. మండల తెదేపా అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ నూతనంగా రేషన్ కార్డులు మంజూరయ్యాయని అర్హులకు అందిస్తామన్నారు. అనంతరం డ్వామా పీడీ హరిహరనాథన్ మాట్లాడుతూ కూలీలందరికీ ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. పెమ్మాడపల్లెలో రోడ్ల పనులు మంజూరు చేయిస్తామని, పనులు వివరాలు పంపాలని కోరారు. జిల్లా తెదేపా కోశాధికారి వెంకటసుబ్బయ్యనాయుడు, సర్పంచి బసయ్య, ప్రత్యేకాధికారి లక్ష్మీకాంతమ్మ, తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంఈవో రామకృష్ణమూర్తి, ఏపీవో పార్వతమ్మ, ఏపీఎం లక్ష్మీ, హెచ్‌వో వనితాబాయి, ఏఈలు వసంతరామిరెడ్డి, గంగరాజు, చెన్నకేశవరెడ్డి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివసుబ్బమ్మ, పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

❖ మలవిసర్జన ఆరుబయట చేయరాదని పెమ్మాడపల్లెలో చెంబుకు పాడికట్టి గ్రామంలో ఊరేగించి శివారులో పూడ్చిపెట్టారు. పలువురు కళాకారులు ప్రజల్లో చైతన్యం కలిగించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి రామచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వసంతరామిరెడ్డి, పెమ్మాడపల్లె సర్పంచి బసయ్య, అధికారులు పాల్గొన్నారు.



గాలివీడు: గరుగుపల్లిలో జన్మభూమి సభకు హాజరైన ప్రజలు



సంబేపల్లె: గున్నికుంట్లలో ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు